RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :152 శుక్రవారం , సెప్టెంబర్ 19, 2025, పేజీలు -20 వెల :5/-



## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

-ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
-ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
-కాంగ్రెస్‌కు పడే ఓట్ల జాబితా గుర్తించి చర్య
-పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ







## సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

-రాహుల్ విమర్శలను ఖండించిన ఇసి
-అబద్దాల ప్రచారంతో అస్థిరత సృష్టించే యత్నం
-రాహుల్ విమర్శలపై మండిపడ్డ బిజెపి నేతలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించడం లేదు.. - మిగతా2లో

## బంగ్లా చొరబాటుదారులకు అండ



-ఓట్లచోరీ ఆరోపణల వెనక ఇదే లక్ష్యం
-రాహుల్ తీరుపై మండిపడ్డ అమిత్ షా

2లో

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

# గిన్నిస్ బుక్‌లో చోటు దక్కేలా సంబరాలు



♦21 వేయి స్తంభాల గుడాలో తొలి బతుకమ్మ
♦మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి అని, ప్రకృతిని గౌరవించడం, ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో పెద్దఎత్తున పాల్గొని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ పండుగ సంబరాలు జరుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల ఆలయం వద్ద బతుకమ్మ సంబరాలు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డులో చేరే విధంగా సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. బతుకమ్మ పండుగ బాధల నుంచి పుట్టిందని చరిత్రలో ఉందని వివరించారు.కొత్తగా కవులను, రచయితలను పిలిచి వారితో చర్చించి బతుకమ్మ పాటలు పాడేలా ప్లాన్ చేస్తామని పేర్కొన్నారు. బతుకమ్మ జరిగే ప్రాంతంలో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో కూడా మన సంస్కృతి తెలిసేలా ఏర్పాట్లు- చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రజలు అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. బతుకమ్మ పండుగ చేసుకున్న - మిగతా2లో

## సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ



### తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు లిండీ కామెరాన్ అంగీకరించారు. ఎడ్యుకేషన్, టెక్నాలజీ సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- ముఖ్యమంత్రికి బ్రిటిష్ హైకమిషనర్ వివరించారు. యూకే యూనివర్సిటీలలో చదువుకునే తెలంగాణ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి అక్కడి యూనివర్సిటీలు ఆపరేట్ చేసేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సందర్భంగా తెలంగాణలో -2లో



## యూరియా వైఫల్యం కేంద్రానిది

-ప్రభుత్వంపై బురదజల్లుతున్న బిఆర్ఎస్ -మండిపడ్డట్ట మంత్రి సీతక్క

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా, వైరా మున్సిపాలిటీలో పర్యటించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై - మిగతా2లో

### తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

యూరియా సరఫరాలో నిర్లక్ష్యం
కేంద్రమాజీమంత్రివేణుగోపాలాచారి

2

## జూబ్లీహిల్స్‌లో బచ్చాను పెట్టి గెలిపిస్తా

(తెలంగాణపత్రికప్రతినిధి)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తానని కెటిఆర్‌కు మంత్రి పొంగలేటి సవాల్ విసిరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్‌పై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కెటిఆర్ ఆలోచించాలని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు.


కెటిఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్

అసెంబ్లీ ఎన్నికలు కాదు..
జూబ్లీహిల్స్ గురించిమాట్లాడు
-పార్లమెంటులో ఎన్ని సీట్లు వచ్చాయో లోకల్ బాడీలోనూ అంతే
-కెటిఆర్ విమర్శలపై భగ్గుమన్న మంత్రిపొంగులేటి

2

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా

-శాలువా తో సత్కరించిన రాజన్న ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది



వేములవాడ(తెలంగాణపత్రికప్రతినిధి)
వేములవాడ పట్టణంలో రాజరాజేశ్వర స్వామి ఆలయ ఎస్పీఎఫ్ ఏఎస్సై మహేందర్, సిబ్బంది ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా రాజన్న దర్శనానికి విచ్చేసిన సందర్భంగా ఆది శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్స్ అశోక్ రాజ్, నాగేశ్వరరావు, తిరుపతి, యుగేందర్, తదితరులు ఉన్నారు..

## పిల్లలకు విలువలను వారసత్వంగా ఇవ్వండి

మహనీయుల చరిత్రలను తెలియచేయండి
సుభాష్ చంద్రబోస్ విగ్రహా విష్కరణలో ఈటెల


దిశ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

వివరాలు2లో

## సింగరేణి ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అస్వస్థత

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సింగరేణి భూగర్భ గనిలో ప్రమాదం చోటుచేసుకుంది. కేటీకే 5 ఇంక్లైన్ రెండో లెవెల్ వద్ద వెల్డింగ్ చేస్తున్న క్రమంలో నిప్పు అంటుకుని విషవాయువులు వెలువడ్డాయి. ఈ ప్రమాదంలో అన్వేశ్, ప్రదీప్ అనే ఇద్దరు కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన తోటి కార్మికులు బాధితులను చికిత్స నిమిత్తం సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మొదటి షిఫ్ట్ ముగిసే సమయానికి ఈ దుర్ఘటన జరిగినట్లు- తెలుస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ, ఫైర్, సేఫ్టీ సిబ్బంది ముమ్మర సహాయక చర్యలు చేపట్టారు. గని లోపల పంప్ ఆపరేటర్ చిక్కుకున్నట్లు- అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## రాగల మూడురోజులు భారీ వర్షాలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీచేసింది. సూర్యాపేట, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడుతాయని.. శుక్ర, శనివారాల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలుపడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.- మిగతా2లో



## నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం



పార్టీ మారడం,రాజీనామా చేయడం అంటూ రూమర్స్
ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తనటే గిట్టని కొందరు వ్యక్తులు తన ప్రతిష్ఠ దెబ్బతీసేందుకు, సామాజిక మాధ్యమాల ద్వారా అవాస్తవాలు వ్యాపింపజేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వదంతులను నమ్మొద్దని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరులో ఓ కార్యక్రమానికి వెళ్తూ.. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో కార్యకర్తలతో కలిసి ఆయన భోజనం చేశారు. -2లో

## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోడీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. - మిగతా2లో

# ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

-మొదటిపేజీ తరువాయి : కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు ఢిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతా వ్యక్తులతో గాకుండా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నారు. అదంతా ఒక పక్రియ ప్రకారం జరుగుతోంది. ప్రతిపక్షాలకు ఓట్లు- వేసే కమ్యూనిటీలను మరీ ముఖ్యంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి సంబంధించి మేం 100 శాతం ఆధారాలను గుర్తించామన్నారు. త్వరలో ఎన్నికల సంఘంపై హైడ్రోజన్ బాంబ్ పేల్చబోతున్నట్లుగా ప్రకటించినట్లుగానే గురువారం రాహుల్‌గాంధీ పేల్చారు. ఓట్ల చోరీపై గతంలో కొన్ని ఆధారాలను బయటపెట్టగా.. ఈరోజు మరిన్ని ఆధారాలను బయటపెట్టారు. మీడియా ముందు వీడియో ప్రజెంటేషన్ ఇచ్చి... ఓట్ల చోరీపై 100 శాతం ఆధారాలతో రుజువులు బయటపెడుతున్నట్లు- ప్రకటించారు. దేశ వ్యాప్తంగా లక్షలాది ఓట్లు- తొలగించాలని కొంత మంది కంకణం కట్టుకున్నారని.. దానికి ఎన్నికల సంఘం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఈసీ కళ్లప్పగించి చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో ఎన్నికలు అయిపోతే.. ఇంకొక రాష్ట్రంలో.. ఇలా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సమయానికి లక్షలాది మంది ఓట్లను తొలగిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. ఇందుకోసం కేంద్రీకృత సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి.. కాంగ్రెస్ బూత్ నుంచి ఓట్లు- తొలగించారని వివరించారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు- బ్యాంక్ ఉన్న బూత్‌ల నుంచి వేలాది ఓట్లు తొలగించినట్లు- వెల్లడించారు. వేరే రాష్ట్రాల ఫోన్ నెంబర్లు, నకిలీ లాగిన్‌లు ఉపయోగించి ఓటర్ పేర్లు తొలగించారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ ఉపయోగించారని స్పష్టం చేశారు. ఒక ఎన్నిక తర్వాత ఒక ఎన్నికలో.. భారతదేశం అంతటా లక్షలాది మంది ఓటర్లను.. వివిధ వర్గాలను, ప్రధానంగా ప్రతిపక్షానికి ఓటు- వేస్తున్న వర్గాలను, తొలగింపు కోసం ఒక సమూహం క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకుంటున్నారు. దీనికి మేము 100 శాతం రుజువును కనుగొన్నాము. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. రాజ్యాంగాన్ని ప్రేమిస్తున్నాను. ప్రజాస్వామ్య పక్రియను ప్రేమిస్తున్నాను. నేను ఆ పక్రియను రక్షిస్తున్నాను. మీరు నిర్ణయించగల 100 శాతం రుజువు ఆధారంగా కాకుండా నేను ఇక్కడ ఏమీ చెప్పబోవడం లేదు. తీర్పు మీదేనని రాహుల్ గాంధీ అన్నారు.ర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో ఎవరో 6,018 ఓట్లను తొలగించడానికి ప్రయత్నించారని.. చివరికి ఎవరో పట్టుబడ్డారన్నారు. ఇది చాలా నేరాల మాదిరిగానే యాదృచ్ఛికంగా పట్టుబడినట్లు- తెలిపారు. ఈ తొలగింపు ప్రయత్నాలు కేవలం కాంగ్రెస్ పార్టీ గెలిచే బూత్‌ల్లోనే జరిగిందని వివరించారు. గోదాబాయి పేరుతో ఎవరో నకిలీ లాగిన్ సృష్టించి 12 మంది ఓటర్ల పేర్లు తొలగించారన్నారు. కానీ ఈ విషయం గోదాబాయికి తెలియదని చెప్పారు. వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ల ద్వారా ఈ తతంగం అంతా చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. వారంలోపు ఈసీ డేటా విడుదల చేయాలని.. లేకపోతే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నవారిని రక్షిస్తున్నారని భావించాల్సి ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని అలంద్‌లో ఆరువేల ఓట్లను తొలగించే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. అలాగే ఓట్ల చోరీకి పాల్పడేవారిని ఎన్నికల సంఘం చీఫ్ రక్షిస్తున్నారని, ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ చేస్తున్న అభ్యర్థనలను విస్మరిస్తున్నారని అన్నారు. ఇది హైడ్రోజన్ బాంబ్ కాదని, దానిని త్వరలో పేలుస్తానని వెల్లడించారు. ఈ విమర్శలను ఎన్నికల సంఘం, భారతీయజనతా పార్టీ ఖండించింది. బాంబ్ తుస్సు అందని భాజపా ఎద్దేవా చేసింది.

# సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు అసాధ్యం

-మొదటిపేజీ తరువాయి: ప్రత్యేక సాఫ్ట్‌వేర్ వాడి ఓట్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. అదంతా నిరాధార, అసత్య ప్రచారమని వెల్లడించింది. ఆన్‌లైన్ వేదికగా ఓట్లను తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వకుండా ఏ ఒక్కరి ఓటు తొలగించలేం అని... ఆన్‌లైన్‌లో మరెవరూ ఓట్లు తొలగించలేరని కూడా వివరించింది. 2023లో అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల తొలగింపునకు విఫల ప్రయత్నాలు జరిగాయి. ఆ వ్యవహారంపై దర్యాప్తు కోసం ఎన్నికల సంఘమే ఫిర్యాదు చేసింది. రికార్డుల ప్రకారం.. అలంద్ అసెంబ్లీకి 2018లో జరిగిన ఎన్నికల్లో భాజపా అభ్యర్థి విజయం సాధించారు. 2023లో కాంగ్రెస్ నేత బీఆర్ పాటిల్ గెలుపొందారని ఈసీ వెల్లడించింది. ఇలా తొలగింపు అన్నది జరగదని కూడా ఇసి స్పష్టం చేసింది. ఇదిలావుంటే ఓట్ల తొలగింపు అంటూ రాహుల్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని భాజపా దుయ్యబట్టింది. రాహుల్‌కు రాజ్యాంగం, చట్టం అర్థం కావడం లేదు. 2014 నుంచి మోదీజీ సాధిస్తున్న విజయాలన్నీ నిజం కాదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలకు, ఓటర్లకు అవమానం. ఆయన బాంబు గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మాజీ కేంద్రమంత్రి రవిశంకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ బాంబ్ ఇలాగే ఉంటుందా..? వాళ్లు ఓటమిని చవిచూస్తున్నారు. ఈ సమయంలో వారు చేయాల్సింది దానిని అంగీకరించడం. కష్టపడి మా స్థాయికి వస్తామనేలా వారి మాటలు ఉండాలి. అంతేకాని దానికి బదులుగా వారు కోర్టుల జోక్యాన్ని కోరుకుంటున్నారు. లేకపోతే వేరొకరిపై నిందలు వేస్తున్నారని ఢిల్లీ మంత్రి మజీందర్ సింగ్ సిర్సా మండిపడ్డారు. బంగ్లాదేశ్, నేపాల్ తరహా అశాంతి భారత్‌లో సృష్టించాలని రాహుల్ భావిస్తున్నారని కమలం పార్టీ నేత అనురాగ్ ఠాకూర్ విమర్శించారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దాదాపు 90 ఎన్నికల్లో ఓటమి చవిచూసిందని, దాంతో ఆయన అసహనం రోజురోజుకూ పెరుగుతోందని ఎద్దేవా చేశారు. క్షమాపణలు కోరడం, కోర్టు మందలింపులు ఆయనకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

## బంగ్లా చొరబాటుదారులకు అండ

-మొదటిపేజీ తరువాయి: ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహ్రీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటు-దారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటు-దారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా' అని కార్యకర్తలను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ-శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు.

# యూరియా వైఫల్యం కేంద్రానిది

-మొదటిపేజీ తరువాయి: ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా, వైరా మున్సిపాలిటీలో పర్యటించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేసి బదనాం చేస్తోందని ఆరోపించారు. యూరియా సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, రైతులను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిందలు వేస్తోందని ఆమె అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయం చేసిందని విమర్శించిన మంత్రి సీతక్క, తాము భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను, మహిళలకు వివిధ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరిన ఆమె, స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

-మొదటిపేజీ తరువాయి: బతుకమ్మ పండుగ చేసుకున్న తర్వాత చెరువులో వదలాలని...అందుకు తగిన ఏర్పాట్లు- చేస్తున్నామని వివరించారు. బతుకమ్మ పండుగపై అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. బతుకమ్మ పండుగ ముఖ్య ఉద్దేశం అందరూ కలిసి ఆత్మీయంగా చేసుకోవాలని. ఇది వ్యక్తుల కార్యక్రమం కాదు అందరి పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొందరు బతుకమ్మ పండుగను రాజకీయం చేశారని టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. వివిధ రకాల పాటలతో బతుకమ్మను రాజకీయం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ సంప్రదాయం బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. మొదటిరోజు చేసుకునే ఎంగిలి పువ్వు బతుకమ్మ దగ్గరి నుంచి చివరి సద్దుల బతుకమ్మ వరకు ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ శ్రేణులు ముందుకు వెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగపై కొన్ని అపోహలు ఉన్నాయని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగ.. తెలంగాణ సంప్రదాయమని చెప్పుకొచ్చారు. బతుకమ్మ పండుగలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బతుకమ్మ కుంట బతుకమ్మ కోసం మళ్లీ వచ్చిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ

-మొదటిపేజీ తరువాయి: ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న కొత్త ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్‌ను కూడా బ్రిటీష్ హైకమిషనర్‌కు సీఎం వివరించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు ట్రైనింగ్ అందించేందుకు బ్రిటిష్ హైకమిషనర్ సుముఖత వ్యక్తం చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి కోరారు. జీసీసీ, ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం కోరగా.. అందుకు బ్రిటీ-ష్ హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశానికి డిప్యూటీ- హైకమిషనర్ హైదరాబాద్ గారెత్ విన్ ఓవెన్, పొలిటికల్ ఎకానమి అడ్వైజర్ నళిని రఘురామన్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి హాజరయ్యారు. విద్య, సాంతకేతిక సంబంధిత రంగాల్లో సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు- బ్రిటిష్ హైకమిషనర్ సీఎంకు వివరించారు. యూకే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్‌ను కో ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు అంగీకరించారు.

## జూబ్లీహిల్స్‌లో బచ్చాను
# పెట్టి గెలిపిస్తా

-మొదటిపేజీ తరువాయి: మూడున్నర సంవత్సరాల తర్వాత కెటిఆర్ ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ మంత్రి పొంగులేటి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఎన్ని సీట్లు- వచ్చాయో స్థానిక ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి అన్నే సీట్లు- వస్తాయని పొంగులేటి ఎద్దేవా చేశారు. గురువారం మంత్రి పొంగులేటి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అసెంబ్లీ ఎన్నికలు కాదు..జూబ్లీహిల్స్ గురించిమాట్లాడు

-మొదటిపేజీ తరువాయి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చాగాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగలేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు- వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఖమ్మం రూరల్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి మళ్లీ ఎలా గెలుస్తారో చూద్దాం అని అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. 'సీఎం రేవంత్ రెడ్డి ఎంత కష్టపడుతున్నారో అందరికీ తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు కనిపించనిది, వినిపించనిది.. ప్రతిపక్షంలో కనిపిస్తుంది అంటే విడ్డూరం, హాస్యాస్పదంగా ఉంది. విభజన సమయంలో రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రధాన పార్టీ కాంగ్రెస్. మా ప్రభుత్వం పేదోళ్లకు సంక్షేమ పథకాలు ఇస్తుంటే కొంతమంది విషం కక్కుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే మీకు కడుపు మంట ఎందుకని పొంగులేటి అన్నారు. కమిషన్‌లు వచ్చే కాళేశ్వరం కట్టాలను కున్నారు కానీ.. పేదోడికి డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు. పేదోడికి ఇల్లు కట్టించి ఉంటే మీకు నేడు ఈ పరిస్థితి ఉండేది కాదు. పాముకు కోరల్లో మాత్రమే విషం ఉంటే.. మీకు ఒళ్ళంతా విషం ఉంటుంది. రెండు పర్యాయాలు మీకు బుద్ధి చెప్పారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మీకు బుద్ధి చెప్పాలని పొంగులేటి ఫైర్ అయ్యారు. మీ కుటుంబ సమస్యను రాష్ట్ర సమస్యగా చిత్రీకరించే యత్నం చేస్తున్నారు. మీ సోదరిమణి సమస్య, మీ బిడ్డ సమస్య ను మా సీఎం రేవంత్ రెడ్డికి అంటగట్టే యత్నం చేస్తున్నారు. మొన్న ట్విట్టర్ టిల్లు ఏదో మాట్లాడుతున్నాడు. మూడున్నర సంవత్సరాల తర్వాత ఎన్నికల గురించి కాదు మాట్లాడేది.. ప్రస్తుతం ఏం జరుగుతుందో తెలుసుకో. మీ పార్టీ శాసన సభ్యులు ఆరోగ్యం బాగాలేక చనిపోయారు, దానికి 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. మీకు ఉన్న పరిజ్ఞానం, గురించి నేను మాట్లాడను. కేటీఆర్.. ముందుగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిచి చూడు. బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా, ఫారిన్ వెళ్తావా చూడాలి. జూబ్లీహిల్స్ ఎన్నిక తర్వాత మీ పార్టీ స్థానం ఏంటో చూడు నాయన ట్విట్టర్ టిల్లు. మీ దయ దాక్షిణ్యాలతో ఎవరు బిఫామ్ తీసుకోలేదు. మీ నాయన మూడు సార్లు వచ్చి ముక్కు నేలకు రాసినా ఏమి చేయలేకపోయాడు, నువ్వెంత బచ్చాగాడివి. కాంగ్రెస్ పార్టీ అంటే ఆషామాషీ పార్టీ కాదు, ఇచ్చిన మాట కోసం నిలబడి నెరవేర్చే పార్టీ. ఈ పార్టీలో ఏ ఒక్కరు తప్పు చేయరు. తల కిందులూ పెట్టిన పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు- వచ్చాయో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే సీట్లు- వస్తాయని పొంగులేటి అన్నారు.

## నేపాల్ శాంతిస్థాపనకు మద్దతు

-మొదటిపేజీ తరువాయి: తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

-మొదటిపేజీ తరువాయి: యూరియా విషయంలో స్పష్టత లేని కేంద్రం, రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహించిందని మాజీకేంద్రమంత్రి, కాంగ్రెస్ నేత డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రాష్ట్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్రం ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రకటన చేయలేదన్నారు. దీనికితోడు రాష్ట్రంలోని బిజెపి ఎంపిలు, మంత్రులు అనవసరంగా నోరు పారేసుకోవడం సరికాదన్నారు. ఇకపోతే కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులపైన, హామీలపైన స్పష్టత ఇవ్వడంలో విఫలమైన కేంద్రంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. యూరియాపై ఎందుకు స్పష్టత ఇవ్వరని అన్నారు. ఇప్పుడు దేశంలో ఆహర కొరతకు, ధాన్యం రేట్లు పెరగడానికి కారణం ఎవరని అన్నారు. తెలంగాణ పండించిన ధాన్యాన్ని బేషరతుగా కొనివుంటే ఇవాళ ఇంతటి సంక్షోభం వచ్చి ఉండేది కాదన్నారు. ఇంతకాలం తాము సంయమనంతో వ్యవహరించామని అన్నారు. తమ ఎంపిలు పార్లమెంటులో పోరాడినా లాభం లేకుండా పోయిందన్నారు. కేంద్రం నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు చేసిన ప్రకటనలకు తాజాగా అనుసరిస్తున్న విధానాలకు పొంతన లేకుండా ఉందన్నారు. నిధుల విడుదలలో తెలంగాణకు అన్యాయం జరుగు తోందన్నారు. బిజెపి ఎంపిలు కూడా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. తెలంగాణలో హుంకరిస్తున్న నేతలు ఈ నేలకు ఏంచేశారో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని వారు గుర్తించాలన్నారు. అనేక విషయాల్లో కేంద్రం తెలంగాణపై చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. ఈ సమస్య తెలంగాణకు సంబంధించిందే కాదని.. దాదాపు చాలా రాష్ట్రాలకు సంబంధించిందన్నారు. ఆర్థిక సంఘం బకాయిలు, గ్రామీణాభివృద్ధి నిధులు తక్షణమే విడుదల చేయాలని కొత్త ప్రభాకర్ రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.

# పిల్లలకు విలువలను వారసత్వంగా ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి: పిల్లలకు వారసత్వంగా ఆస్తులు కాకుండా విలువలు, సంప్రదాయాలు, దేశభక్తిని నేర్పించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. కన్నవారిని, కన్నపిల్లలను, జీవిత భాగస్వామిని చంపుకుంటున్న ఘటనలు కలచివేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన విలువలే మనల్ని ఇలాంటి దురాగతాల నుంచి కాపాడతాయని హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం కాప్రాలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆత్మగౌరవం, దేశభక్తి విలువలు గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ ఆత్మగౌరవం కోసం ఎమ్మెల్యే పదవిని గడ్డిపోచలా వదిలివేశామని ఈటల రాజేందర్ అన్నారు. ఆత్మగౌరవం కోల్పోయి వచ్చే ఏ పదవి అయినా విలువలేనిదని ఆయన స్పష్టం చేశారు. స్వయంపాలన కోసమే తాము 20 ఏళ్లలో ఆరుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచామని గుర్తు చేసుకున్నారు. . ఈ ఘటనలు ఎక్కడో జరుగుతున్నాయని అనుకోవద్దని, అవి మన ఇంటి గడపను కూడా తట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. మహనీయుల విగ్రహాలను స్థాపించడం, జయంతులు, వర్ధంతులు చేసుకోవడం కేవలం దండ వేయడానికి మాత్రమే కాదని, వారి చరిత్రను భావితరాలకు అందించడం కోసమని ఈటల అన్నారు. తెలంగాణ ప్రజల రక్త తర్పణాన్ని గుర్తుచేస్తూ, భారత స్వాతంత్ర్యం కోసం లక్షల మంది చేసిన పోరాటాలను, త్యాగాలను ఆయన కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి మాట్లాడుతూ, ఆయన గొప్ప మేధావి అని, తన ప్రాణం భారత జాతి విముక్తి కోసమేనని పోరాడారని ప్రశంసించారు. భారతదేశంలో సాధ్యం కాకపోవడంతో వేరే దేశానికి వెళ్లి 'ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించి దేశం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. నేటి తరానికి స్వాతంత్ర్య వేడుకల ప్రాముఖ్యత తెలియడం లేదని, వారు పుస్తకాలు చదవక, చరిత్రను తెలుసుకోలేకపోతున్నారని ఈటల రాజేందర్ విచారం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ బ్రాండ్‌ను కాపాడుకోవాలి

-మొదటిపేజీ తరువాయి: నగరంలో నిధుల కొరత ఉన్నప్పటికీ.. లభ్యమవుతున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ, కేంద్ర సహాయ పథకాలు, ప్రాజెక్టుల అమలు స్థితిపై గురువారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ అంటే కేవలం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ- మాత్రమే కాదు.. నిజమైన హైదరాబాద్ బస్తీల్లో ఉంది. నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా రహదారులు జలమయమై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇటీ-వల వర్షాల కారణంగా నాంపల్లిలో ఇద్దరు, సంతోష్‌నగర్‌లో ఒకరు నాలాలో కొట్టు-కుపోవడం దురదృష్టకరం. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు- అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి.. నగర ప్రాధాన్యతను గుర్తుంచుకొని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవాలని సూచించారు. ఏ బస్తీకి వెళ్లినా వర్షపు నీరు, వరదలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ సిస్టం దెబ్బతిని.. తాగునీటిలో కలిసిపోతోంది. అన్నీ రిస్టోర్ చేసి శుభ్రం చేయాలి. స్కూల్స్, కమ్యూనిటీ- హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరించుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. దిశ సమావేశంలో ఎంపి ఈటెల రాజేందర్ సహా పలువురు నేతలు, కలెక్టర్ హరిచందన తదితరులు పాల్గొన్నారు.

# నేనంటే గిట్టని వారి దుష్ప్రచారం

-మొదటిపేజీ తరువాయి: ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ప్రచారంపై స్పందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతు న్నానని ఇలా రకరకాల వార్తలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, పార్టీని బలోపేతం చేసేందుకు కొన్ని సందర్భాల్లో నా అభిప్రాయాన్ని బహిరంగంగా చెప్పాను. అలా చెప్తే తప్పేంటి?ఇవాళ కూడా ఓ ప్రైవేటు- కార్యక్రమానికి గుంటూరు వెళ్తుంటే.. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలవడానికి వెళ్తున్నానని వదంతులు సృష్టిస్తున్నారు. నా రాజకీయ భవిష్యత్ గురించి మీడియా సమావేశం పెట్టి చెబుతా, అప్పటి వరకు ఈ దుష్ప్రచారాలు నమ్మొద్దని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నానని రాజగోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.తన పదవికి రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని లేదా కొత్త పార్టీ పెడుతున్నానని జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదని ఆయన స్పష్టం చేశారు. మా కుటుంబం ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీ నేపథ్యమే ఉన్న కుటుంబం. నాకు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అంటే గౌరవం ఉంది. కానీ నాకు, మా కుటుంబానికి గిట్టని కొందరు వ్యక్తులు కావాలనే ఈ రకాల ప్రచారం చేస్తున్నారు. మా ప్రతిష్ట దిగజార్చేందుకే ఈ రూమర్లు సృష్టిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకే తన వ్యాఖ్యలు ఉంటాయని, తన రాజకీయ భవిష్యత్తుపై తాను చెప్పకపోతే ఇతరుల మాటలను ఎవరు నమ్మొద్దని ఆయన హితవు పలికారు.

## రాగల మూడురోజులు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి: దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిందని ఉందని తెలిపింది. మధ్యప్రదేశ్ మధ్య ప్రాంతాల నుంచి పశ్చిమ-మధ్య ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతం వరకు తూర్పు విదర్భ, తెలంగాణ, దక్షిణ తెలంగాణ, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా సగటు-సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతుందని వాతావరణశాఖ వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్, పలు పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ముషిరాబాద్ పరిధిలోని భోలక్‌పూర్‌లో 15.5 సెంటీ-మీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వాంకిడి ,సెప్టెంబర్ 17 (తెలంగాణ పత్రిక):-




వాంకిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం అసిఫాబాద్ భా రా స పార్టీ ఎమ్మెల్యే గౌ.శ్రీమతి కోవలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై,సహకార సంఘం సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటయ్య తో కలిసి 30 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడుతూ... పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి నట్టు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎమ్మెల్యే విమర్శించారు. 2023లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క లక్ష రూపాయలతో పాటు తులం బంగారం హామీ నెరవేరలేదని విమర్శించారు. పేదలను మోసం చేసినందుకే ప్రజలు కాంగ్రెస్‌పై అసంతృప్తిగా ఉన్నారని ఆమె ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి. కవిత, మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బండే తుకారాం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్నులే నారాయణ, రెవిన్యూ సిబ్బంది, వివిధ పార్టీల కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యానగర్ పంచాయతీలో చింతల చెరువు కట్ట ఆనుకొని అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు

**-1/70 చట్టం, 170 యాక్ట్, పీసా చట్టం ఉల్లంఘన**
**- కఠిన చర్యలే తప్పవు**

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):



విద్యానగర్ పంచాయతీ పరిధిలో మూడు, నాలుగు అంతస్తుల అక్రమ భవనాలు చింతల చెరువు కట్ట ఆను కొని బఫర్ జోన్ లో వేగంగా నిర్మించబడుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో స్పష్టమైన చట్టాలు ఉన్నప్పటికీ అధికారుల మౌన సహకారంతో ఈ నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. 1/70 చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల చట్టం %-% 1994లోని 1/70 నిబంధన ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో పంచాయతీ అనుమతి లేకుండా ఎటువంటి బహుళ అంతస్తుల భవనాలు నిర్మించరాదు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, లేదా ఐదు వేల రూపాయల వరకు జరిమానా, లేదా రెండూ విధించవచ్చు. అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారులపై కూడా క్రమశిక్షణాత్మక చర్యలు, సస్పెన్షన్, క్రిమినల్ కేసులు, ఉద్యోగానికి భంగం కలిగించే శిక్షలు తప్పవు. 170 యాక్ట్ (ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ఏరియాస్ ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ - 1959) ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో భూములను గిరిజనేతరులు కొనుగోలు చేయడం, ఆక్రమించడం, బదిలీ చేయడం పూర్తిగా నిషేధం. గిరిజనుల నుంచి భూములు బలవంతంగా తీసుకోవడం చట్టవ్యతిరేకం. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి భూమిని మళ్లీ గిరిజనులకు అప్పగించే అధికారం అధికారులకు ఉంటుంది. పీసా చట్టం (PESA - పంచాయతీ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ యాక్ట్, 1996) ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామసభకు ప్రాధాన్యం ఉంటుంది. భూముల వినియోగం, నిర్మాణాలు, వనరుల రక్షణ, గనుల అనుమతులపై తుది నిర్ణయం గ్రామసభకే చెందుతుంది. గ్రామసభ అభిప్రాయాన్ని పట్టించుకోకుండా తీసుకునే నిర్ణయాలు చట్టరీత్యా రద్దు అయ్యే అవకాశం ఉంటుంది. గృహనిర్మాణ అనుమతి నిబంధనలు ఎవరు భవనం నిర్మించాలన్నా సంబంధిత పంచాయతీ లేదా పట్టణ స్థానిక సంస్థ నుండి ముందస్తుగా గృహనిర్మాణ అనుమతి (వీసా) తప్పనిసరిగా పొందాలి. అనుమతి లేకుండా నిర్మించిన భవనం అక్రమ నిర్మాణంగా పరిగణించబడుతుంది. ఈ తరహా భవనాలపై తొలగింపు నోటీసులు, జరిమానాలు, అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదవుతాయి. ప్రజల ఆగ్రహం స్థానికులు మాట్లాడుతూ -"చట్టాలు స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు కళ్ళుమూసుకుని ప్రభావశీలులకు సహకరిస్తున్నారు. ఇక మేము న్యాయపరంగా పోరాడతాం. వెంటనే ఈ నిర్మాణాలను నిలిపివేయాలి" అని హెచ్చరించారు.న్యాయ నిపుణుల వ్యాఖ్య న్యాయవాది ఎం.రమణయ్య మాట్లాడుతూ -"1/70 చట్టం, 170 యాక్ట్, పీసా చట్టం - ఇవన్నీ ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూముల రక్షణకు రూపొందించిన ప్రత్యేక చట్టాలు. అనుమతి లేని నిర్మాణాలు పూర్తిగా చట్టవ్యతిరేకం. ఇటువంటి నిర్మాణాలను అడ్డుకోకపోతే అధికారులు కూడా బాధ్యత తప్పించుకోలేరు" అని హెచ్చరించారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహణ





తెలంగాణ దినపత్రిక సెప్టెంబర్ 18.

బోధన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినాన్ని రోజుని పురస్కరించుకుని సందర్భంగా తెలంగాణ బిజెపి నిర్వహిస్తున్న సేవ పక్షం కార్యక్రమాల్లో భాగంగా బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శక్కర్ నగర్ లోని హనుమాన్ వ్యాయామ శాల మరియు హనుమాన్ విగ్రహ పరిసర ప్రాంతంలో చెట్ల పొదలని శుభ్రం చేసి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ గారు,బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపీ కిషన్ మాట్లాడుతూ విశ్వ నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినం రోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు బోధన్ నియోజక వర్గంలోనీ అన్నీ మండలాల్లో కొనసాగుతున్నా యన్నారు.సేవ పక్షం కార్యక్రమాల్లో రక్తదాన శిబిరాలు, హెల్త్ క్యాంపులు,సేవ కార్యక్రమాల్లో భాగంగా బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లోని హనుమాన్ వ్యాయామ శాల వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు కార్యక్రమంలో బిజెపి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్ ( చిన్న) , మాజీ కౌన్సిలర్ గొడుగు ధర్మపురి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, సీనియర్ నాయకులు హన్మాండ్లు చారి, పెరుక వెంకటేష్, పట్టణ కార్యదర్శి శివరాజ్, స్వప్నిల్, కిషన్, పడాల శ్రీను, పుల్లెల్వార్ రాజు, అనిల్ , గుడుముల శ్రీకాంత్, ఈశ్వర్, శ్రీనివాస్, అశోక్, కుషులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ వీరారెడ్డి అకాల మృతి

**-పరామర్శించిన కీసర**

మోతె సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక




గురువారం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వీరారెడ్డి అకాల మరణం చెందారు వారి మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి సభ్యులను పరామర్శించి సామ వీరారెడ్డి పార్థివ దేహం పై పూల మాలలు వేసి వారి కి నివాళ్ళు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలియజేసి కుటుంబ సభ్యుల ను ఓదార్చారుఈ కార్యక్రమం లో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,సోషల్ మీడియా జిల్లా చైర్మన్ దోసపాటి చిరంజీవి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న , డీలర్ కుంట నారాయణరెడ్డి , సామ మోహన్ రెడ్డి , బొక్క ఉపేందర్ రెడ్డి బొక్క ఎల్లారెడ్డి , సురకంటి హనుమారెడ్డి , బొడ్డు నర్సయ్య , గడ్డం రామ్ రెడ్డి , గుండ్ల లక్ష్మ రెడ్డి , కారింగుల కనకయ్య , ఐతబోయిన వెంకన్న , ఫరిద్ , గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

**-చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే**

ఆత్మకూర్ సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక):



నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అన్ని వేళల్లో అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అధ్యక్షులు శిరంశెట్టి సుమన్ తండ్రి నరసింహరాములు కొద్దిరోజుల క్రితం మృతిచెందగా విషయం తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాకీర్ అలీ, బోల్లోజు కుమార స్వామి , సాహెూరే రాజేశ్వరరావు, కాంతల కేశవరెడ్డి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు కాకతీయ యూనివర్సిటీలో జాబ్ మేళా




తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రేపు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో అనేక కంపెనీలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రార్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రో. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డా. రహమాన్ పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పోలీసుల శ్రమదానం



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది గురువారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం పరిసరాలతో పాటు సిబ్బంది గృహ సముదాయం పరిసరాల్లో పోలీసులు చెత్తను తొలగించడంతో పాటు పరేడ్ మైదానంలో నిలిచిపోయిన నీటిని పోలీసులు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ, ఆర్ఐ, ఆర్. ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా శ్రమదానంలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం లో సరుకులు ఇవ్వడం లేదని గ్రామస్తుల ఆందోళన



వాంకిడి, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని ఎనోలి కొలంగూడ గ్రామంలో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గత నాలుగు నెలలుగా అంగన్వాడీ టీచర్ పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వడం లేదని ఆరోపించారు. అంగన్వాడీ కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. టీచర్‌ను ప్రశ్నించగా, సరుకులు జిల్లా కేంద్రం నుంచే రాలేదని చెప్పినట్టు తెలిపారు. ఈ పరిస్థితిని జిల్లా అధికారులు తక్షణం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. పౌష్టికాహారం లేక గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## శిథిలావస్థలో ఎస్సీ గృహ వసతి గృహం




వాంకిడి, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని ఎస్సీ వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ తెలిపారు. ఇందులో బీసీ వసతి గృహం కూడా కొనసాగుతుందని చెప్పారు. ఇటీవలి వర్షాల కారణంగా వసతి గృహ స్లాబ్ నుండి పెచ్చులు ఊడి కింద పడినట్టు వెల్లడించారు. విద్యార్థులు భయభ్రాంతులతో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి కొత్త భవనం నిర్మించాలి అంటూ డిమాండ్ చేశారు.

## కరీంనగర్ లో పీఆర్ మహిళాల నూతన వస్త్రాలయం ప్రారంభం

కరీంనగర్ టౌన్,సెప్టెంబర్18(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ లోని భాగ్యనగర్ లో పీఆర్ నూతన వస్త్రాలయం ప్రారంభిచారు.రాంఖీ, ప్రియాంక మాట్లాడుతూ ప్రారంభత్సవం సందర్భంగా కనువిందు చేసే భారీ ఆఫర్లను పెట్టడం జరిగింది అని, మహిళలు,పిల్లలు సద్వినియోగం చేసుకోగలరిని కోరారు.ఈ కార్యక్రమం లో దొబ్బల చంద్రయ్య, పద్మ, కోరుకంటి రాజవిరు,శాంతమ్మ, కోరుకంటి రాంచంద్రం, విజయ,కోరుకంటి కుమార్, గంగభవని తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న సీనియర్ ఎమ్మార్పీఎస్ సమావేశం




పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)

ఈనెల 21 న ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు పెద్దపల్లి ఎస్ఎస్ పంక్షన్ హాల్లో సీనియర్ ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర నాయకులు గొర్రె రాజయ్య,తోకల మల్లేష్, దాసరి ఎల్లయ్య, మాతంగి గీత తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన ఉద్యమ ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎబిసిడి వర్గీకరణకు ఆమోదం తెలపడం,అమలుకు చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, సీ.ఎం.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి దేవని సతీష్ మాదిగ,అల్లారం రత్నం హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో వివిధ రంగాల్లోని మాదిగ జాతి మేధావులు,సంఘాల నాయకులు,మాదిగలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

## భూదేవి హిల్స్ కాలనీలో జాతీయ జెండా ఎగురవేసిన కుమార్ యాదవ్



కూకట్‌పల్లి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)

ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ కాలనీలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాలనీవాసులతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాం అరాచకాలతో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం తిరగబడి చేసిన పోరాటాలను గుర్తు చేశారు. అప్పటి భారత హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో ఆపరేషన్ పోలోతో రజాకార్లను మట్టికరిపించి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించారన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో కాలనీవాసులు, బీజేపీ యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

తిరుపతి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాణిపాకం లో గల ప్రసిద్ధ శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానాన్ని గురువారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. వరసిద్ధి వినాయక స్వామి ఆశీస్సులతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శిరీష సత్తూర్

కూకట్‌పల్లి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)



చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎల్లప్పుడూ ప్రజల బాగోగులు చూసుకుంటూ ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు రంజిత్ రెడ్డి విశేషంగా సేవలు అందిస్తున్నారని కితాబిచ్చారు. రంజిత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, గాయత్రి, శ్రీనివాస్ గౌడ్, పద్మ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చలో భద్రాద్రి కొత్తగూడెం

**-జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా**
**-తుడుం దెబ్బ, ఆదివాసి సంక్షేమ పరిషత్**
**కొత్తగూడ మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 18. తెలంగాణ పత్రిక (ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, ఈనెల 24న బుధవారం రోజున, చలో భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా!. వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, తుడుం దెబ్బ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా! భద్రాద్రి కొత్తగూడెంలో భారీ ఎత్తున జరుగనున్న కార్యక్రమానికి, ఉమ్మడి కొత్తగూడ మండలం నుండి ఆదివాసి ముద్దుబిడ్డలు ప్రతి ఒక గ్రామం నుండి దొర, పటేల్, యూత్ మెంబర్స్, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఆదివాసి మహిళా సంఘాలు, అలాగే దొర పటేల్ ముందుండి నడుస్తూ.. ఎస్టి తెగలలో లంబాడీల తొలగింపు అంతిమ యుద్ధానికి, ప్రతి ఒక ఆదివాసి బిడ్డ, కొమురం భీం బీర్జ ముండ, రాజీ గోండు, సోయం గంగులు, రాణి దుర్గావతి, కారం పార్వతీలలాగా ముందడుగు వేస్తూ, కదలి వచ్చి భద్రాద్రి కొత్తగూడెం లో భారీ ర్యాలీలో ఆదివాసీలు అత్యధిక సంఖ్యలో పాల్గొని, భారీ ఎత్తున ధర్నాని విజయవంతం చేయాల్సిందిగా, తుడుం దెబ్బ ఆదివాసి సంక్షేమ పరిషత్ కొత్తగూడెం మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి పిలుపునిచ్చారు.

# చికిత్స కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం

నర్సంపేట సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక



గత నెల క్రితం ఎల్లయ్య గూడ గ్రామం చెన్నారావుపేట మండలం వరంగల్ జిల్లా మద్యబోయిన జగన్ కుమారుడికి యాక్సిడెంట్ జరిగింది అట్టి విషయంలో ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ వద్ద ట్రీట్మెంట్ జరుగుతున్నది అట్టి విషయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ముదురుకోల కృష్ణ కి సమాచారం ఇవ్వడం వలన టిపిఎస్ఎస్ సభ్యులైన డాక్టర్ గుడ్ల తిరుపతి కి టిపిఎస్ఎస్ లెటర్ ద్వారా అప్లికేషన్ పెట్టడం జరిగింది పేషెంట్ కండిషన్ దృష్టిలో పెట్టుకొని టీపీఎస్ఎస్ కమిటీ వారు ఎంక్వయిరీ చేసి పేషెంట్ తండ్రి కి గురువారం రోజున 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముదురుకోల వెంకటయ్య , వరంగల్ జిల్లా అధ్యక్షులు ముదురుకోల కృష్ణ , జనగామ జిల్లా నాయకులు పన్నీరు కరుణాకర్ , వరంగల్ జిల్లా కార్యదర్శి మద్దబోయిన ప్రశాంత్ , రాజేందర్ , రాజమౌళి , పాల్గొన్నారు . టీపీఎస్ఎస్ జగన్ కుటుంబం తరపున మా వరంగల్ జిల్లా కమిటీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నాము

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ దినోత్సవం

**-ఇచ్చోడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆచి శ్రీనివాస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 18 :-






ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో హిందీ దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి , తెలంగాణ ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ అప్గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ అధ్యాపకులు ఫారూఖ్ హిందీ భాషా, సాహిత్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందీ భాష జాతీయ సమైక్యతకు దోహదపడుతుందని కావున హిందీ భాషను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ , ప్రొఫెసర్ డాక్టర్ ఆచి శ్రీనివాస్ మాట్లాడుతూ...హిందీ భాష సాహిత్యం నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమానికి హెడ్డి, పార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ డి దయాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పీ ప్రభాస్ ప్రభాత్ రావు , విజయ కుమార్, డాక్టర్ జె తిరుపతి , సుభాష్ , బాలకృష్ణ విజయలక్ష్మి , మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం

నేరేడుచర్ల . సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక




దిర్శినచెర్ల గ్రామంలో నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నందు నాగారం CI చరమంద రాజు, స్థానిక SI రవీందర్ సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమం నందు ప్రజలకు చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా CI మాట్లాడుతూ జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాల సందర్భంగా ఈరోజు ఈ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి వచ్చామని, ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. గ్రామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు. సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూడదని కోరారు. నేరాలకు పాల్పడం వల్ల జీవితం జైలు పాలవుతుందని చట్టాలు బలోపేతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ వెదురు దినోత్సవం

**-తెలంగాణ మేదరి మహేంద్ర సంఘము రాష్ట్ర సహాయ ప్రచార కార్యదర్శి పిల్లి నరేష్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 18 :-



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక శ్రీ లక్ష్మీ రాజరాజేశ్వర బాంబు అండ్ బల్లిస్ మర్చంట్ షాప్ దగ్గర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘము రాష్ట్ర సహాయ ప్రచార కార్యదర్శి పిల్లి నరేష్ మాట్లాడుతూ
1.అడవిలో నుండి వెదురు బొంగులను తెచ్చుకొని కులవృత్తి చేసే మా మేదరులకు ప్లాస్టిక్ రంగము వచ్చి కులవృత్తి కనుమరుగైందని కులవృత్తి అల్లికలకు గిట్టుబాటు ధర లేక సతమతమవుతున్నారని వాటికి ఆదరణ లభించడం లేదని తెలియజేశారు ప్లాస్టిక్ ని రద్దు చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు
లి.అదేవిధంగా మేదరులు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో అత్యంత వెనుకబడి ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక కమిటీ వేసి మేదరులను ఎస్టీ చేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. మేదర కార్పొరేషన్ ఏర్పాటు చేసి మేదరులకు ఫెడరేషన్ ద్వారా నిధులను మేదర పింఛన్ పేరిట కులవృత్తిదారులకు 6000 పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము . మేదర కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ నందు మేదరి కులంలో మా మేదరులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నాము గో. నో. 326 ప్రకారం ప్రతి మేదరి కుటుంబానికి ప్రభుత్వం సంవత్సరానికి 2000 పచ్చి వెదురులను అందజేయాలని తెలియజేస్తున్నాం అంతేకాకుండా మా మేదరి కులంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఇల్లు లేని వారికి గుర్తించి స్థలాలు మంజూరు చేసి ఇండ్ల కోసం ఆర్థిక సహాయాన్ని అందించవలసిందిగా కోరుతున్నాం ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా పై డిమాండ్లను ప్రభుత్వం గుర్తించి మా మేదర జాతిని ఆదుకోవాలని తెలియజేస్తూ సవినయంగా కోరుతున్నాను. పిల్లి నరేష్ తెలంగాణ రాష్ట్ర సహాయ ప్రచార కార్యదర్శి, తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం

# బిఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్ యువకులు

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**
**-రానున్న రోజుల్లో గులాబీ జెండా రెపరేపలాడుతుంది ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 18:-




ఇచ్చొడ మండలంలోని గేర్జామ్ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు పెద్ది రవి, కత్తురి మహేందర్, గద్దె శ్రీకార్, రాకేష్, గుర్రం శివ, ఉమేష్ యువకులు అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ యువకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న రోజుల్లో యువకులదే భవిష్యత్తు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్, రవి, మనోహర్, గోవర్ధన్, గంగారాం, చంద్రమోహన్, సురేష్, శ్రీదర్, అనిల్, బోజన్న, దీపక్, శ్రీరాములు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# దోమడుగు నల్లకుంట చెరువులో పారిశ్రామిక వ్యర్థాలు

**-వందల ఎకరాల పంట పొలాలు ఎర్రగా మారి రైతుల ఆందోళన**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక




సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలోని నల్లకుంట చెరువులో పారిశ్రామిక వ్యర్థ జలాలు చేరి చెరువు పూర్తిగా ఎర్రరంగులోకి మారిపోయింది. గత రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా పరిశ్రమల నుంచి వెలువడిన కాలుష్య జలాలు చెరువులో చేరడంతో చుట్టుపక్కల వందల ఎకరాల పంట పొలాలు కూడా ఎరువు నీటితో నిండిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పరిశ్రమల వల్లే చెరువు ఎర్రగా మారింది**

స్థానికుల వాంగ్మూలం ప్రకారం – పరిశ్రమల నుంచి వెలువడే కెమికల్ వ్యర్థ జలాలు ఎటువంటి శుద్ధి లేకుండా నేరుగా చెరువులోకి చేరిపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొన్నది. కొన్నేళ్లుగా ఇదే సమస్య కొనసాగుతున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా పరిస్థితి మరింత విషమించిందని వారు ఆరోపిస్తున్నారు.

**రైతుల ఆవేదన**

గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ –"కొన్ని సంవత్సరాలుగా పరిశ్రమల కాలుష్య జలాల వల్ల మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పంటలు సాగు చేసే పరిస్థితి లేకుండా పోయింది. నల్లకుంట చెరువు ఇప్పుడు పూర్తిగా ఎర్రకుంటగా మారిపోయింది. ఎన్నిసార్లు అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సిబ్బంది వచ్చి శాంపుల్స్ తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పంటలు సాగు చేసుకునే వీలు లేక పరిశ్రమల్లో పనులకు వెళ్తున్నామని తెలిపారు. ఈ భార్య నుండి మమ్మల్ని కాపాడి మా పొలాల్లో మళ్లీ పంటలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారులు ఎందుకు మౌనం?**

రైతులు చెబుతున్న ప్రకారం – చెరువులోకి చేరుతున్న ఈ వ్యర్థ జలాల వల్ల వందల ఎకరాల పంటలు నాశనం అవుతున్నా, ఇప్పటివరకు అధికారులు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం విచారకరం. ప్రతి సారి శాంపుల్స్ సేకరించి వెళ్లిపోతే సమస్య పరిష్కారం కాకపోవడంపై గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

**తక్షణ చర్యలకే రైతుల డిమాండ్**

"వ్యర్థ జలాలను చెరువులోకి వెళ్లకుండా అడ్డుకోవాలి. కాలుష్యాన్ని నియంత్రించకపోతే జీవనాధారం పూర్తిగా దెబ్బతింటుంది" అంటూ గ్రామస్థులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# దేవరుప్పులలో పనిచేయని యూనియన్ బ్యాంక్ ఏటీఎం

**-ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖాతాదారులు**

దేవరుప్పుల, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):




మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరుప్పుల బ్రాంచ్ ఏటీఎం గత రెండు నెలలుగా పనిచేయడం లేదు. దీంతో ఖాతాదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖాతాలో డబ్బులు వేయాలన్నా, తీయాలన్నా ఖాతాదారులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. చాలా ఇబ్బంది పడుతున్నారు. అవసరానికి వెయ్యి, రెండు వేలకు కూడా డ్రా చేసుకోవడానికి క్యూలో నిలబడక తప్పడం లేదు. ఈ కొద్ది పైసలు డ్రా చేసుకోవాలన్నా కూడా నానా తంటాలు పడుతున్నారు. ఈ విషయమై బ్యాంకు అధికారులను ఖాతాదారులు అడిగినప్పటికీ పైన టెక్నికల్ ప్రాబ్లం అని చేతులు దులుపుకుంటున్నారు. టెక్నికల్ ప్రాబ్లం అయితే రెండు, మూడు రోజులు లేదా వారం రోజుల్లో సరి చేయవచ్చు కదా.! అని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ఇబ్బందులకు గురవుతున్నామని ఖాతాదారులు వాపోతున్నారు. అంతేకాకుండా బ్యాంకులో లావాదేవీలు జరిపిన క్రమంలో కట్టిన డబ్బులకైనా, డ్రా చేసిన డబ్బులకైనా పాసుబుక్కులో ఎంట్రీ చేయించుకుందామని వెళ్తే, ఒక్కోసారి అధికారులు బిజీగా ఉండటం వల్ల ప్రింటర్ పనిచేయడం లేదని చేతులెత్తేస్తున్నారు. అందువల్ల బ్యాంకులో ఆటో ప్రింటింగ్ మిషన్ కూడా బ్యాంకులో ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏటీఎం మిషన్ బాగు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఖాతాదారుల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత వారిపై ఉంది. దేవరుప్పులలో యూనియన్ బ్యాంక్ ఒకటే ఉండడం వల్ల అందులో ఖాతాలు విపరీతంగా ఉండటంతో బ్యాంక్ అధికారులు లావాదేవీలు జరపడానికి సమయం సరిపోతున్నది. ఇలాంటి టెక్నికల్ ప్రాబ్లమ్స్ వస్తే వెంటనే చర్యలు తీసుకొని వినియోగదారుల ఇబ్బందులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి కి ఎంపికైన సెయింట్ జాన్స్ విద్యార్థులు

**-ఎంపికైన విద్యార్థులను అభినందించిన సెంట్ జాన్స్ ఉపాధ్యాయ కుటుంబం.**

వరంగల్ జిల్లా సెప్టెంబర్ తెలంగాణ పత్రిక




వరంగల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు బి.శ్రీ వర్ష(8వ తరగతి)విద్యార్థిని రెండవ స్థానం,కె.పూజ(8వ తరగతి)విద్యార్థిని మూడవ స్థానం,పి. సహస్ర(9వ తరగతి)విద్యార్థిని నాల్గవ స్థానం సాధించారు.ఈ ముగ్గురు విద్యార్థులు ఇప్పుడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం పాఠశాలకు గర్వకారణమైంది అని పాఠశాల కరెస్పాండెంట్ సిస్టర్ ఫ్లెవియా తెలిపి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తు, ఈ స్థాయికి వెళ్ళడానికి ప్రోత్సహించి,వారి విజయానికి కారణమైన ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సౌజన్య ని హృదయపూర్వకంగా అభినందించారు, అలాగే మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సౌజన్య కష్టానికి ప్రత్యామ్నాయం లేదు క్రమశిక్షణ, అంకితభావం, శ్రమే విజయానికి మెట్లుగా నిలుస్తాయి" అని ప్రేరణాత్మకంగా సందేశం అందిస్తు,విద్యార్థుల కృషి, అంకితభావం, నిబద్ధత, సాహసమే ఈ విజయాలకు మూలం అని తెలియజేస్తూ విద్యార్థులను మనస్పూర్తిగా అభినందించడం జరిగింది.రాష్ట్ర స్థాయిలో పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సెంట్ జాన్స్ ఉపాధ్యాయ కుటుంబం అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# " సందడిగా ముందస్తు బతుకమ్మ వేడుకలు...

**-బతుకమ్మ పాటలు పాడి సందడి చేసిన పిల్లలు.**

సదాశివనగర్, సెప్టెంబర్18(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామంలోని శ్రీ సాయి విజ్ఞాన్ విద్యా సంస్థల్లో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు,మహిళా ఉపాధ్యాయులు,అధ్యాపకులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు.అనంతరం పాఠశాలల ఆవరణల్లో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు.ఈ సందర్భంగా విద్యార్థినులు,ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలనే పేర్చి దేవతగా పూజించే పండుగ బతుకమ్మ అన్నారు.విద్యార్థులకు చిన్నతనం నుంచే సంప్రదాయ పద్ధతులను అలవరచి..పండుగల పట్ల వారిలో గౌరవాన్ని పెంచేందుకే ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.విద్యార్థులు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను తయారుచేశారు.అందమైన బతుకమ్మలతో,సంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థినులు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్,పీఈటీలు రాంసింగ్,రవి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కందులవారిగూడెం గ్రామపంచాయతీలో ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమాలు



నేరేడుచర్ల: సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రాంతానికి రాచరిక పాలన నుండి విముక్తి.భారత యూనియన్ లో తెలంగాణ ప్రాంతం విలీన ఘట్టం సందర్భంగా ప్రజల భాగస్వామ్యం,పారదర్శకమైన సర్వజన హితం,ప్రజా ప్రభుత్వ అభిమతంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కందులవారిగూడెం గ్రామపంచాయతీ లో ఘనంగా జెండా ఆవిష్కరణ జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శోభన్ ,గ్రామ ప్రాథమిక పాఠశాల టీచర్స్ వెంకన్న,రవి ,వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు మాధవ్ రెడ్డి,ఉపేంద్రా చారి,నాగసైదులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా అవోపా ఆర్యవైశ్య విద్యార్థులకు పురస్కారాలు




తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18

ఈ గురువారం ఉదయం అవోపా హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో 2024 -25 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 10వ తరగతి నుండి పీజీ, పీహెచ్డీ అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు మొత్తం 61 బంగారు పతకాలును ప్రధానం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో దొంతుల ఈశ్వర్ కామట్ల భాస్కరరావు గంపా సతీష్ గన్ను సుధీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గన్ను సురేందర్, PRO పబతి నాగభూషణం మరియు విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఓపెన్ స్కూల్ పరీక్షలు 22వ తేదీ నుండి




భద్రాద్రి కొత్తగూడెం: సెప్టెంబర్ 18( తెలంగాణ పత్రిక)

జిల్లాలో ఓపెన్ స్కూల్ పరీక్షలు ఈ నెల 22వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరగనున్నాయని ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయాధికారి డీ.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్లలో జరుగుతాయి. మొత్తం 220 మంది అభ్యర్థులు, ఇంటర్కు 300 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షల నిమిత్తం జిల్లాలోని కేంద్రమైన భద్రాచలం, కరిమెల, చుంచుపల్లి, ఇల్లందు, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్, ప్రైవేట్ ఇన్స్టిట్యూషన్లలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు సమయానికి హాజరై పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలపై జిల్లా ఓపెన్ స్కూల్ సమన్వయకర్త డీ.వెంకటేశ్వరరావును లేదా సహాయక సమన్వయకర్తను 8919279238 నంబర్లో సంప్రదించవచ్చని సూచించారు.

# "చిన్నారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు!

సదాశివనగర్, సెప్టెంబర్18(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం స్వస్త్ నారి శ్వాసక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా చిన్నారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ ఆస్మా తెలిపారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాథోడ్ ప్రకాష్ చిన్నపిల్లలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.శనివారం గైనకాలజిస్ట్ సంపత్ జ్యోతి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగరాజు,వైద్య సిబ్బంది ఉన్నారు.

## హనుమకొండ జిల్లా సమర్థించారు కటకటాల పాలయ్యారు

తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18



హనుమకొండ వేలూరు మండలానికి చెందిన తరుణ్ రాజులు ఓ గ్రామానికి చెందిన బాలికకు సైగాలు చేస్తూ వేధించేవారు నిందితులు తల్లిదండ్రులకు చెప్పగా వారి కొడుకును సమర్థించారు దీనితో బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో సమ్మయ్య ఇద్దరమ్మాలతో కలిసి నలుగురిపై పోక్స్ కేస్ నమోదై0ది మూడేళ్ల జైలు రూ, 12 వేల జరిమానా వేస్తూ హనుమకొండ జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జ,అపర్ణ దేవి తీర్పు ఇచ్చినా

## జియావుద్దీన్ సంస్మరణ సభకు మంత్రి పొంగులేటి హాజరు



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం : యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్.డి. జియావుద్దీన్ సంస్మరణ సభకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం హాజరై సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... జియావుద్దీన్ ఆశ్రమ పాఠశాలలో హెడ్మాస్టర్ గా, వార్డెన్‌గా పనిచేసి అనేక ఆదివాసీ విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించారని గుర్తుచేశారు. ఆయన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా, ప్రజా ఉద్యమకారుడిగా చేసిన సేవలు, విద్యా, సామాజిక రంగాల్లో ముద్ర వేసిన కృషి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

## కైకొండాయిగూడెం అభివృద్ధికి శ్రీకారం

- రూ.3.10 కోట్ల సీసీ రోడ్లకు శంకుస్థాపన



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పాలేరు నియోజకవర్గంలోని ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంలో బుధవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటించారు.దఈ సందర్భంగా రూ. 1.34 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే కాలనీలో , రూ. 1.76 కోట్ల అంచనా వ్యయంతో కేఆర్ఆర్ ఫంక్షన్ హాల్ రోడ్డులో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.3.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మంత్రి పొంగులేటి సంబంధింత కాంట్రాక్టర్లను ఆదేశించారు. "ప్రతి కాలనీ, ప్రతి వీధిలో మౌలిక వసతులు సమకూర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్ల పనులను వేగంగా పూర్తి చేస్తాం అని మంత్రి తెలిపారు.

## ప్రజల పిలుపు - అక్రమ మట్కా దంద కు చెక్ పెట్టాలి అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 18( తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం పట్టణంలో మట్కా దందా కొనసాగుతున్నందుకు స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్ట విరుద్ధమైన ఈ ఆటలో పేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఆర్థికంగా నష్టపోతున్నారని నివాసులు చెబుతున్నారు.దప్రతిరోజూ గల్లీ, బస్తీల్లో నడుస్తున్న ఈ దందా కారణంగా యువత అలవాటుపడి అప్పుల బారిన పడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, గణనీయమైన చర్యలు కనిపించకపోవడం పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మట్కా దందాకు చెక్ పెట్టాలని" స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నియంత్రణాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటే మాత్రమే ఈ అక్రమ కార్యకలాపాలు ఆగుతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు.

## "ట్విట్టర్ టిల్లు ...! ముందు నీ ఇంటిని... పార్టీని చక్కబెట్టుకో!!"

- కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్
- "మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావో... ఇండియాలో ఉంటావో తెలీదు" అంటూ సెటైర్లు
- "జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో దమ్ముంటే సత్తా చూపించు" అని సవాల్

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఏదులాపురం మున్సిపాలిటీ : "నీకు విజన్ ఉందా? నీ నాన్నకు ఉందా తెలుసుకో కేటీఆర్ ... ముందు నీ ఇంటిని, నీ పార్టీని చక్కబెట్టుకో... మూడున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో నువ్వు అమెరికాలో ఉంటావా... ఇండియాలో ఉంటావా అన్నది కూడా రాష్ట్ర ప్రజలకు సందేహమే. దమ్ముంటే రానున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మీ పార్టీ సత్తా చూపించండి" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేటీఆర్ కు సవాల్ విసిరారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్‌లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ



పార్టీలకు చెందిన 80కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరగా వారికి మంత్రి స్వయంగా కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎప్పటికీ మరవలేనివని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాటు ప్రజల కలలను ఛిద్రము చేసిందని మండిపడ్డారు. వారి హయంలో "ఒకే ఒక లక్ష ఇళ్లు ప్రతి సంవత్సరం కట్టివుంటే, పది లక్షల పేద కుటుంబాలకు గృహాలు అందేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లలో మునిగిపోయింది. పాము కోర్రల్లో విషం పెట్టుకున్నట్టే, వీరంతా ఒళ్ళంతా విషం నింపుకుని తిరుగుతున్నారని" ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు బీఆర్ఎస్‌కు గట్టి బుద్ధి చెప్తారని, అసెంబ్లీ , లోక్ సభ ఎన్నికల్లోనే ప్రజలు వారిని పక్కన పెట్టేశారని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ వచ్చాక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, టీపీసీసీ నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, కళ్ళెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, ప్రతాపనేని రఘు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, భుజంగ రెడ్డి, వీరా రెడ్డి, భాస్కర్ నాయక్, ప్రద్యుమ్న చారి, సంగయ్య, వెంకటనారాయణ, తోట వీరభద్రం, కర్లపూడి భద్రకాళి, బానోత్ దివ్య, బానోత్ హరి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా గురువారం మూడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కుక్కల తండా గ్రామంలో రూ.3.50 కోట్ల అంచనా వ్యయంతో బీటీ రోడ్ నిర్మాణానికి, రూ.25 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మేడిదపల్లి గ్రామంలో రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ.20 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా తిమ్మక్కపేట గ్రామంలో రూ.3.68 కోట్లతో బీటీ రోడ్, రూ.10 లక్షలతో



అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల సౌకర్యం, గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల నిర్మాణం ద్వారా గ్రామస్తుల



జీవితాలను మరింత సులభతరం చేయడం తమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమాలు అనేక మంది ప్రజలకు నేరుగా లాభం చేకూరుస్తాయని మంత్రి తెలిపారు.

## నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నాగజ్యోతి

మంగపేట,సెప్టెంబర్18 (తెలంగాణ పత్రిక)

మండలం కమలాపురం గ్రామానికి చెందిన శ్రీమన్నారాయణ ఇటీవలే మృతి చెందగా వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చరు అదే అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కమలాపురం గ్రామ యూత్ అధ్యక్షులు డీజే రాజేష్ భార్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ,మండల ప్రధాన



కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, గోవిందారావుపేట మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఏటూరునాగారం మాజీ ఎంపీపీ నాగేష్ ,జిల్లా సీనియర్ నాయకులు జగదీష్, లక్ష్మణ్ రావు ,మండల మహిళ అధ్యక్షురాలు, గోస్కుల లక్ష్మి,మండల సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్, చీకుర్తి సుధాకర్ ,చల్లగురుగుల తిరుపతి, బుట్టో ,మండల రవీందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు తుక్కనీ శ్రీనివాస్, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, మహిళా నాయకురాలు, పార్వతి, జెట్టి లక్ష్మి,పార్టీ నాయకులు పగడాల వెంకట్ రెడ్డి, ఎల్లారెడ్డి, పంజాల సత్యం, శోభన్, గోపాల్,గ్రామ యూత్ అధ్యక్షులు డీజే రాజేష్,,యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, గౌని రమేష్ ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, కమలాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ సాంబయ్య, హరీష్,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సీనియర్ జర్నలిస్టుకు దుస్సాల్వాతో సన్మానం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎం బాబురావుకు తెలంగాణ వారోత్సవాల్లో భాగంగాబుధవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగాజర్నలిస్ట బాబురావుకు ఇటీవల కాలంలో డాక్టరేట్ తో పాటు అంబేద్కర్ జాతీయ అవార్డు రావడంతో కాంగ్రెస్ నాయకులు పోతురాజు ప్రసాద్ పోతురాజు



సురేషుచింతల రామలక్ష్మణుడు బాబురావును మర్యాదపూర్వకంగా కలుసుకొని దుస్సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుగా మంచి గుర్తింపు పొందటంతో పాటు సమాజంలో పలు సేవా కార్యక్రమాలు చేసి ఎన్నో అవార్డ్స్ అందుకొని ఈనాడు డాక్టరేట్ అందుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని చెప్పారు.రానున్న కాలంలో మరిన్ని అవార్డ్స్ అందుకోవాలని ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## వల్బాపూర్ లో బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్..

-బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 18 ( తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ వీణవంక మండలం శాఖ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా పక్షం అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున వల్బపూర్ బతుకమ్మ ఘాట్ దగ్గర స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథి గా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..ఈ సందర్భంగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ 2న మహాత్మా గాంధీ కలలుగన్న పరిశుభ్ర భారతావనిని సాధించడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించి,స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా



ఉండాలని సినీ ప్రముఖులు రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలందరికీ భాగస్వాములను చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు అన్నారు. దానికి తగ్గట్టుగా ఆచరణ చేసి చూపించారని,చెత్త సేకరణ యంత్రాలన్నీ అందులో భాగమేనని కొనియాడారు. ప్రజలంతా పరిసర ప్రాంతాలన్నీ స్వచ్ఛతగా ఉంచాలని పిలుపునిచ్చారు. ప్రతిపల్లెలో స్వచ్ఛతకు మారుపేరుగా మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టారు. ప్రతి ఆడపడుచు గౌరవం పెంచే విధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం దేశంలో చేపట్టారు ప్రతి పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని వల్బపూర్ గ్రామానికి అంగన్వాడి కేంద్రం స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణంకు కేంద్ర నిధులతో14 లక్షలు మంజూరు చేశారు. కావున పల్లెలు బాగుండాలంటే స్థానిక సంస్థల్లో బీజేపీకే పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహారాజు కన్వీనర్ ముత్యాల రవీందర్, కో కన్వీనర్ దాసరి భాస్కర్, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి మరుముల్ల కొమురయ్య, అడిచర్ల రాజు,రాయమల్లు, ఉడుత కుమార్, కొండల్ రెడ్డి,స్వామి, బూతు అధ్యక్షులు మహేష్, సత్యనారాయణ, సదానందం జీడి రాజు, మహేందర్, సాగర్,రమణ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

-కింగ్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు
-అతివేగంగావచ్చిముందుగా వెళుతున్న రెండు కార్లను ఢీకొట్టడంతో
-ట్రావెల్ బస్సులో ఉన్న ఒక వ్యక్తి గుండెపోటుతో మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు








వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,18(తెలంగాణ పత్రిక):

44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గుండెపోటుకు గురై మృతిచెందగా ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన మెదక్ జిల్లా మాసాయిపేట మండలం స్టేషన్ మాసాయిపేట గ్రామ శివారులోని 44 జాతీయ రహదారిపై అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ వైపు వెళ్తున్న కింగ్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి ముందు వెళ్తున్నా రెండు కారులను ఢీకొట్టడంతోఈ ప్రమాదంలో ట్రావెల్ బస్సులో ఉన్న యూపీకి చెందిన రాజ్ కుమార్ పాల్, గుండెపోటుకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు ట్రావెల్ బస్సులో ఉన్న ఐదుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి దీంతో 44వ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను నియంత్రించారు

# అమెరికా సుంకాలపై ప్రతీకారం ఉండదు: ఐఐఎం ఇండోర్ అధ్యాపకుడు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక



అమెరికా విధించిన అధిక సుంకాలపై భారతదేశం ప్రత్యక్ష ప్రతీకార చర్యలకు దిగదని ఐఐఎం ఇండోర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ అజీమ్ ఖాన్ స్పష్టం చేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం గీతం యూనివర్సిటీ లో ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన "సుంకాల యుద్ధం: ఆర్థికవేత్తల దృక్పథం" అనే ఆన్‌లైన్ ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన మాట్లాడారు. అధిక సుంకాలను దౌత్యపరంగా తగ్గించుకునే ప్రయత్నం చేస్తూనే, భారతదేశం కొత్త ఎగుమతి అవకాశాలు వెతుకుతూ, దేశీయ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు ఇస్తోందని వివరించారు. ఇటీవలి అమెరికా 50 శాతం సుంకాలు భారత వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపాయని, ఆర్డర్లు నిలిచిపోయాయని ఆయన తెలిపారు. రత్నాభరణాలు, తోలు, రసాయనాలు, సముద్ర ఉత్పత్తులు కూడా దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ చర్యల వల్ల భారత జీడీపీ 0.3-0.5 శాతం తగ్గి, రూపాయి విలువపై కూడా ప్రతికూల ప్రభావం పడవచ్చని హెచ్చరించారు. యేటా 2.985 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులు ప్రభావితం అవుతాయని, దాంతో 723.74 మిలియన్ డాలర్ల సుంకాలను అమెరికా కోల్పోతుందని డాక్టర్ ఖాన్ లెక్కలు వివరించారు. అయితే, అమెరికా చర్యలు భారతదేశానికి కొత్త మార్కెట్లు అన్వేషించడానికి అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. 2030 నాటికి ప్రపంచంలోని మూడు అగ్ర వాణిజ్య శక్తులలో ఒకటిగా ఎదగడం భారత ఆశయమని, ట్రిలియన్ డాలర్ల ఎగుమతులతో బలమైన ప్రపంచ సరఫరా గొలుసు ఏకీకరణ లక్ష్యమని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌హెచ్‌ఎస్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు అతిథిని స్వాగతించగా, సమన్వయకర్త డాక్టర్ అథారీ జానిసో వందన సమర్పణ చేశారు.

# ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి రక్షించాలి

-జీవీకే ఈఎంఆర్ఐ 108 క్వాలిటీ డిపార్ట్మెంట్ ఫయాజ్
-జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్
-జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 18 :-




అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ఇచ్చోడలో గల 108 అంబులెన్స్ లను అదిలాబాద్ ప్రోగ్రాం మేనేజర్ ఆధ్వర్యంలో జీవీకే ఈఎంఆర్ఐ 108 క్వాలిటీ డిపార్ట్మెంట్ ఫయాజ్ ఇచ్చోడ లో గల అంబులెన్స్ ను తనిఖీ చేసి అంబులెన్స్ లలో గల పరికరాల గురించి వాటి పనితనం గురించి తెలుసుకొని అన్ని పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి రక్షించాలని క్వాలిటీ డిపార్ట్మెంట్ ఫయాజ్ సార్ తెలిపారు ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్ మరియు జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, పైలెట్ వినోద్ పవర్ బాబు ఈ ఎంటి రాకేష్ అనిల్ పాల్గొన్నారు.

# దసరా పండుగకు ఊరు వెళ్తున్నారా..?

-"జర భద్రం" అంటున్న అమీన్పూర్ పోలీసులు

పటాన్చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక



దసరా పండుగ సందర్భంగా ఊరికి వెళ్లే వారు తమ భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని అమీన్పూర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఊరికి బయలుదేరే ముందు తమ చిరునామా, ఫోన్ నంబర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇంటి తాళాలను పూల కుండీలు, షూ రాక్స్, డోర్ మ్యాట్స్ కింద దాచకుండా, విలువైన వస్తువులతో పాటు వాటిని తమ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే వాహనాలను రోడ్డుపై కాకుండా ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలని, పని మనిషి ఉంటే ప్రతిరోజూ వాకిలి వుడ్చి ముగ్గు పెట్టేలా చూడాలని సూచించారు. ఇంటి డోర్లకు సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పరిశీలించాలని పోలీసులు హెచ్చరించారు. మీరు ఊరు వెళ్తున్న విషయాన్ని నమ్మకమైన వ్యక్తులకే చెప్పాలని, పరిసరాల్లో కొత్త వ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే 100 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. "పౌరుల సహకారంతోనే భద్రత కాపాడగలం, దసరా పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాం" అని అమీన్పూర్ పోలీసులు తెలిపారు.

# కన్నతల్లి పోషించడం లేదని ఇద్దరు కొడుకులపై ఆర్డిఓ కు ఫిర్యాదు

-బేతిగల్ లో విచారణ చేపట్టి, కొడుకులకు కౌన్సిలింగ్ ఇచ్చిన అధికారులు..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 18 ( తెలంగాణ పత్రిక).



జిల్లా కలెక్టర్ కరీంనగర్,జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు గురువారం వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కంబాల రాయమల్లు భార్య చెన్నమ్మని తన ఇద్దరు కుమారులు పోషించడం లేదని హుజురాబాద్ ఆర్డిఓ కి ఫిర్యాదు చేయగా, ఆర్డీవో హుజురాబాద్ రాయమల్లు పోషణ నిమిత్తం ఇద్దరు కుమారులను ఒక్కొక్కరిని నెలకు 4000 రూపాయలు ఇవ్వాలని ఆదేశం ఇచ్చారు. ఆర్డిఓ ఇచ్చిన ఆదేశంను అమలు చేస్తున్నారా లేదా అనే విషయమై జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారిఆధ్వర్యంలోని టీమ్ మెంబర్స్ విచారణ చేపట్టగా తన కుమారులు తనను పోషించడం లేదని రాయమల్లు తెలుపగా ఇద్దరు కుమారులకు కౌన్సిలింగ్ నిర్వహించి తల్లి దండ్రులనీ పోషించాలని, పోషించనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోగలమని తెలుపగా, కౌన్సిలింగ్ తదనంతరం తన ఇద్దరు కుమారులు తల్లి దండ్రుల పోషణను చూసుకోగలమని కనీస సౌకర్యాలనుసమకూర్చగలమని తెలిపారు. ఇద్దరి కుమారుల ద్వారా 16000 రూపాయలు ఇప్పించారు. ఈ విచారణలో ఆర్ ఐ రవి,బేతిగల్ డివిసి కౌన్సిలర్ పద్మావతి, చైల్డ్ హెల్ప్ లైన్ సాయికిరణ్ గౌడ్, పోలీస్ కానిస్టేబుల్ పి. వినోద్ కుమార్, ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

-తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,18(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎలుక పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ గురువారం భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుస్తుందని అన్నారు గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు నూతనంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అఖిల భారత థల్ సైనిక్ క్యాంప్‌లో గీతం క్యాడెట్ ప్రతిభ




పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

ఢిల్లీ కంటోన్మెంట్‌లో సెప్టెంబర్ 1 నుంచి 12 వరకు జరిగిన ప్రతిష్టాత్మక అఖిల భారత థల్ సైనిక్ క్యాంప్ (AITS C)-2025లో గీతం జూనియర్ అండర్ ఆఫీసర్ దాసరి ధనిక్ బాబా విజయవంతంగా పాల్గొన్నారు. ధనిక్ క్రమశిక్షణ, దృఢత్వం, ప్రతిభపై గీతం కేర్ టేకింగ్ ఎన్‌సీసీ అధికారి అజయ్ ప్రశంసలు కురిపించారు. "దుమ్ముతో నిండిన పరేడ్ మైదానాల నుంచి ఢిల్లీలోని గొప్ప వేదిక వరకు ఆయన ప్రయాణం ఎన్‌సీసీ స్ఫూర్తికి ప్రతీక"గా నిలిచిందన్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డైరెక్టరేట్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు చౌదరి తదితరులు ధనిక్ బాబాను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## పేకాట ఆడుతు ఇల్లు గుల్ల చేసుకుంటున్న పేకాట రాయుళ్లు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 17 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని కొన్ని మండల చుట్టుపక్క గ్రామాల లోని పేకాట రాయుల్లు విచ్చలవిడిగా గుట్టల మధ్యలో, వివిధ వ్యవసాయ క్షేత్రాలలో పేకాట ఆడుతు లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి , దీంతోపాటు యువత అయితే నేమి పెద్దలైతేనేమి మట్కా ఆడుతూ ఆర్థికంగా నష్టపోతు ఇల్లును రోడ్డుపైకి తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా సోనాల మహారాష్ట్ర సరిహద్దు కనుక సరిహద్దు ప్రాంతాలలో మట్కా స్థావరాలు మరియు పేకాట క్లబ్బులు ఉన్నందున , ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లి క్లబ్బుల్లో పేకాట ఆడుతూ డబ్బులు కోల్పోతు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు కాబట్టి అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది అని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 18

జగిత్యాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషణ్ పక్వాడ్ శిక్షణ కార్యక్రమ0 మహిళా శిషు సంక్షేమ శాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు.జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు జగిత్యాల సిడిపిఓ మమతా గురువారం జగిత్యాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బి పడాయి బి కార్యక్రమం గురించి అవగాహనా శిక్షణ ఇచ్చారు. మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మొదటి రోజు ఫ్రీ స్కూల్ మెటీరియల్ తయారు చేయడంతో పాటు అందుకు తగిన విధంగా శిక్షణ ఇచ్చారు.రెండవ రోజు పోషణ్, మూడవ రోజు పోషణ్ బి పడాయి బి గూర్చి ట్రైనింగ్ ఇచ్చారు.కార్యక్రమంలో సూపర్ వైజర్లు కవితారాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్స్ ఫ్రెషర్స్ డే



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక



ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరు లో లైఫ్ సైన్స్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ, విద్యార్థులు కృషి, పట్టుదలతో ముందుకు వెళ్లి తమ లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వారు కళాశాల అందిస్తున్న వసతులు, అనుభవజ్ఞులైన బోధకుల విజ్ఞానాన్ని ఉపయోగించి నైపుణ్యాలను పెంపొందించి భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు కూడా ఆకట్టుకున్నాయి.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# నూతన జిపిఓ కు సన్మానం



(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 18

జహీరాబాద్ మండల పరిధిలోని సత్వార్ గ్రామానికి నూతనంగా వచ్చిన జిపిఓ నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సంగమేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆఫీసర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వగుడలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించిన జేఎంజె నర్సింగ్ కళాశాల విద్యార్థులు



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో కాలోజి నారాయణరావు యూనివర్సిటీ ఆధ్వర్యంలో జె ఎం జె నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్కుడ పీహెచ్ సి వైద్యురాలు దివ్య మాట్లాడుతూ ఆరోగ్యం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటామని ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబాన్ని పోషించుకుంటామని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆలోచించి తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ హెల్త్ డైరెక్టర్ ప్రసన్న, కవ్వగూడ పాఠశాల హెడ్మాస్టర్ ఖలీల్ మియా, గ్రామ సోషల్ ఆక్టివిటీ మెంబర్ రొడ్డ క్రాంతికుమార్,కుక్కల సిద్ధులు, పాఠశాల ఉపాధ్యాయులు జె యం జె కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ

దేవరుప్పుల, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):



మండలంలోని ధర్మ గడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సెస్ గ్రామానికి చెందిన నల్ల యాదగిరి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదువుకోవాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆర్థికంగా సహకరించి తన ఔన్నత్యాన్ని చాటిన నల్ల యాదగిరిని పాఠశాల హెడ్మాస్టర్ జోగువర ప్రసాదరావు, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిల్, కారోబార్ సైదులు, శౌరీలు, సత్యనారాయణ, అంగన్వాడి ఆయా నాగమణి, గ్రామ పెద్దలు మంజ్యా తదితరులు పాల్గొన్నారు.

# డీవీఎంసీ మెంబర్ గా నియమితులైన

–ఆరెల్లి మల్లేష్ ను సన్మానించిన తలమడుగు మండల యువకులు.



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– సెప్టెంబర్ 18 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని తలమడుగు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మరియు బ్లూ భీమ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఆరెల్లి మల్లేష్ ను సన్మానిస్తూ.. ఇటీవల రాష్ట్ర మంత్రివర్యులు, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్,ఎస్పీ సమక్షంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నియమితులైన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ను .. భారతరత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని జ్ఞాపికగా ఇస్తూ శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఉమ్మడి జిల్లాలో దళిత వర్గాల నుండి అత్యంత ఉన్నత చదువులు చదువుకొని న్యాయవాద వృత్తిలో రాణిస్తూ జిల్లాలో అందరిని సమన్వయ పరుస్తూ ఆదర్శంగా నిలుస్తూ అన్ని విషయాలపై సంపూర్ణమైన సమర్థవంతమైన పట్టుగలిగిన ఆరెల్లి మల్లేష్ ని... జిల్లా కలెక్టర్ రాజర్షిషా డీవీఎంసీ మెంబర్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మాదిగ, సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, ఎమ్మార్పీఎస్ జి

# ఘనంగా కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)



కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ గంధం రాజు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, కాపు సంఘం నేతలు గంధం రాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆయనను సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, సీనియర్ నాయకులు గంధం రాజు ఎన్నో ఏళ్లుగా వివిధ రూపాల్లో ప్రజలకు విశేషంగా సేవలందిస్తున్నారని కితాబిచ్చారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలు తీరుస్తూ డివిజన్ అభివృద్ధికి గంధం రాజు శాయశక్తులా కృషి చేస్తున్నారని చెప్పారు. గంధం రాజు మాట్లాడుతూ, మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మరింత బాధ్యతాయుతంగా పని చేస్తూ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, డి.రంగస్వామి, ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు నాయకులు, కాపు సంఘం ప్రతినిధులు గంధం రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జోనల్ స్థాయి క్రీడలలో గాయత్రి విద్యార్థి,విద్యార్థినులకు బంగారు పతకాలు

–అభినందించిన ఎం. ఈ.ఓ.సురేందర్

పెద్దపల్లి ఆర్సి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారము రోజున జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్.జి.ఎఫ్.ఐ.స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గురువారం గాయత్రి విద్యానికేతన్ విద్యార్థి విద్యార్థినులకు కె.శ్రీనాథ్ 1500మీ.బంగారు పతకం,బి.అక్షిత 400 మీ. బంగారు పతకం,ఎస్.లోహిక 800 మీ కాంస్య పతకం, ఎస్.వరసిద్ధు డిస్కస్ త్రో షార్ట్ పుట్ కాంస్య పతకాలు సాధించి ప్రతిభ చాటారు.గెలుపొందిన విద్యార్థులకు ఎం.ఈ.ఓ. సురేందర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తున్నామని అందుకే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీదేవి ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

# గణేష్ గడ్డ దేవస్థానంలో 78 రోజుల హుండీ లెక్కింపు ఆదాయం రూ. 25,61,569

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక





సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గ్రామంలోని ప్రసిద్ధ గణేష్ గడ్డ దేవస్థానంలో 78 రోజుల హుండీ లెక్కింపు సక్రమంగా పూర్తయింది. కార్యక్రమాన్ని జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు నేతృత్వంలో నిర్వహించారు. ఆలయ ఈవో లావణ్య, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏ. హరి ప్రసాద్ రెడ్డి, సేవా సమితి సభ్యులు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు, ఇతర పుర ప్రముఖులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ ఈవో లావణ్య వివరాలు ఇలా వెల్లడించారు: "ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో హుండీ లెక్కింపు పూర్తయింది. భక్తుల సహకారంతో మొత్తం 78 రోజుల హుండీ ఆదాయం రూ. 25,61,569 గా నమోదు అయ్యింది. ఈ మొత్తాన్ని బ్యాంక్ ఖాతాలో జమ చేసి, ఆలయ అభివృద్ధి, భవన నిర్మాణాలు, ఇతర పుణ్య కార్యక్రమాల కోసం వినియోగిస్తాం." హుండీ లెక్కింపు కార్యక్రమంలో భక్తులు, సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు ప్రత్యక్షంగా పాల్గొని, ఆలయ అభివృద్ధికి తమ సహకారాన్ని అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి, సేవా సమితి సభ్యులు కూడా లెక్కింపులో నేరుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తులకు విశ్వసనీయత, పారదర్శకతను చూపిస్తూ, ఆలయ ఆర్థిక వ్యవహారాలపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏ.హరి ప్రసాద్ రెడ్డి, ధర్మకర్తలు పి. నర్సింలు, కే. కృష్ణవేణి, ఏ. నాగరాజుగౌడ్, బ్యాగారి మంజుల, ఈ. నరసింహ గౌడ్, పి. వడ్డే నర్సింలు, జ్ఞానేశ్వర్, పి. నారాయణ, పి. ఆదిత్య రెడ్డి, పి. రుక్మారెడ్డి, ఎన్. నరసింహారెడ్డి, పి. మధుసూదన్ రెడ్డి, జోషి సంతోష్ పంతులు, ఈశ్వర్, సుధాకర్, శివ కేశవ స్వచ్ఛంద సేవా సంఘం బి.ఎస్. మల్లేశ్వరరావు కోఆర్డినేటర్ వారి బృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జే ఎన్ ఎన్ ఆర్ యు ఎం కాలనీ వాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

–సిపిఎం మండల కార్యదర్శి నీరటి మల్లేష్.

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ జే ఎన్ ఎన్ ఆర్ యు ఎం కాలనీ ని సిపిఎం పార్టీ నాయకులు గురువారం నాడు సందర్శించారు . కాలనీవాసులకు ఉండడానికి ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు . డ్రైనేజీ,కరెంటు,రోడ్డు, పాఠశాల, త్రాగునీరు, హాస్పటల్ ఇలాంటివి ఏమీ లేకుండా కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. 540 నివాస గృహాలు ఉండగా 300 కుటుంబాలు చాలా అవస్థ పడుతూ బ్రతుకుతున్నట్లు తెలిపారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నీరటి మల్లేష్ మాట్లాడుతూ వెంటనే కమిషనర్ స్పందించి కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ కు ఈ విషయాలపై గత పది నెలల క్రితం వినతిపత్రం అందజేసిన చెవిన పెట్టలేదన్నారు. కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ కు మరొకసారి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె శ్రీనివాస్, కె ఎస్ ఎన్ రెడ్డి, జి నాగేష్ గౌడ్, ఎస్ రామన్, ఎస్ కే సైదులు,లక్ష్మి, కుసుమలత, ఆసియా పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గండి పడ్డ చెరువు పరిశీలన

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18



కథలాపూర్ మండల్ దుంపేట గ్రామంలో చెరువుకు గండి పడడంతో నీరు భారీగా వచ్చి చెరువు కింద ఉన్న సుమారు 80 ఎకరాల పంటకు నష్టం జరిగింది ఈరోజు భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గండి పడ్డ చెరువును పరిశీలించి అక్కడే ఉన్న ఇరిగేషన్ ఏఈ మరియు ఎమ్మార్వో వారి ఇరువురిని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ ఇది అధికారుల నిర్లక్ష్యం అలాగే కాంట్రాక్టర్ చేసిన నాసి రకం పనుల వల్లనే ఇలా జరిగిందని ఈ చెరువు ఇప్పటికి మూడుసార్లు గండి పడడంతో చేపలు వేసుకున్న గంగపుత్రులు అలాగే పంట పొలాలు ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోయారాని వారందరికీ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు ఇలాంటి నాసిరకం పనుల పైన అధికారులు స్పందించాలని అలాగే నిన్న గండి పడిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామంలో ఉన్న గంగపుత్రులు అందరూ కల్సి సంచుల్లో ఇసుక నిప్పుకొని నీళ్లు ఆపడానికి ప్రయత్నం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండిక లింగం,కథలాపూర్ మహేష్,గడ్డం జీవన్ రెడ్డి,నరెడ్ల రవి,కాసోజీ ప్రతాప్,తాలుక మల్లేష్,భూమయ్య,శ్రీకాంత్,ఆనంద్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా రాణా సమక్షంలో బీజేపీ పార్టీలో చేరిక

నర్సంపేట సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం,పాపయ్య పేట అమ్రు తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ బాలాజీ,జర్పుల బాలు ,మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈసందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమలో మండల ప్రధాన కార్యదర్శి కిసరి సాంబరాజు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,మరాఠీ ఉప్పలయ్య,మెర్గు యాకయ్య,మేర్గు నవీన్,తోటగిరి నారాయణ,బానోత్ నరేష్,పడిదం హరి కృష్ణ,లావుద్యా సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ సమస్యలను తెలుసుకునేందుకు మన బస్తి బాట, కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజల వద్దకే వెళ్లి

-సమస్యలను అడిగి తెలుసుకుంటున్న,
రవి యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,
సెప్టెంబర్,18,(తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆదర్శ్ నగర్ బాపూనగర్ లో ప్రజా సమస్యపై మన బస్తి బాట కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజల వద్దకే వెళ్లి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్, ఆదర్శనగర్ బాపునగర్ లలో ఉన్న ప్రధాన సమస్యలో డ్రైనేజీ సమస్య గత రాత్రి భారీ వర్షం కారణంగా డ్రైనేజీ నీరు రోడ్లపై నిలిచిపోవడంతో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు స్థానికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పారిశుద్ధ్య వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారంతో దుర్గంధం దోమల వల్ల మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ డయేరియా వంటి విషజ్వరాలు వ్యాపిస్తాయని స్థానికులు పారిశుద్ధ్య వ్యవస్థ పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు, స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్న రవి యాదవ్, మాట్లాడుతూ ఆదర్శనగర్ బాపునగర్ లలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు చాలా బాధాకరమైనవి అని ఈ సమస్యలన్నింటినీ తొరగా పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు చెప్పి త్వరగా పరిష్కారమయ్యేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో వెంకటరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, గడ్డం మహేష్, శ్రీశైలం యాదవ్, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, సతి గావుడ్, సాయి నందన్ ముదిరాజ్, మరోజు పవన్, వడ్డే శ్రీనివాస్, రాజు గౌడ్, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,అరవింద్, నర్సింహా, దివ్య తదితరులు పాలుగోన్నారు..

# విద్యార్థులు దేశం కోసం పాటు పడాలి

-ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య

పెద్దపల్లి ఆర్సి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)





ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో ఆత్మనిర్భర్ భారత్,వికసిత్ భారత్ అంశాలపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ,సేవా పఖ్వాడా స్టేట్ కన్వీనర్ మల్కా కొమురయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన పేయింటింగ్స్ ను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడుతూ, విద్యార్థులు వేసిన పేయింటింగ్ చాలా బాగున్నాయని విద్యార్థులు సమాజం పట్ల,మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, దేశాభివృద్ధికి విద్యార్థులు పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న కార్యక్రమాలు విద్యార్థులు,దేశ భవిష్యత్తును, దృష్టిలో ఉంచుకొని పని చేస్తున్నారని.ప్రపంచంలోనే దేశం ఆర్థిక మూడవ స్థానంలో ఉందని రాబోయే రోజుల్లో మొదటి స్థానం చేరుకుంటుందన్నారు.ప్రధాన మంత్రి చేస్తున్న కృషిలో మనందరం సహకరించాలని ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య అన్నారు.ఈ కార్ర్యకమంలో పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి,పెద్దపల్లి జిల్లా సేవా పఖ్వాడా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి,మహిళా మోర్చా నిర్మలా జిల్లా, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ పోచయ్య

-కట్ట మైసమ్మ తల్లి దర్శించుకున్న హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్18 తెలంగాణ పత్రిక :



కాలనీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి కోసం ఖుషి చేస్తా అన్ని అధ్యక్షుడు పోచయ్య అన్నారు.ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిహెచ్ పోచయ్య ఎన్నికయ్యారు..ఈ సందర్భంగా షామీర్ పేట్ కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో అధ్యక్షుడిగా సిహెచ్ పోచయ్య,అసోసియేషన్ కమిటీ 22 మంది సభ్యులు మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా అధ్యక్షుడు పోచయ్య అసోసియేషన్ కమిటీ సభ్యుడు ను శాలువాతో సన్మానించారు..ఈ అనంతరం హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ పోచయ్య మాట్లాడుతూ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, అందరికీ అందుబాటు లో ఉంటానని, తెలియజేస్తూ,ఎల్లప్పుడు కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులు నాపై మా కమిటీ సభ్యులపై ఉండాలని,అమ్మవారిని ప్రార్థించినట్టు తెలియజేశారు.అనంతరం హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి దావత కార్యక్రమంలో అధ్యక్షుడు సిహెచ్,పోచయ్య, అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

గంగాధర సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):



చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ నుండి మల్యాల మండల కేంద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు సాగి అజయ్ రావు ఆధ్వర్యంలో బూరుగుపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఆర్నకొండ-మల్యాల రహదారి గత కొంతకాలంగా తీవ్రంగా దెబ్బతినిపోయి, గుంతల మయంగా మారిందని, దానివల్ల స్థానికులు, ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన ప్రస్తావనకు స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 50 కోట్లు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, బుర్ర గంగన్న, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గరిగంటి కరుణాకర్, మల్లేశం, పడితపల్లి కిషన్, గునుకొండ బాబు, అట్ల శేఖర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి, అశోక్, కళ్యాణ్, వినోద్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, అంజయ్య, జాని, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

-శాశ్వత పరిష్కారం చూపాలంటూ ఆదేశం..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్18 తెలంగాణ పత్రిక :



నగరంలో నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం పరిశీలించారు.అమీర్‌పేటలోని గాయత్రి కాలనీ, మాధాపూర్‌లోని అమర్ సొసైటీ, బాగ్‌లింగంపల్లి లోని శ్రీరాంనగర్‌లలో హైడ్రా కమిషనర్ పర్యటించారు. అమీర్‌పేట వద్ద కాలువల్లో పూడిక తీయడంతో సాఫీగా వరద సాగుతోందని ఇదే మాదిరి నగరంలోని అన్ని చోట్ల నీటి మునకకు మూలాలను తెలుసుకుని సమస్య పరిష్కరించాలని హైడ్రా కమిషనర్ సూచించారు.పై నుంచి భారీ మొత్తంలో వస్తున్న వరద నీరు మైత్రి వనం వెనుక ఉన్న గాయత్రినగర్‌ను ముంచెత్తుతోందని,ఇక్కడ కూడా కాలువలలో సిల్ట్ తొలగించి వరద ముప్పు సమస్యతను తొలగించాలని అక్కడి నివాసితులు కమిషనర్‌ను కోరారు.పై నుంచి నాలాల్లో పూడిక తీసుకుని వస్తున్నామని.. ఇక్కడ కూడా పరిష్కార చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఏవీ రంగనాథ్ హామీ ఇచ్చారు. గతంలో ఉన్న నాలాను బంద్ చేసి.. అక్కడ ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేస్తున్నారని.. ఆ నాలాను పునరుద్ధరిస్తే వెంటనే సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు కమిషనర్‌కు తెలిపారు. ఈ విషయమై ఇరిగేషన్,జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.క్లౌడ్ బరస్ట్ తో అనూహ్యంగా గంట వ్యవధిలోనే 15 సెంటీమీటర్లకు పైగా వర్షం పడడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ఆ పరిస్థితులను తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కమిషనర్ సూచించారు..

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల

-గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 18,తెలంగాణ పత్రిక.

ఈనెల 26వ తేదీన కందుకూరులో జరిగే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో మహాసభల గోడపత్రికను రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు అలమనేటి గోపాల్ , కార్యదర్శి ఇలిటం బుచ్చన్న, డివిజన్ మాజీ అధ్యక్షులు కలాల్ సుదర్శన్ గౌడ్,సలహాదారు కోళ్ల యాదయ్య, ఎం . శ్రీనివాస్, పి. శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో సన్మానం



వేములవాడ, సెప్టెంబర్,18, తెలంగాణ పత్రిక.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం దేవస్థానం ఛైర్మన్ గెస్ట్ హౌజ్ నందు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడుతూ యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి, ఆయనను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆది శ్రీనివాస్ ని ఉద్యోగుల బృందం శాలువాతో సత్కరించి, ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో వారి అంకితభావం, సేవలను కొనియాడుతూ రాతపూర్వక మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఆలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఆలయ ఉద్యోగుల సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## అపదలో అండగా తిరుపతి రెడ్డి ఫౌండేషన్



ఇల్లంతకుంట సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావుపల్లి, ఇల్లంతకుంట, దాచారం గ్రామాల్లో ఆకస్మికంగా మరణించిన కుటుంబాలను గురువారం బెంద్రం తిరుపతి రెడ్డి పరామర్శించి, సహాయం అందించారు.ఇల్లంతకుంట గ్రామానికి చెందిన బూర్గుల బలరాం, దాసరి ఎల్లయ్య,దాచారం గ్రామానికి చెందిన ఓదెల లక్ష్మన్,వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన నర్శింగోజు రామస్వామి , ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం బస్తాను బి టి ఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా, మా ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని. సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారి రాజు, పాస్టార్ ఇసాక్, అనగోని అవినాష్, మంద రాజు, ఎంద్ర దేవయ్య, మాందాటి మల్లయ్య, బూర్గుల అవినాష్, ఎల్లెంకి శ్రీనివాస్, దండవేణి రజినీకాంత్, గజ్జల శ్రీనివాస్, పిండి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం కృష్ణ, పయ్యావుల నవీన్, తిప్పరవేణి మధు, ఉమ్మరవేని జశ్వంత్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దానల కన్నా అన్నదానం మిన్న: జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్18 తెలంగాణ పత్రిక :



ప్రముఖ సంఘ సేవకులు లయన్స్ క్లబ్ ప్రతినిధి ఎస్వి పృథ్వీనాథ ధర్మపత్ని సుమిత్ర వర్ధంతి పురస్కరించుకొని ఆమె జ్ఞాపకార్ధం న్యూ బోయినపల్లి బాపూజీనగర్ నల్ల పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులు ఈ రోజు అన్నదానం నిర్వహించారు.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పృథ్వీనాథ కుటుంబ సభ్యులు అనిల్, సునీల్,ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, శ్రీకాంత్, పుట్టి నరసింహ, రామరావు,అజిత్ తదితరులు పాల్గొన్నారు..

## సిద్ధార్థ పుట్టినరోజు సందర్భంగా గాయత్రి ప్రత్యేక శిక్షణ కేంద్రంలో అన్నదానం



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం, సహకార నగర్:మనుష్యత్వం అంటే పరస్పర సహాయం, పంచుకోవడమే అని నిరూపిస్తూ కంభంపాటి చంద్రకళ కుమారుడు సిద్ధార్థ తన పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకున్నాడు. గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రంలో ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులైన పిల్లలకు అన్నదానాన్ని ఏర్పాటు చేసి, పిల్లల అవసరాల దృష్ట్యా ఫ్యాన్‌ను విరాళంగా అందజేశారు. పుట్టినరోజు వేడుకలను పిల్లలతో కలిసి జరుపుకోవడం ద్వారా సంతోషాన్ని పంచుకున్న సిద్ధార్థ కుటుంబానికి, ఈ మంచి కార్యానికి కేంద్రం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.కేంద్రం అధికారులు మాట్లాడుతూ – “ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయి. పిల్లల అవసరాలను గుర్తించి సహాయం అందించిన కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు” అని పేర్కొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చెయ్యండి సారు



నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 18 తెలంగాణ దినపత్రిక

వేతనాలను సగానికి తగ్గించడం పట్ల తమకు అన్యాయం జరిగింది అని మైనారిటీ గురుకుల ఔటసోర్సింగ్ ఉపాధ్యాయులు గురువారం నర్సాపూర్ మైనారిటీ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత మూడు నెలలుగా ఏజెన్సీ డబ్బులు వెయ్యడం లేదని, జీతాలు రాకా ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని దీనికి తోడు తెలంగాణ ప్రభుత్వం హఠత్తుగా జీతాలలో సగం కోత విదిస్తూ జీవో నెంబర్ 1437 తీసుకురావడం అన్యాయమని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఔటసోర్సింగ్ ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేసారు. మైనారిటీ గురుకులాలలో పనిచేస్తున్నటువంటి లెక్చరర్ల, ఉపాధ్యాయులు వేతనాలను ఉన్నఫలంగా సగానికి తగ్గించి జీవో 1437 విడుదల చేయడంపై అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులు నిరాశకు గురయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చెల్లించిన విధంగా వేతనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేను మీ వెంట ఉన్నానని మీరు నిరుత్సాహపడొద్దని, మీ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చర్చించి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమలో పాఠశాల, కళాశాల సిబ్బంది తమ విధులు బహిష్కరించి పాఠశాల ఎదుట ఫ్లాకార్డ్ లు పట్టుకొని తమ నిరసన వ్యక్తం చేసారు...

## ఆడపడుచుల కన్నీటి బాధ

-గుక్కెడు నీటి కోసం అష్టకష్టాలు పడుతున్నా మహిళలు



వాంకిడి, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం, ఖమాన పంచాయతీలో మహిళలు నీటి కోసం పోరాటం ఎంతో బాధాకరం. వర్షంలో, బూడిద నీటిలో కిలోమీటర్లు నడుస్తూ నీళ్లు తెచ్చే పరిస్థితి చూస్తే హృదయం కలిచి పోతోంది. మిషన్ భగీరథ ఉన్నా, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తలపై బిందెలు పెట్టుకొని ప్రయాణించే మహిళలు మన సమాజ స్థితిని ప్రశ్నిస్తున్నాయి మా విజ్ఞప్తిని వినే ప్రజా ప్రతినిధులు కాని,అధికారులు ఎవరైనా కాని ఎవరైనా ఉన్నారా? ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్యకు పరిష్కారం చూపాలి.

# రక్తదానం ప్రాణదానం మహాదానం

-యువత మోదీ స్ఫూర్తి తో దేశ అభివృద్ధి లో అభ్యున్నతి లో భాగస్వామ్యం కావాలి..

-తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు..

-సంవత్సరంలో రెండు సార్లు రాక్తదానం చేయడం ఆరోగ్యానికి మేలు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి..

-దేశం కోసం , దేశ ప్రజలకోసం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వికసిత భారత్ లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి మన ప్రధాని మోదీ గారు..

-మనం ఇచ్చే రక్తదానం వల్ల కొన్ని ప్రాణాలు కాపాడితే అదే మన ప్రధాని మోదీ గారికి ఇచ్చే గొప్ప గిఫ్ట్..బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక)





తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం పిలుపుమేరకు మరియు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి రెడ్డి, మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్, సేవా పక్షం కన్వీనర్స్, జిల్లా ప్రధాన కార్యదర్శి ,డివిజన్ అధ్యక్షులు,కంటెస్టెంట్ కార్పొరేటర్, మహిళా మోర్చా యువమోర్చా ,ఎస్టి మోర్చా నాయకులు , వివిధ కాలనీవాసులు పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, మాట్లాడుతూ సేవాపక్షంలో భాగంగా పెద్దఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నియోజకవర్గ నాయకులను అభినందించారు,మోదీ గారు గొప్ప నాయకులు మాత్రమే కాదు దేశ ప్రజలందరికీ ఒక మార్గదర్శి అని, దేశ ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు, తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు, ఈ సందర్భంగా రక్తదానం చేస్తున్న యువతను అభినందిస్తూ, యువత అన్ని రంగాల్లోనూ రాణించాలని, దేశానికి యువత వెన్నెముక లాంటి వారిని ,మోదీ గారి స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ,అభ్యున్నతిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని మోదీ గారి జన్మదినం సందర్భంగా ఇంత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా మంచి విషయం అని అన్నారు, రక్తదానం వల్ల మనం ఒక ప్రాణం కాపాడిన వాళ్ళమవుతాం అని అన్నారు, ఒక్క మనిషి మాత్రమే చేయగలిగిన సాయం రాక్తదానం అని , సంవత్సరం లో రెండు సార్లు రాక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు, నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచి విషయమని, మోదీ గారు దేశం కోసం ,దేశ ప్రజల అభ్యున్నతి నిరంతరం కృషి చేస్తున్న గొప్ప యోధుడని, దేశ అభివృద్ధి కోసం ,ప్రజల కోసం జీఎస్టీ , మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్ ,ఆయుష్మాన్ భారత్, ఆర్టికల్ 370 రద్దు, ల్యాండ్ టైటిలెంగ్ యాక్ట్, ఈ శ్రమ్, కిసాన్ సమ్మాన్ నిధి, ఇలా ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని, కరోనా వంటి కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచారన్నారు, ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదుల ఆటకట్టిస్తూ ఆడబిడ్డలకు అండగా నిలిచారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక భారంతో సతమతమవుతున్న పేద , మధ్య తరగతి ప్రజలకు జీఎస్టీ తగ్గింపు చేసి ఎంతో మేలు చేసారన్నారు, ఈరోజు మనం ఇచ్చే రక్తదానం వలన కొన్ని ప్రాణాలు కాపాడితే అదే ఆయనకు మనం ఇచ్చే గిఫ్ట్ అని అన్నారు, రక్తదానం మహాదానం ప్రాణదానమని,మనం చేయగలిగే గొప్ప దానం రక్తదానం మాత్రమేనని ,ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మన హార్ట్ ఆరోగ్యానికి , రక్త ప్రసరణకు చాలా మంచిదని, ఒక యూనిట్ రక్తంతో మూడు ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు..

## వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిలో వందేళ్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజా ప్రతినిధిగా తోడ్పడాలి

-నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్

-కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

-తిప్పాపూర్ నుంచి కోరుట్ల బస్ స్టాండ్ వరకు 200 మంది యువకులతో భారీ బైక్ ర్యాలీ

వేములవాడ, సెప్టెంబర్,18, తెలంగాణ పత్రిక.



వేములవాడ నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వందేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా ప్రతినిధిగా అభివృద్ధిలో తోడ్పడాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ ఆకాంక్షించారు. గురువారం ఆది శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో సుమారు 200 మంది యువకులతో కలిసి తిప్పాపూర్ బస్టాండ్ నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై తన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం న్యాత నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యున్నతమైనటువంటి పదవులను అధిరోహించి రాష్ట్రాన్ని శాశించే స్థాయికి ఆది శ్రీనివాస్ ఎదగాలని ఆయన కోరుకున్నారు.యూత్ కాంగ్రెస్ కు నియోజకవర్గంలో ఎల్లవేళలా సహకరిస్తూ అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జన్మదిన వేడుకలను అంబరాన్ని అంటేలా నిర్వహించిన న్యాత నవీన్ ను ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.భారీ బైక్ ర్యాలీ నిర్వహించి విజయవంతం చేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ నేతలకు న్యాత నవీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయండి

- సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,

సత్తుపల్లి, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)



జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ లను అమలు చేయాలని చేపట్టనున్న ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. గురువారం ఆమరణ నిరాహార దీక్ష సంబందించిన పోస్టర్లను సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆవిష్కరింప చేశారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో రెండు బిల్లును ప్రవేశపెట్టి గవర్నర్ కి పంపించామని అయినప్పటికీ గవర్నర్ స్పందించకపోవడం అటు భారతీయ జనతా పార్టీ బిల్లులను అడ్డుకునేటువంటి విధానం ప్రజాస్వామ్యంలో మంచిది కాదని బీసీలు 79 సంవత్సరాలుగా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారి న్యాయబద్ధమైన కోరికను తీర్చవలసిన బాధ్యత రాజకీయ పార్టీల మీద ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం సీనియర్ నాయకులు వినుకొండ కృష్ణ, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ మరీదు ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పద్మజ్యోతి, వెంకటేశ్వరరావు , కాంతారావు తదితరులు ఉన్నారు.

## వేములవాడ పట్టణంలో సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు

-వేడుకలకు హాజరైన పట్టణ సీఐ వీరప్రసాద్..

-ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు

వేములవాడ, సెప్టెంబర్,18, తెలంగాణ పత్రిక.

వృత్తి కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల కాస్పాండెంట్ మడ్డి స్వప్న అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఫ్రెషష్ డే పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడి పాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు హాజరై, విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, సమాజంలో మంచి వైపు ప్రయాణించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ మడ్డి స్వప్న, ప్రిన్సిపల్ శేఖర్ పట్టణ సీఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు ఉన్నారు.










# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి,ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి అర్బన్ పార్క్ లో చైన్ లింక్ ఫెన్సింగ్ ను, ఎకో ఫ్రెండ్లి సఫరీ వెకిల్ ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం అటవీ శాఖ మీటింగ్ హల్ ను అండ్ పొడియం ను ప్రారంభించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి మీటింగ్ లో పాల్గొని అటవీ శాఖ మీటింగ్ హల్ లో సత్తుపల్లి నియోజకవర్గం అన్ని శాఖ లా ప్రభుత్వ అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో




ఖమ్మం జిల్లా కలెక్టర్, సిపి, అనుదీప్ ఐ ఏ ఎస్, భీమా నాయక్ ఐ ఎఫ్ ఎస్, సిద్దార్థ విక్రమ్ సింగ్ ఐ ఎఫ్ ఎస్, మంజుల ఎస్ ఎఫ్ ఎస్, ఎసిపి, స్నేహలత, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్



చౌదరి, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, అన్ని శాఖలా ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీణవంక లో సాయంత్రం వరకు సాగిన 16 వ విడత సామాజిక తనిఖీ







-అధిక మొత్తంలో దుర్వినియోగం అయినట్లు అధికారుల నిర్ధారణ..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 18 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల పరిధిలోని 26 గ్రామాలకు సంబంధించిన ఉపాధి హామీ పనులపై, గురువారం 16వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సామాజిక తనిఖీలలో గ్రామ గ్రామాన చేపట్టిన అభివృద్ధి పనులు, పనులకు సంబంధించిన ఎం బి రికార్డులు, మాస్టర్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, గ్రామస్థాయిలో ఉండే ఫీల్డ్ అసిస్టెంట్లను, పర్యవేక్షణ టీఏల సమక్షంలో వర్క్ ఐడీలను పూర్తిగా గమనిస్తూ, నోట్ కెమెరా తీసిన ఫోటోలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, గ్రామాల వారీగా రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులు ఒకరి పేరు పై మరొకరు చేయవద్దని, ఫేస్ రికగ్నేషన్ ఫోటో అప్లోడ్ చేయాలని, ఇక ముందు అలాంటివి ఎవ్వరు చేసిన సహించేది లేదని, అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సామాజిక తనిఖీలు చాలా తప్పులు దొరినట్లు ఆధారాలు ఉన్నాయని, క్షేత్రస్థాయిలో తిరిగిన సీఆర్పీలు, ఏ ఆర్ పి అధికారులు తెలిపారు. 16వ విడత సామాజిక తనిఖీలో రికవరీ అధిక మొత్తంలో ఉండేటట్లు అంచనాలు కనబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎంపీడీవో శ్రీధర్, ఎస్ఆర్పి అనిల్ కుమార్, ఏపీవో గట్టు స్వామి, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్స్, గ్రామాలకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు, సీఆర్పీలు, ఏఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సేవాపక్షం కార్యక్రమంలో స్వచ్ఛభారత్ నిర్వహణ

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబరు 18.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బొల్ల సుదర్శన్ సారధ్యంలో భారతీయ జనతా పార్టీ “”సేవా పక్షం”””’కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సంగెం , వర్కట్ పల్లి గ్రామానికి చెందిన శక్తి కేంద్రం పరిధిలో స్వచ్ఛభారత్ మండల కన్వీనర్ మంద నరసింహ, సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష ఆధ్వర్యంలో వర్కట్ పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి గారు హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శుభ్రంగా ఉండాలని, అందుకు అనుగుణంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించడం జరిగిందని



తెలియజేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్నటువంటి పేషెంట్లకు సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని, బూత్ అధ్యక్షులు మండలోజు రాజేశ్వర చారి గారు ప్రభుత్వ పాఠశాలలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ, ఆస్పత్రి సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా గోకారం గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ గారు విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిజెపి



వలిగొండ మాజీ అధ్యక్షులు నాగేల్లి సుధాకర్ గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మందుల నాగరాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు పోల్ నాగయ్య, నాగేల్లి సాగర్ గౌడ్, గంగాపురం భాస్కర్, గంగాపురం శ్రీనివాస్, పబ్బు రమేష్, ఏరువ కృష్ణ, సైదుల్ రెడ్డి, శశి కుమార్, నాగేల్లి సందీప్ గౌడ్, నారీ లింగస్వామి, మహేష్, చెరుక దానయ్య, గొలనుకొండ అశోక్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు దుష్ప్రచారం విడనాడాలి

-పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్

ఆత్మకూర్ సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆత్మకూర్ పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని అప్పుల పాలు చేశారని వారిని ప్రజలు తరిమి కొట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే పై అసత్య ప్రకటనలు మానుకోవాలని రాష్ట్రంలో యూరియా కొరతను సృష్టించింది కేంద్ర ప్రభుత్వం బిజెపి అయితే ,కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేయడం



సరికాదన్నారు ,బిజెపి బిఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నారని ,ప్రజా ప్రభుత్వంలో వారికి ప్రజలు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలిపారు యూరియా కొరత విషయంలో బిజెపి ఎంపీ బహిరంగంగా చెబుతుంటే కావాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బధనం చేయడం సరికాదన్నారు బిజెపి బిఆర్ఎస్ నాయకుల డ్రమాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని , మా ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ నిలదీస్తామని తెలిపారు పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు నాయకులు పరకాల రేవూరి ప్రకాష్ రెడ్డి పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది వారి విజ్ఞతకే వదిలిస్తున్నామని రాబోయే స్థానిక ఎలక్షన్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అన్ని గ్రామ పంచాయతీలో సర్పంచి, ఎంపీటీసీ ,జెడ్పిటిసి ఎంపీపీలు ,జిల్లా పరిషత్ చైర్మన్ ల,ను కైవాసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని ఆయన తెలిపారు.

# పోతశెట్టిపల్లి పాఠశాలలో ప్రత్యేక శిబిరం

కొల్చారం/తెలంగాణ పత్రిక)

మండలం పరిధిలోని పోతంశెట్టి పల్లి పాఠశాలలో బుధవారం నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ కె హుస్సేన్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ అడిషనల్ ఎస్పీ మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వల్ల కలిగే కార్యక్రమాలను ఆయన వివరించారు. జాతీయ భవం, క్రమశిక్షణ, శ్రమ పట్ల అవగాహన, కలుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థి దశలో నుండి ఎన్ఎస్ఎస్ వాలంటరీ ప్రయోగాన్ని , సమాజ సేవ కోసం అవగాహన , కలుగుతుందన్నారు. ఎన్ ఎస్ ఎస్ వల్ల జరిగే కార్యక్రమాలను



విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె వెంకటేశ్వర్లు ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరంలో విద్యార్థులకు కావలసిన ప్రయోగాలను. చెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, రాజేష్, దుర్గాప్రసాద్, కారోబార్ దుర్గయ్య , గ్రామ పెద్దలు, పాల్గొన్నారు. వారికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, కే నాగేందర్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆత్మకూరు : సెప్టెంబర్ 18, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ సముద్రాల సురేష్ తల్లి సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ జిల్లా నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి గురువారం సందర్శించి మృతి చెందిన సుగుణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ జర్నలిస్ట్ లు సముద్రాల విజేందర్,కందకట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎంపీడీవోగా పొదిళ్ల శ్రీనివాస్ నియామకం

మంగపేట సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)

మంగపేట ఇన్చార్జి ఎంపీడీవోగా పొదిళ్ల శ్రీనివాస్ గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మంగపేట ఎంపీడీవోగా ఉన్న బి.బద్రు నాయక్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ( డీఆర్డీఏ ) కు అటాచ్ చేస్తూ అదే విధంగా



మంగపేట ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న పొదిళ్ల శ్రీనివాస్ కు మంగపేట ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ నెల 16న జడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో గురువారం పొదిళ్ల శ్రీనివాస్ మంగపేట ఇన్చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన పొదిళ్ల శ్రీనివాస్ కు ఎంపీడీవో ఆఫీస్ ఉద్యోగులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొదిళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, మండల ప్రజల సహకారంతో తన పరిధిలో ఉన్నంత వరకు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

# జీఎస్టీ ని ఎత్తివేయాలి

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

కేంద్ర ప్రభుత్వం చేనేత నూలు, వస్త్రంపై 18%పెంచిన జీఎస్టీ ని ఎత్తివేయాలని కోరుతూ జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఏ శ్రీనివాసరావుకు గుండాల చేనేత సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత పై 5% ఉన్న జీఎస్టీ ని ఎత్తివేస్తారు అనుకుంటే 18% పెంచడానికి నిరసిస్తూ చేనేత వస్త్రాలపై పూర్తిగా జీఎస్టీ ని ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంఘం దుడక ఉప్పలయ్య, పాషికంటి లక్ష్మీ నర్సయ్య, పసునూరి యాదగిరి, బొల్లం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు శంకుస్థాపనలో హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ సింహపురి కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను



ఎదుర్కొంటున్నారు. కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు కొలను హన్మంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్. ఎమ్, సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, వీరబాబు, ఆది రెడ్డి, నారాయణరెడ్డి, వాసు, ఆంజనేయ వర్మ, శ్రీనివాస్, రఫాత్, ప్రశాంత్ రెడ్డి, సందీప్, మహేష్, కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, బాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు, రామ్‌కుమార్, సత్యనారాయణ రావు, శ్రీనివాస్, అఖిల్, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ శరన్నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 18

జగిత్యాల పట్టణం ధర్మపురి రోడ్డులో గల నల్ల పోచమ్మ తల్లి దేవాలయ ఆవరణలో నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి ఆలయంలో తొమ్మిది రోజులు ఉత్సవాలు



జరుగుతాయి. ఇట్టి నవరాత్రుల్లో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా నవరాత్రుల కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గైని శ్రావణ్, సంద రాజశేఖర్ వేముల వంశీ, చింత రాజేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## వరంగల్ లో ప్రతిష్టాత్మకంగా జరిగినటువంటి ఇండియాక్రీడా బాక్సింగ్ పోటీల్లో గెలిచిన ఆరు పథకాలు కైవసం చేసుకున్న బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్ 18

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వరంగల్లో జరిగిన బాక్సింగ్ పోటీల్లో మహిళా విద్యార్థులు ఆరుగురు విజయ దంక మోగించారు రెండు బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు బి మాయావతి ఒమేజ బేగం. సిల్వర్ పథకాలు సాధించిన విద్యార్థులు. షేక్ షాహిన్ సయ్యద్ అస్యా బేగం. బ్రంచ్ పథకాలు సాధించిన విద్యార్థులు. బిందు. సుప్రీత ఉత్తమ ప్రతిభ కనబరిచి న పథకాల పంటను పండించిన విద్యార్థులను బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ ఎస్. సురేష్ ప్రిన్సిపల్. ఉప ప్రధానాచార్యులు పీవీసీ సత్య వరప్రసాద్. కళాశాల చరిత్ర అధ్యాపకులు డీకే రాజు. హిందీ అధ్యాపకులు డాక్టర్. ఏ బాబురావు కోచ్ శ్రీనివాస్ అధ్యాపకులు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బృందం విద్యార్థులు చదువుతోపాటు బాక్సింగ్ పోటీల్లో బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరును చరిత్రలో ఉండేలా తమ ప్రతిభను చూపినందుకు విద్యార్థులకు అధ్యాపక బృందం వారు అభినందించారు

## జన్మదినం సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, సెప్టెంబర్,18, తెలంగాణ పత్రిక.

వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి జన్మదినం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనను పూల మాల వేసి అర్చకులు స్వస్తి వాచనంతో ఘనంగా స్వాగతించారు. ఆది శ్రీనివాస్ ముందుగా బాల రాజేశ్వరుడు, కాల భైరవుడు, పరివార దేవతల దర్శనం చేసుకుని, అనంతరం మహా మండపంలో కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి రాజరాజేశ్వర స్వామివారి వద్ద బిల్వ పూజ, అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అద్దాల మండపంలో ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు మరియు అర్చక సిబ్బంది వారికి వేదోక్త ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈవో) ఎల్. రమాదేవి శ్రీ ఆది శ్రీనివాస్ కి శేషవస్త్రం సమర్పించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ ఆది శ్రీనివాస్ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆలయ కార్యనిర్వహణాధికారి ,కి ఉద్యోగులకు, అర్చకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి తమ నిబద్ధతను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఎ

## ఘనంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు




వేములవాడ, సెప్టెంబర్,18, తెలంగాణ పత్రిక.

రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిగాయి.వేములవాడ పట్టణంలో తెలంగాణ చౌక్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు.. 58 కిలోల కేక్ కట్ చేసిన విప్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్ పాల్గొని 58వ జన్మదిన పునస్కరించుకొని 58 కిలోల కేక్ ను ప్రభుత్వ కట్ చేశారు.. అనంతరం గజమాలతో ప్రభుత్వ వైపును ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

## 49వ ఆవిర్భావ దినోత్సవమును విజయవంతం చేద్దాం

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి మండల ప్రతినిధి, బుర్ర సుధీర్ కుమార్ సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)

ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కరపత్ర ఆవిష్కరణలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలతో పాటుగా ప్రపంచ దేశాలకు పరిచయం చేసే జ్ఞానాన్ని అంబేద్కర్ ఆలోచన విధానం సంఘం పునాదిగా చేసుకుంటూ వారి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండేటట్లుగా ఇంత గొప్పతనం కలిగిన అంబేద్కర్ భావజాలం ప్రజలకు అందించడం జరుగుతుంది. దళిత రత్న, ప్రజారత్న కే.శే.బొమ్మల కట్టయ్య 1977 సంవత్సరంలో సెప్టెంబర్ మాసంలో 21 తేదీన ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలు ,మండల కమిటీలను బలోపేతం చేస్తూ రాబోయే రోజుల్లో ఇంకా కమిటీలను బలోపేతం చేయాలని సంఘ సభ్యులకు విజ్ఞప్తి చేస్తు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందపరిచిన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది, అంబేద్కర్ ఆలోచన విధానం పై అవగాహన సదస్సులు చైతన్య



కార్యక్రమాలు కార్యకర్తలను చైతన్య పరచడంలో ముందు వరుసలో ఉంటూ 1983 కదిరి కుప్పం, చుండూరు, కారంచేడు, వేంపల్లి అనేక కులహంకార దాడులు, దళితులపైన దౌర్జన్యాలు, అక్రమాలు ,మర్డర్లు మానభంగాలు ,కుల బహిష్కరణ ,కుల హత్యలు అనేకం ఆనాటి నుండి నేటి వరకు జరుగుతూనే ఉన్నాయి అంతేకాకుండా మహిళల పైన అత్యాచారాలు, హత్యలు అంబేద్కర్ విగ్రహాల పైన దాడులు, అంబేద్కర్ విగ్రహాన్ని భారత దేశ రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అంబేద్కర్ను అవమానపరుస్తూ, అంబేద్కర్ విగ్రహాలను కూలదోయడం, అంబేద్కర్ పైన అవహేళనగా మాట్లాడడం జరుగుతుంది కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మహనీయుల ఆశయాలను కొనసాగించే విధంగా ఆలోచన విధానంతో ప్రయాణం చేయాలని కోరుతూ ఈ నెల ఆదివారం 21 తారీకు హనుమకొండ అంబేద్కర్ భవన్లో జరిగే ర్యాలీలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరు ఈ సభకు కవులు ,కళాకారులు, మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళా సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, నాయకులు ,పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను పోరాటం చేసే బహుజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వరకు నిర్వహించబడే ర్యాలీలో పాల్గొని సభను విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై మహనీయుల ఆశయాలను కొనసాగించే విధంగా కలిసికట్టుగా పోరాటం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, సమ్మక్క సారలమ్మ మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్లూరి ప్రేమ్ రాజ్, కామెర లక్ష్మణ్ బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు, సాతూరి చంద్రమౌళి, టి ఎమ్ ఆర్ పి ఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి, కొమ్ముల రవి, మ్యాక స్వామి,వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మోగనున్న సింగరేణి సమ్మె సైరన్

-నల్లసూర్యులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
-సింగరేణికి ఈసారి వాస్తవ లాభమెంత?
-అందులో కార్మికుల వాటా ఎంత.!
-ప్రకటన కోసం ఎదురుచూస్తున్న కార్మికులు
-35 శాతం డిమాండ్ చేస్తున్న కార్మిక సంఘాలు
- లాభాల వాటా ప్రకటించకపోతే కలిసి వచ్చే సంఘాల తో సమ్మెకు సిద్ధమంటున్న గుర్తింపు సంఘం
-సెప్టెంబర్ 19 న 11 ఏరియాలో జి యం లకు మెమోరాండం ధర్నా కార్యక్రమం
-వాస్తవ లాభాల ఎన్ని అని సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్న కార్మికులు
-లాభాల వాటా ప్రకటించిక పోతే సమ్మె కు సైరన్ మోగించునున్న నల్ల సూర్యులు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 18 ( తెలంగాణ పత్రిక )

సింగరేణి సంస్థ 2024–25 సంవత్సరానికి గాను లాభాల లెక్కలు ఎప్పుడు తేలుతాయంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరం పూర్తయి నాలుగు నెలలు కావస్తున్నా.. ఇప్పటి వరకు ప్రకటన వెల్లడించలేదు. నిబంధనల ప్రకారం ఆర్థిక సంవత్సరం ముగియగానే లాభాలను ప్రకటించాలి. యేటా ఆలస్యం చేస్తుండడంతో కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. లాభాలు ఎప్పుడు ప్రకటిస్తారు. మా వాటా ఎప్పుడు తేలుస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాట్లక 16 శాతం ఉన్న కార్మికుల లాభాల వాటాను కేసీఆర్ 32 శాతం వరకు పెంచారు.ఈసారి లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 2023–24 లో సింగరేణి సంస్థ 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని టార్గెట్గా పెట్టుకుని, 69.1 శాతం లక్ష్యం సాధించింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో బొగ్గుకు డిమాండ్ పెరగడంతోపాటు, బొగ్గు రవాణా గతంతో పోలిస్తే అధికంగా జరిగింది. దీంతో లాభాలు గతేడాదికంటే ఎక్కువ వచ్చే అవకాశాలున్నాయని కార్మికులు భావిస్తున్నారు. సంస్థకు లాభాలు పెరిగిన నేపథ్యంలో కార్మికులకు ఇచ్చే లాభాల వాటా కూడా పెంచాలని పట్టుబడుతున్నారు.యేటా ఉగాదికి సింగరేణి సంస్థ చైర్మన్ లాభాలపై ప్రకటన చేయడం ఒక ఆనవాయితీ. ఈ ఏడాది సంస్థ పెట్టుకున్న టార్గెట్, చేరుకున్న లక్ష్యం, వచ్చిన లాభం ఎంత అన్నది ప్రకటించి, లాభాల్లో కార్మికుల వాటాను త్వరలో వెల్లిసామంటూ చెప్పేవారు. కానీ ఈ ఏడాది అలాంటి ప్రకటన ఏం రాలేదని సింగరేణి కార్మికులు అంటున్నారు. కోలిండియా వ్యాప్తంగా ప్రతి సంస్థ మూడు నెలలకు ఒకసారి ఆర్థిక లావాదేవీలపై ప్రకటన చేయాలి. ఆర్థిక సంవత్సరం ముగిసిన వెంటనే కోల్ ఇండియా లాభాల వివరాలను వెల్లడించింది. సింగరేణి సంస్థ మాత్రం ఇప్పటి వరకు వివరాలు ఇవ్వలేదు.గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ కూడా 35శాతం వాటాను కోరుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయం మేరకు సింగరేణి యాజమాన్యం ఈ వాటాను నిర్ధారించి వంపిణీ చేస్తుంది. 2024–25ఆర్థిక సంవత్సరం కూడా సింగరేణి సంస్థకు సుమారు రూ.3వేల కోట్ల లాభాలు వచ్చే అవకాశం ఉన్నట్టు సింగరేణి ఫైనాన్స్ వర్గాలు అనధికారికంగా చెబుతున్నాయి. ఈ లాభాలపై 35శాతం కార్మికులకు ప్రభుత్వం వాటా ప్రకటిస్తే రూ.900కోట్లకు పైబడి కార్మికులకు లాభాల వాటా వచ్చే అవకాశం ఉంది. అయితే గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ 72మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 69.01మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసింది. ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం సంస్థ లాభాలను ఎంత ప్రకటిస్తుంది, అసలు నికర లాభాలు ఎంత, దానిపై రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఎంత శాతం వాటాను లాభాల బోనస్గా చెల్లిస్తుందనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే సింగరేణి సంస్థ గతంలో లాగా లాభాలు ప్రకటించి చెల్లించే ఆర్థిక వెసలుబాటులో లేదు. మోయలేనంత బకాయిల భారం, భారీగా పెట్టుకున్న ప్రణాళికలు, అందుకు సంబంధించిన వ్యయం, కొత్త ప్రాజెక్టులు ఇలా అనేక ఆర్థిక నిర్వహణ సంక్షోభాలను సంస్థ ఎదుర్కొంటున్నది.

పేరుకుపోయిన బకాయిలు

సింగరేణి నుంచి బొగ్గు కొనుగోలు చేస్తున్న తెలంగాణ జెన్కో, సింగరేణి నుంచి కరెంటు కొనుగోలు చేస్తున్న ట్రాన్స్కో రూ.40వేల కోట్ల బకాయిలు సింగరేణికి చెల్లించాల్సి ఉంది. ఈ బకాయిలు సింగరేణికి భారంగా మారాయి. ఎన్టీపీసీతో పాటు కర్ణాటక, తమిళనాడు, గుజరాత్ తదితర రాష్ట్రాలకు అమ్మిన బొగ్గు ద్వారా వచ్చిన డబ్బులు మినహా సింగరేణి దగ్గర ఆర్థిక నిల్వలు లేకపోవడం కూడా లాభాల వాటా చెల్లింపుపై ఒత్తిడి పెంచనున్నది. గతంలో సింగరేణి సంస్థకు వేల కోట్ల రూపాయల బాండ్లు ఉండేవి. వాటిపై ప్రతి సంవత్సరం రూ.400 నుంచి రూ.600కోట్ల వడ్డీ వచ్చేది. క్రమంగా సింగరేణి బాండ్లు మొత్తం కరిగిపోయాయి. దీంతో వడ్డీ ప్రయోజనాలు కూడా సింగరేణికి లేకుండా పోయాయి. దీంతోపాటు యేటా రూ.1500 నుంచి రూ.2000కోట్లు బ్యాక్ ఫిల్లింగ్ కోసం సంస్థ లాభాల ప్రకటన కంటే ముందే పక్కనపెట్టేది. అందు కోసం కేటాయించిన ఆ డబ్బులు కూడా క్రమంగా కరిగిపోయాయి. ఇప్పుడు సింగరేణి సంస్థ కార్మికులకు లాభాల వాటా వందల కోట్లు చెల్లించాలంటే ప్రభుత్వ సంస్థలైన జెన్కో, ట్రాన్స్కోల నుంచి ఎంతో కొంత బకాయిల వసూలు జరుగాల్సి ఉంది. సింగరేణి గనుల్లో నిత్యం చెమటోడ్చి నల్లబంగారాన్ని వెలికి తీస్తున్న కార్మికులు సంస్థ లాభాల్లో వాటా కోసం ఎదురుచూస్తున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడిచినా ఇప్పటివరకు యాజమాన్యం తమ లాభాల వివరాల ను, శ్రామికుల వాటాను ప్రకటించకపోవడంతో బొగ్గుగని కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోల్ ఇండియా పరిధిలోని సంస్థలన్నీ తమ కార్మికులకు సకాలంలో లాభాల వాటా పంచుతుంటే.. సింగరేణిలో మాత్రం ఏటా ఆలస్యమవుతున్నదని మండిపడుతున్నారు

సింగరేణి గుర్తింపు సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ

సింగరేణిలో కుట్ర పూరితంగానే 2024%-%-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలు, వాటాను ప్రకటించడంలో యాజమాన్యం జాప్యం చేస్తోందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. ఈ నెల 12న హైదరాబాద్ లోని సింగరేణి భవన్లో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్లో లాభాలను ప్రకటించాలని, 35 శాతం వాటా త్వరగా చెల్లించాలని, గత సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్ల అమలు కోసం సర్క్యులర్లు జారీ చేయాలని అడిగితే దాటవేశారన్నారు. దీంతో ఆ మీటింగ్ ను బహిష్కరించామని ఆగస్టు 24 సింగరేణి లో బోర్డు ఆఫ్ డైరెక్టర్ మీటింగ్ జరిగినప్పుడు కంపెనీ కి కరెంటు గాని బొగ్గు లేదా ఇతర వడ్డీలా రూపంగా గాని వచ్చిన లాభాలు పోను నికర లాభం ఎంత ఉందో వచ్చిందో ఇంతవరకు యాజమాన్యం తెలుపలేదని 146 కోట్ల 75 లక్షల రూపాయలు ఈ రాష్ట్రం లో ఉన్న 33 జిల్లా లోని స్కూల్ కి పంపిణీ చేసారని వాటి పై కూడా గుర్తింపు సంఘం కి సమాచారం లేదన్నారు.యాజమాన్యం మొండివైఖరి, కాలయాపన చేయడం వల్ల కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, దీనిపై ఈ నెల 19న జనరల్ మేనేజర్ మెమోరాండం సమర్పించి కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని లాభాల ప్రకటించకపోతే కలిసి వచ్చే కార్మిక సంఘాలతో సమ్మె తప్ప మరో మార్గం లేదని ఏకాభిప్రాయానికి వచ్చారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## బోధన్ మున్సిపల్ కార్మికుల పలు డిమాండ్లను అంగీకరించిన మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ

- పి.ఆర్.సి వేతన బకాయిలు రూ. 50 లక్షలు చెల్లించుటకు అంగీకారం.
- చనిపోయిన/ రిటైర్మెంట్ అయినటువంటి వారి స్థానంలో పనిచేస్తున్న 9 మంది కార్మికుల వేతన బకాయిల చెల్లింపుకు అంగీకారం.
-దసరా పండుగకు ఒక నెల వేతనం చెల్లించుటకు అంగీకారం.
-చనిపోయిన/ రిటైర్మెంట్ అయినా కార్మికులకు రావలసిన పిఎఫ్, పెన్షన్ మరియు ఇతర బెనిఫిట్స్ కొరకు క్లేమ్ ఫారాలను వెంటనే నింపి ఇచ్చుటకు ఆదేశించారు.
-దసరా పండుగ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రావలసిన పిఆర్సి బకాయిలను విడుదల చేసి, ఇతర సమస్యల పరిష్కారానికి అంగీకరించిన బోధన్ మున్సిపల్ -కమిషనర్ జాదవ్ కృష్ణ గారికి తెలంగాణ ప్రగతి శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ TUCI తరపున అభినందనలు తెలపడం జరిగింది.
-కార్మికుల వేతన బకాయిలను ఇచ్చుటకు అంగీకరించిన బోధన్ మున్సిపల్ కమిషనర్.

తెలంగాణ దినపత్రిక: సెప్టెంబర్ 18.

బోధన పట్టణంలోని గురువారం నాడు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ





) ఆధ్వర్యంలో బోధన్ మున్సిపల్ కార్యాలయం లో కమిషనర్ జాదవ్ కృష్ణ గారిని కలిసి బోధన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు/ ఔట్సోర్సింగ్ కార్మికులకు రావలసిన పి ఆర్ సి వేతన బకాయిల గురించి, చనిపోయిన కార్మికుల స్థానంలో పనిచేస్తున్న కార్మికులకు రావలసిన వేతనాల గురించి, చనిపోయిన మరియు రిటైర్మెంట్ అయినటువంటి కార్మికులకు రావలసిన పీ.ఎఫ్, పెన్షన్, ఇతర బెనిఫిట్స్ కొరకు అప్లికేషన్ ఫారాలను నింపి ఇవ్వడం గురించి, పీఎఫ్, ఈఎస్ఐ లను రెగ్యులర్ కార్మికుల ఎకౌంట్లో జమ చేయుట గురించి, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులను నియమించుట తదితర సమస్యల పరిష్కారం కోసం చర్చించడం జరిగింది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు రావలసిన పిఆర్సి వేతన బకాయిలు వాటికి చెల్లించాల్సినటువంటి పీఎఫ్, ఈఎస్ఐ లకు గాను 50 లక్షల రూపాయలను రిలీజ్ చేస్తున్నామని చెప్పారు, అదేవిధంగా దసరా పండుగకు ఒక నెల కార్మికుల వేతనాలను కూడా ఇవ్వటానికి అంగీకరించారు. చనిపోయి మరియు రిటైర్మెంట్ అయినటువంటి కార్మికుల స్థానంలో పనిచేస్తున్నటువంటి వారి వారసులైనటువంటి తొమ్మిది మంది కార్మికుల వేతనాలను కూడా చెల్లిస్తున్నట్లు తెలిపారు. చనిపోయిన కార్మికుల పీఎఫ్, పెన్షన్, ఇన్సూరెన్స్ లకు సంబంధించిన అప్లికేషన్ ఫారాలను వెంటనే నింపి ఇవ్వాలని ఆదేశించారు. చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులను నియమించుటకు గాను డీఎంవో ఆఫీసుకు రాశి పంపామని పై నుండి ఆదేశాలు రాగానే పనులలోకి తీసుకుంటా మనితెలిపారు. ఇట్టి చర్చలలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( టియుసిఐ ) రాష్ట్ర నాయకులు బి. మల్లేష్, బోధన్ పట్టణ నాయకులు బి.నాగేశ్వర్, మున్సిపల్ జవాన్ బి. రాజు, కే. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత ఆడిట్ నిర్వహణ ఏటి ఆర్ యాక్షన్ టేకెన్ రిపోర్ట్ పైన సీసీలకు అకౌంటులకు వివోఏలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

-ఈ ఆర్థిక సంవత్సరానికి అంతర్గత ఆడిట్ నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి.
-ఉట్నూర్ ఏపీఎం రాథోడ్ రామారావు.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 18 :-

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండల వెలుగు తల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం శ్యాంపూర్ మహిళా శక్తి సమాఖ్య ఉట్నూర్ మండలం మహిళా సమాఖ్య పరిధిలో పనిచేస్తున్న అకౌంట్లకు సీసీలకు వివోఏలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉట్నూర్ వెలుగు తల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అంతర్గత ఆడిట్ పుస్తకాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పై రెండు మండల మహిళా సమాఖ్యల ఏపీఎం రాథోడ్ రామారావు మాట్లాడుతూ. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి అంతర్గత ఆడిట్ నిర్వహణ పుస్తకాలలో జరిగే లావాదేవీలు పకడిబందీగా నిర్వహించాలని అకౌంటెంట్లను సీసీలను కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో





ట్రేనర్ ఆఫ్ ట్రేనర్స్ గా ఇచ్చోడ క్లస్టర్ ఆడిటర్ అద్యాల గంగాధర్ ఉట్నూర్ క్లస్టర్ సీబీవో ఆడిటర్ గొల్లపల్లి రాజేందర్. ఆదిలాబాద్ క్లస్టర్ సీబీఓ ఆడిటర్ నాలం శ్రీనివాస్ టిఓటిగా వ్య వరించారు. ఈ సందర్భంగా గ్రామ సంఘాలలో స్వయం సహాయక సంఘాలలో ఉండవలసిన పుస్తకాల రకాలైన రషీద్ పుస్తకము. వోచర్. నగదు పుస్తకము. డి సి బి పుస్తకం చెక్ బుక్ రిజిస్టర్. జనరల్ లేడిజర్. లోన్ లేడిజర్. ప్రామిస్ నోటరీ. పొదుపు లేజర్. షేర్ క్యాపిటల్. ఇతర పుస్తకాల రాయవలసిన పద్ధతులను లావాదేవీలను వడ్డీ శాతాలను ఏ విధంగా నిర్వహించాలి అంతర్గత ఆడిట్ పుస్తక నిర్వహణ ఏ విధంగా నిర్వహించాలి తీసుకోవలసినటువంటి జాగ్రత్తలను సీసీలకు అకౌంటెంట్లకు వివో వి లకు స్పష్టంగా బోర్డు పై రాస్తూ వివరించారు. ఈ అంతర్గత లావాదేవీల కార్యక్రమంలో శ్యాంపూర్ మండల ఉట్నూర్ మండలాల ఏపీఎం రామారావు అకౌంటెంట్లు జ్యోతిరామ్ విక్రమ్ సీసీలు నరసయ్య సంతోష్ రాజరత్నం పద్మారావు సంతోష్ లక్ష్మణ్ సత్యశీల జాదవ్ దశరథ్ రాజేశ్వర్ ఆత్రం నాందేవ్ రెండు మండల సమాఖ్యల వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం





-వెదురు చెట్లకు పూజలు నిర్వహించిన ఆ సంఘం
-అధ్యక్ష, కార్యదర్శులు, కొండ్రు అంజన్ రావు, పెద్ది నా కృష్ణ.

మణుగూరు సెప్టెంబర్ 18, తెలంగాణ పత్రిక.

మణుగూరు మేదరి బజారుకు చెందిన మేదరి కుల సంచార జాతి సామాజిక వర్గ కార్మికులు గురువారం మణుగూరు మండల మేదర కుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అంజన్ రావు, పెద్ది నాగ కృష్ణ , ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెదురు సంఘం కార్మికులు మొదటగా వెదురు చెట్లకు పూజలు నిర్వహించి వేడుకలు జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు అంజన్ రావు పెద్ది నాగ కృష్ణ మాట్లాడుతూ, సంవత్సరానికి ఒకసారి వచ్చే ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు స్థానికంగా ఉన్న 100 మంది కుటుంబాల సభ్యుల మంతా ఒక చోటచేరి ఆనందంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే చేతివృత్తులలో భాగంగా వెదురు తో తయారుచేసే వివిధ పరికరాలు అంగట్లో అమ్ముకొని జీవనం కొనసాగించే కార్మికులు ఉమ్మడి రెండు రాష్ట్రాలలో ఇప్పటికీ 70% ఉన్నారని అన్నారు. వెదురు బొంగులతో గంపలు చాటలు, తడికలు, నిచ్చెనలు ఇలా ఎన్నెన్నో పరికరాలు తయారు చేస్తూ ఉన్నారని అన్నారు. రెక్కడితే కాని డొ క్కాడని కుటుంబాలు చాలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మేదరి కుల సంచార జాతుల కుటుంబాలకు, ప్రభుత్వం సబ్సిడీతో చేతి వృత్తి పనులు నిర్వహించడం కోసం, పనిముట్లు, అలాగే సబ్సిడీ లోన్లు మంజూరు చేసి మేదరి సంచార జాతి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను కోరుతున్నారు .కార్యక్రమంలో మేదరి కుల సంఘం,కోశాధికారి కనికరపు వెంకటకృష్ణ, రెడ్డి నరసింహారావు, మేదరి కుల సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నిన్న (బుధవారం) నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు 1000 డ్రైవర్లు, 743 శ్రామిక్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నది. అక్టోబర్ 8న ఉదయం 8గంటల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్టు వెల్లడించింది. అదేనెల 28 దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించినట్టు తెలిపింది. వివరాలకు www.tgprb.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

## నేడు కాజిపేట వరకే భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ కాజీపేట వరకే

తెలంగాణ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18



భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ గురువారం కాజీపేట మరకే నడుస్తుందని రైల్వే అధికారులు తెలిపారు శు క్రవారం బయలుదేరుతుంది కాజీపేట సిర్పూర్ కాగజ్ నగర్ మధ్య ఈ రైలు సేవలు ఒక రోజ తాత్కాలికంగా రద్దది ఈ మార్గంలో ప్రయాణించే కరీంనగర్ పెద్దపెల్లి మంచిరార్యాల ఆసిఫాబాద్ జిల్లా ప్రయాణికులకు మార్గాలు ప్రయత్నాలు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేసుకోవాలిని సూచించినారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం



నార్సింగి సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం “స్వస్త్ నారి సషక్త్ పరివార్ అభియాన్” కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు నిర్వహించిన కంటి సమస్యల ప్రత్యేక క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రేఖ ఆధ్వర్యంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ కుమార్ కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమున్న వారికి మందులను ఉచితంగా పంపిణీ చేసి శస్త్ర చికిత్స అవసరమున్న వారికి పెద్ద ఆసుపత్రులకు వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ రేఖ మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళల కోసం “స్వస్త్ నారి సషక్త్ పరివార్ అభియాన్” ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. 19 శుక్రవారం చర్మ వ్యాధి నిపుణులు 23 శనివారం స్త్రీల సంభందిత వ్యాధుల నిపుణులు, 25 గురువారం చిన్న పిల్లల నిపుణులు, 27 శనివారం మానసిక వైద్య నిపుణులు,29 సోమవారం చెవి ముక్కు గొంతు (ఈ.ఎన్.టి) నిపుణులు, 1 అక్టోబర్ దంత వైద్య నిపుణులు చేత క్యాంప్ నిర్వహించనున్నారని వివరించారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డా.వీర్ కుమార్,పీ.హెచ్.సీ వైద్యులు డా.రవి కుమార్,డా. వైశాలి,డా.సాయి కిరణ్,పీ.హెచ్.ఎన్ రేణుక,హెచ్.ఈ.ఓ శ్రీనివాస్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన..? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా...?

-ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి
-భూక్య జంపన్న

ములుగు, సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక)



ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం వహిస్తోందని బి ఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. సందర్భంగా భూక్య జంపన్నమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. “అత్యవసర శస్త్రచికిత్సలు వాయిదా పడుతున్నాయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులు డబ్బుల కోసం తల్లడిల్లుతున్నారు. ఇది ప్రజా పాలన? లేక ప్రజల ప్రాణాలతో ఆటలాడటమా?” అని జంపన్న మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం తెలంగాణ పేదలకు ఆపన్నహస్తమని, దాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సాంకేతిక కారణాలు, బకాయిల పేరుతో నిరపరాధుల ప్రాణాలు బలిగాకూడదని జంపన్న హెచ్చరించారు. “ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి అన్ని ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు” అని జంపన్న హెచ్చరించారు.

## “మట్టి పోశారు,,, రోడ్డుని మూసేశారు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18:**

గాజులరామారం డివిజన్ రావినారాయణ రెడ్డి నగర్ నుండి గాలి పోచమ్మ బస్తీ వరకు వెళ్లే ప్రధాన రోడ్డు ప్రజలను అసహనానికి గురిచేస్తోంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం మరోసారి బహిర్గతమైంది. డ్రైనేజీ పనులు పూర్తి చేయకపోవడంతో, రోడ్డుకు అడ్డంగా మట్టిని పోసి వదిలేయడం వలన ప్రజలువిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచే కాంట్రాక్టర్ ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారు పట్టించుకోక పోగా, నిమ్మకు నీరెత్తనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం. ఫలితంగా సాయంత్రం వేళలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి, వాహనాలు నిలిచిపోయి ప్రజలు కష్టాలు పడుతున్నారు. “ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరిచి పనులు రోడ్డు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.”

## ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవం



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 18**

జగిత్యాల పట్టణంలో ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా పట్టణ, జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో వెదురు బొంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో మేదరులు ర్యాలీగా బయలుదేరి జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేదరి సంఘ సభ్యులు మాట్లాడుతూ హరితహారం లో భాగంగా వెదురు మొక్కలు నాటాలని,అలాగే అడవి నుండి తీసుకువచ్చే వెదురుకు అటవీ శాఖ అధికారుల నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు విన్నవించారు. అలాగే రాష్ట్రంలో ప్లాస్టిక్ ఉత్పత్తులకు బదులు వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించేలా అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ మేదరి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎడ్ బిడ్ జీపీవోగా విజయ్ సాగర్ బాధ్యతలు స్వీకరణ



**ముధోల్,18సెప్టెంబర్(తెలంగాణ పత్రిక )**

ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామపాలనాధికారిగా విజయ్ సాగర్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. దీంతో బాధ్యతలు స్వీకరించిన విజయ్ సాగర్ కు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నల్లోల్ల పోతారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ శివరెడ్డి, గ్రామ రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేజ్ అకౌంట్స్ నిర్వహణ, సర్టిఫికేట్ల జారీ ప్రక్రియలో విచరించడం, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పరిశీలన,ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నీటి వనరుల కబ్జాలు కాకుండా జాగ్రత్త వహించడంతో పాటు తదితర అంశాలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ప్రభు త్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేసేందుకు ఎలాంటి అవకతవకలు లేకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమం లో కారోబారీ సాయరెడ్డి, రైతులు సాయినాథ్, కమిం డ్ల నారాయణ, సుంక లింగన్న, గొల్ల మల్లయ్య, గొల్లమహేంద ర్, ప్రతాప్ సింగ్, పండరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నారాయణ స్కూల్ విద్యార్థి

**మంచిర్యాల, తెలంగాణ పత్రిక, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 18:**



మంచిర్యాల జిల్లా రాంనగర్ నారాయణ స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న కామిడి హ్రీద్య ఈనెల కర్ణాటక రాష్ట్రం కొప్పల్ జిల్లాలో జరుగుతున్నటువంటి జాతీయస్థాయి పెన్కాక్ సిలట్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి గురువారం రోజు ఒక ప్రకటనలో తెలియజేశారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని గురువారం రోజు కరీంనగర్ జోనల్ ఏజీఎం చైతన్య రావు అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం చైతన్య రావు మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నామని క్రీడల వల్ల ఒక విద్యార్థి మానసిక మరియు శారీరిక స్థితి అనేది అభివృద్ధి చెందుతుందని ఇలాంటి క్రీడల వల్ల భవిష్యత్తులో వారికి ఉన్నత విద్య అభ్యసించడానికి, ఉద్యోగాలకు పని చేస్తుందని వారు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కోచ్ రంగు శ్రీనివాస్. ఏజీఎం ఎనాలసిస్ట్ రాజేందర్ అకడమిక్ డీన్ రాజ్ కుమార్ ఏవో సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన - విద్యార్థుల్లో చైతన్యం

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 18: తెలంగాణ పత్రిక**





జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంటలో గురువారం ఎడపల్లి అపర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జిల్లా న్యాయ సేవా సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా సహకారంతో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవా సంస్థ న్యాయమూర్తి రాధిక జస్వాల్, హాజరయ్యారు. విద్యార్థులకు హక్కులు, బాలల సంరక్షణ చట్టం, మత్తు పదార్థాల అలవాటు వల్ల కలిగే ప్రమాదాలు మరియు జిల్లా కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ఉన్న న్యాయ ప్రక్రియల గురించి విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రేమలత మా ట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎడపల్లి అపర్ణ ఫౌండేషన్ మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. తెలుపుతూ ఈ విషయాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయి,” అని తెలిపారు. ఎడపల్లి అపర్ణ ఫౌండేషన్ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది ఎడపల్లి హరీష్ మాట్లాడుతూ ఇలాంటి న్యాయ సేవా కార్యక్రమాల వలన విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని మంచి చెడులను గ్రహించి, భవిష్యత్తులో మంచి పౌరులుగా దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలరు, అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. మహేష్ చంద్ర, ఆర్. రమణారెడ్డి, ఎం. మంజుల, ఎం. లత, పి. అనిల్ కుమార్, పి. సునీత, ఏ. కవిత, పి. స్వప్న, సి. హెచ్. సంపత్ రావు, ఎన్. సత్తయ్య, ఫయాజ్ మొహమ్మద్, ఎస్. సుజాత దేవి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెత్తనం ఆ ఇద్దరు గుత్తేదారులదే

-కిలో మీటర్ల మేర నిలుస్తున్న ఇసుక లారీలు

-నరకయాతన అనుభవిస్తున్న గ్రామస్తులు

-భయాందోళనలో వాహనదారులు, గ్రామస్తులు

-తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలం కోటి

**మణుగూరు సెప్టెంబర్ 18, తెలంగాణ పత్రిక.**





మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్ నుంచి గోదావరి పరివాహక ప్రాంతమైన రాయి గూడెం కోడి ముత్తయ్య గుంపు రిలీజ్ స్టేషన్లో భాగంగా ఏర్పడిన ఇసుక సొసైటీలకు ఆ ఇద్దరు గుత్తేదారుల వలన అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.. ఆదివాసి గ్రామాల్లో వర్గ పోరులో, గుత్తేదారులపై ఆదివాసి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలంకోటి మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో వన్ ఆఫ్ సెవెంటీ ఆక్ట్ లో ఐదవ షెడ్యూల్లో ఆదివాసీలకే చెందాల్సిన ప్రకృతి వనరులను ఆదివాసి సమాజాన్ని అడ్డం పెట్టుకొని గిరిజన ఇతరులు. ఆ ఇద్దరు గుత్తేదారులు రెచ్చిపోతూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ వర్గ పోరుకు తెరలేపుతున్నారు.. సదరు గుత్తేదారులకు వన్ ఆఫ్ సెవెంటీ యాక్ట్ లో, ఎలాంటి అనుమతులు లేకుండా ఏజెన్సీ చట్టాలు తుంగలో తొక్కుతూ బహుళ అంతస్తులు నిర్మిస్తూ, పోట్ 1/77 తదితర చట్టాలను తుంగలో తొక్కుతూ, రాజకీయ నాయకులకు అడుగులకు మడుగులు ఒత్తుతూ, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకుని వారికి ఏటీఎం లాగా పనిచేస్తూ మాకు అధికారులు అండగా ఉన్నారు, ప్రజా ప్రతినిధులు అండగా ఉండారు.. అని ప్రజల్ని బెదిరిస్తూ ప్రకృతి సంపదనంతా దోచుకొని పోతున్నారు. ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా అక్రమ గ్రావెల్ తోలకాలు చేస్తూ అధికారులకు చేతులు తడుపుతూ ప్రకృతి సంపదనంతా దోచుకుంటూ నడి గోదారిలో రహదారులు వేస్తూ ఆదివాసీలకు అన్యాయం చేస్తున్న ఆ ఇద్దరు గుద్దేదారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీజి సిఎండి అధికారులు కూడా వత్తాసు పలుకుతూ సదరు గుత్తేదారులకు ఇష్టారాజ్యంగా మైనింగ్ రూల్స్ కి వ్యతిరేకంగా అర్ధరాత్రి అపరాత్రియని తేడాల్లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ చూసి చూడనట్టుగా పట్టింపు లేకుండా పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.. దీనిపై సదర అధికారులపై సాక్షాదారాలతో ఏసీబీ వారికి కూడా సమాచారం అందించి అవినీతి అధికారుల బరతం పడతామని, ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు హెచ్చరించారు.

# ఆరోగ్యశ్రీ బంద్..!

-ఇబ్బందులు పడుతున్న రోగులు...

**మణుగూరు సెప్టెంబర్ 18, తెలంగాణ పత్రిక.**

రోగులకు మెరుగైన వైద్యం బంద్ అయ్యింది.. మంగళవారం అర్ధరాత్రి నుంచే వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ యాజమాన్యం ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం సుమారు రూ. 1400లు కోట్లు హాస్పిటల్స్ యాజమాన్యానికి బకాయిలు పడి నెలలు గడుస్తున్నా నేటికీ బకాయిలు చెల్లించ లేదని, పలుమార్లు చర్చలు జరిపినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న పరిస్థితులు నెలకొంటున్నట్లు వైద్యులు తెలిపారు. హాస్పిటల్ నిర్వహణ తమకు కత్తిమీద సాము చేసినట్లు ఉంటుందని, దీనికి తోడు ఆరోగ్యశ్రీ తమను ఆర్థికపరమైన ఇబ్బందుల్లోకి నెడుతోందని నెట్ వర్క్ హాస్పిటల్స్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. హాస్పిటల్ నిర్వహణ బాగా ఖర్చుతో కూడుకున్న వ్యవస్థ అని కొందరు వైద్యులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆస్పత్రులు నిర్వహించడం చాలా కష్టతరంగా మారుతోందని, ఇప్పటికే పలు ఆస్పత్రులు మూతబడ్డట్టు తెలిపారు. ఏదిఏమైనా తమ బకాయిలు చెల్లించేంత వరకూ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కొనసాగించేది లేదని తేల్చి చెప్పడంతో సర్కార్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. ప్రయివేటు ఆస్పత్రుల వైద్యులతో సమన్వయంగా ఉండే కొందరు ప్రయివేటు అంబులెన్స్ డ్రైవర్లు రోగులను నేరుగా ఎంజీఎం ఆస్పత్రికి తీసుకొస్తున్నారు. అంతేకాకుండా ప్రయివేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ వైద్యం చేయడం లేదని తెలిసి ఎటువంటి జబ్బులతో బాధపడుతున్నా ప్రభుత్వ ఆస్పత్రులనే ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికంగా రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులను తరలిస్తున్నారు. ప్రయివేటు అంబులెన్స్ ల మోతతో ప్రభుత్వ ఆస్పత్రులు సందడిగా మారుతున్నాయి. ఇదిలావుంటే రోగుల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ప్రవేటు ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ వైద్యం నిలిపివేయడంతో నిర్మానుష్యంగా మారాయి. వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం అందరికీ ఉపయోగపడే ఆరోగ్యశ్రీ వైద్యం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

# అలుగు పారుతున్న రాజగోపాలపేట పెద్ద చెరువు







-మూడేళ్ల తరువాత నీరు చేరడంతో రైతుల్లో ఆనందం

**నంగునూరు, సెప్టెంబరు 18(తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాలపేటలోని పెద్ద చెరువు అలుగు పారుతోంది. సిద్ధిపేట నియోజక వర్గంలోని అత్యంత పెద్ద చెరువుల్లో ఒకటైన రాజగోపాలపేట పెద్ద చెరువు మూడేళ్ల తర్వాత పూర్తి స్థాయిలో నీటితో కళకళలాడుతోంది. మూడేళ్ల తర్వాత చెరువు అలుగు పారుతుండటంతో ఈ ప్రాంత రైతుల్లో ఆనందం నెలకొంది. ఈ చెరువులో ఒకసారి నీరు చేరితే మండలంలోని వివిధ గ్రామాల్లో రెండేళ్ల వరకు సాగునీటికి కొరత ఉండదనే నానుడి ఉంది. ఈ ప్రాంతంలో కరవు పరిస్థితులను 1998లో అధ్యయనం చేసిన అప్పటి రవాణా శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో సిద్ధిపేట కోమటి చెరువు మత్తడి నుంచి మందపల్లి వాగు ద్వారా వెళుతున్న నీటిని మిట్టపల్లి చెరువులోకి తరలించేందుకు నర్సాపూర్, రంగధాంపల్లి, మిట్టపల్లి, ముంద్రాయి గ్రామాల్లోని చెరువులను కలుపుతూ రాజగోపాలపేట పెద్ద చెరువులోకి కట్టు కాలువను తవ్వించారు. ఈ కట్టు కాలువను రూ. మూడు కోట్లతో తవ్వించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేవలం నాలుగు సార్లు మాత్రమే చెరువు నిండింది. ఇటీవల ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు వరద వచ్చి చేయడంలో రాజగోపాలపేట చెరువులోకి నీరు చేరడంతో చెరువు నిండుకుండలా మారింది. వరద వచ్చి చేరుతుండటంతో గురువారం ఉదయం నుంచి అలుగు పారుతోంది. దీంతో ఈ ప్రాంత రైతులు చెరువు వద్దకు వచ్చి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

# కెసిఆర్ కుటుంబం పై మండిపడ్డ గజ్జెల కాంతం

-గ్యాంగ్ స్టర్ నయీం ఆస్తుల లెక్క ఏమైంది..దీనిపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతాం..
-కాళేశ్వరం అవినీతికి పాల్పడింది హరీష్ రావు అని కవిత అంటుంటే.., కేసీఆర్ అన్నింటికీ సూత్ర ధారి అని హరీశ్ రావు విచారణలో చెప్పారు
-కేసీఆర్ కుటుంబం జీవితాంతం జైల్లో చిప్ప కూడు తినడం ఖాయం..
-బిఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి వస్తె రాష్ట్రాన్ని అమ్మేసే వాళ్ళు..
- పిసిసి ప్రధాన కార్యదర్శి, గజ్జెల కాంతం



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18:
స్వయాన కెసిఆర్ కూతురు కవిత నాటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు ద్వారా కాళేశ్వరంలో అవినీతి జరిగింది, దోచుకున్నది వాస్తవమే అని చెపుతున్నది, మరోపక్క కేసీఆర్, కేటీఆర్ లక్ష కోట్లు కాళేశ్వరం సొమ్ము కాజేశారని కమీషన్ ముందు హరీష్ రావు ఒప్పుకున్నారు.. ఈ విధంగా ఆ కుటుంబం బయటపెట్టిన విషయాలపై ప్రభుత్వం విచారణ చేస్తుంది. కేసీఆర్ పాలనలో అన్ని శాఖల్లో అవినీతి, దోపిడీ జరిగింది.హైదరాబాదులో చుట్టూ 30వేల ఎకరాల భూమి, రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఆంధ్ర బడా బాబులకు బినామీల పేరుపై రాసిచ్చారు ఈ పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ ఉంటుందా ఆ పార్టీ నేతలు ఆలోచించుకోవాలి.నయీం ను కేసీఆర్ ఎన్కౌంటర్ చేయించిన తరువాత అతని దగ్గర ఉన్న 2 వేల ఎకరాల భూమి ఏమైందో , 2 వేల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయో లెక్క చెప్పలేదు.. దీనిపై విచారణ జరిపించాలని మేము ముఖ్యమంత్రి ని కోరుతాము నయీం ఆస్తులను కేసీఆర్ ఖాజానాలో జమ చేశారు, స్వాధీనం చేసుకున్న సొమ్ము జాడ లేకుండా పోయింది దీనిపై నాడు కేసీఆర్ కేటీఆర్ ఎందుకు ప్రజలకు పత్రికా ముఖంగా చెప్పలేదు దీనిపై హైదరాబాద్ లో మీడియా ముందు చెబుతాము. కొత్త సచివాలయం నిర్మాణంలో భాగంగా పాత సచివాలయం కూల్చినప్పుడు మీడియాను లోపలికి అనుమతించలేదు..బీహార్ ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల నుండి కూలీలను తీసుకు వచ్చి తవ్వ కాలు జరిపినప్పుడు నవాబుల కాలంలో సమత బ్లాక్ వెనుక ఉన్న స్వర్గంలో దాచిపెట్టిన వజ్రాలు, బంగారం నాణాలు బయట పడ్డాయి పోలీస్ అధికారి రాధా కిషన్ రావు , డా. వెంకన్ సమక్షంలో వాటిని పకడ్బందీగా అసెంబ్లీ దగ్గర్లో సిసిఎస్ లో ఒక రూమ్ నెంబర్ లో ఆ నాణేలను పరీక్ష చేయించారు. వాటిని ప్రభుత్వ ఖజానాకు కాకుండా కెసిఆర్ ఫాం హౌస్ కు ..అక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు తరలించారు..ఈ తవ్వకాలు జరిపిన వారిని సాక్షాలు లేకుండా చంపేసి ఎక్కడ పెట్టినారో కేటీఆర్ కు తెలుసన్నది వాస్తవం కాదా..వీటిపై కూడా విచారణ జరుగుతుంది. కేటీఆర్ కు జీవితం కాలమంతా తీహార్ జైలు చిప్ప కూడు తినిపిస్తాము ఈ బంగారం పంపకాలలో తేడా రావడంతోనే కవిత బయటికి వచ్చి వాస్తవాలు వెలుగులోకి తెచ్చింది బిఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి వస్తె ఈ రాష్ట్రాన్ని అమ్మేసే వాళ్ళు. ఉత్తర ప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు ఎన్నికల ఖర్చులకోసం కెసిఆర్ పంపిన సొమ్ము తెలంగాణ ప్రజలది కాదా..ఆ హక్కు వారికి ఎవరు ఇచ్చారు.ఇంకా ఏ ముఖం పెట్టుకొని మళ్ళీ అధికారంలోకి వస్తారని కేటీఆర్ అంటున్నారు.త్వరలోనే కేసీఆర్ కుటుంబాన్ని ఈ రాష్ట్ర ప్రజలు తన్ని తరిమేస్తారు. ఈ సమావేశంలో నాయకులు ఎర్ర శ్రీనివాస్, క్యాదాషి ప్రభాకర్, సముద్రాల అజయ్, గజ్జెల ఆనందరావు, నీరుకుళ్ళ అనిల్, గడ్డం నాగరాజు, గుంటుకు రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కళా ఉత్సవం సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం కైవశం చేసుకున్న

-గిన్నరపు సేవిత మరియు శ్రీ వైష్ణవి
-కలెక్టర్ జితేష్ పటేల్ చేతుల మీదుగా మోమోంటాం మరియు ప్రశంసా పత్రం అందుకున్న సేవిత మరియు శ్రీ వైష్ణవి






కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబరు 18 (తెలంగాణ పత్రిక )
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో ఏర్పాట్ చేసిన జిల్లా స్థాయి కళా ఉత్సవం ఆధ్వర్యంలో ఏర్పాట్ చేసిన కార్యక్రమములో జిల్లా వారిగా అన్ని స్కూల్స్ విద్యార్థిని విద్యార్దులు పాల్గొనగా నవభారత్ స్కూల్ విద్యార్థిని,గిన్నరపు సేవిత, శ్రీ వైష్ణవి, సింగింగ్ కాంపిటీషన్ లో మొదటి స్థానం గెలుచుకో నీ స్టేట్ లెవల్ కి సెలక్ట్ అయ్యింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పటేల్ సేవిత శ్రీ వైష్ణవి అభినందించి మోమోరటం మరియు ప్రశంసా పత్రం అందించారు, వైష్ణవి తల్లితండ్రులు నాగేందర్ అంబికా ఆనందం వ్యక్తం చేశారు

## నిరుద్యోగుల పక్షాన పోరాడి కేటీఆర్, జాన్సన్ నాయక్ ల అభినందనలు అందుకున్న సాయిని ప్రసాద్ నేత

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్18(తెలంగాణ పత్రిక)
గ్రూప్ 1 ఉద్యోగ నియామకాలలో భాగంగా జరిగిన అవకతవకలను ఖండిస్తూ అక్రమ అరెస్టు కాబడిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి, జన్నారం మండల యువ నాయకులు, సాయిని ప్రసాద్ నేత ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భుక్య జాన్సన్ నాయక్ అభినందించారు. బుధవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రూప్ 1 ఉద్యోగ నియామకాల్లో జరిగిన అవకతవకలను చర్చించుటకు అఖిలపక్ష విద్యార్థి సంఘాలు,నిరుద్యోగులు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వెళుతున్న సందర్భంలో ప్రసాద్ నేతను ఆ సమావేశ ప్రాంగణంలో అరెస్టు చేసి అక్రమంగా పోలీస్ స్టేషన్ కు తరలించి తన గొంతునొక్కారు.



ఈ సందర్భంగా ప్రసాద్ నేత మీడియాతో మాట్లాడుతూ గ్రూప్ 1 లో జరిగిన అవకతవకల పైన స్పష్టమైన అవగాహన కలిగి సభ్య సమాజానికి తెలియజేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసపూరిత కుట్రను బహిర్గతం చేస్తారనే భయంతో కనీసం రౌండ్ టేబుల్ సమావేశం కూడా నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రూప్ 1 ఉద్యోగ నిర్వహణ మరియు మూల్యాంకనం చేసిన విధానంలో జరిగిన తప్పిదాలను, దానికి సంబంధించిన ఆధారాలను నిరుద్యోగుల పక్షాన హైకోర్టుకు సమర్పించి గ్రూప్ 1 ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరిగాయని,తిరిగి పేపర్ కరెక్షన్ లేదా మెయిన్స్ ఎగ్జామ్ ను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని తీర్పునివ్వడం అనేది నిరుద్యోగులు వారి పక్షాన పోరాడిన ప్రతి ఒక్కరి విజయంగా ప్రసాద్ నేత తెలిపారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని న్యాయం కోసం బాధితులకు అండగా ఉండాలని, ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా గొంతుకగా వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని పార్టీ పెద్దలు కేటీఆర్, జాన్సన్ నాయక్ లు ప్రసాద్ నేతకు సూచించారు.

## ఏ ఐ టీ యూ సి నాయకులారా ఖాబర్దార్! కార్మికుల రక్తంత్రాగే పిశాసులారా జాగ్రత్త

-ఐ ఎన్ టీ యూ సి సెక్రెటరీ జనరల్ మరియు కనీస వేతన సలహా మండలి చైర్మన్
-జనక్ ప్రసాద్ ని అకారణంగా విమర్శిస్తే తగిన గుణపాఠం చెబుతాం
-ఐ ఎన్ టి యు సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి, త్యాగరాజన్ మరియు. ఎండి రజాక్

కొత్తగూడెం ఆర్సి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. సింగరేణి గుర్తింపు సంగం ఎన్నికలలో గుర్తింపు సంగంగా ఎన్నికైన తర్వాత కార్మికుల సమస్యలు తీర్చడంలో మొకం చాటేసి, కార్మికులకు అందుబాటులో లేని ఏ ఐ టీ యూ సి నాయకులు ఐ ఎన్ టీ యూ సి నాయకులను విమర్శించడం సరిఅయినది కాదని హెచ్చరిస్తున్నాం. ది. 18.09.2025 న కొత్తగూడెం ఐ ఎన్ టీ యూ సి కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఐ ఎన్ టీ యూ సి. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి. త్యాగరాజన్ గారు మాట్లాడుతూ హైదరాబాద్ లో ది. 12.09.2025 న జరుగవలసిన స్ట్రక్చర్ సమావేశానికి హాజరుకాకుండా కార్మికుల సమస్యలపై ఏమీ మాట్లాడకుండానే వేణుదిరిగి వెళ్లిపోయిన ఏ ఐ టీ యూ సి నాయకులకు ఐ ఎన్ టీ యూ సి సెక్రటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్,ని విమర్శించే హక్కులేదని ఘాటుగా విమర్శించారు. స్ట్రక్చర్ సమావేశంలో సింగరేణి




అధికారులతో సమావేశమై కార్మికులకు రావాల్సిన లాబాలవాటా, కార్మికులకు సంబందించిన మారుపేర్ల సమస్య, వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికుల గురించి, మెడికల్ అన్ఫిట్, ట్రాన్స్ఫర్ పాలసి ఇంకా యితర సనస్యలపై చర్చించి, పరిష్కరించవలసిఉండగా మాట్లాడలేక, చేతకాక, తోక ముడుసుకొని వేణుదిరిగి పారిపోయిన ఏ ఐ టీ యూ సి నాయకులకు,ఐ ఎన్ టీ యూ సి నాయకులను నిలదీసే ధైర్యం ఎక్కడిదని ప్రశ్నిస్తున్నాం. 50 సంవత్సరాలకు పైబడి కార్మిక రంగంలో విశిష్ట సేవలందిస్తూ, కార్మికుల మనసులను గెలుసుకున్న నాయకుడు, అనునిత్యం సింగరేణి కార్మికుల, ఉద్యోగుల, కాంట్రాక్టు కర్మికుల శ్రేయస్సుకై, సంస్థ మనుగడకై,శ్రమిస్తున్న కార్మిక నాయకుడు శ్రీ జనక్ ప్రసాద్ . అనాదిగా సింగరేణి కార్మికుల రక్త మాంసాలను తింటున్న ఏ ఐ టీ యూ సి,రక్తపింజరులారా ఇదే మా హెచ్చరిక ౧- భవిష్యత్తులో నిరాధారమైన, నిర్మానాత్మకాంకాని విమర్శలు చేస్తే సాహించేదిలేదు, మీకు తగిన విదంగా బుద్ధి చెప్పడానికి ఐ ఎన్ టీ యూ సి సిద్ధంగా వుంది. కార్మికులు మీకు గుర్తింపు సంగంగా పట్టం కడితే మీరు వారి సమస్యల పరిస్కారానికి పాటుపడకుండా సొంత పనులు చేసుకుంటూ, స్వలాభాపెక్షతో కార్మికులను, వారి కళలను విస్మరిస్తున్నారు.మీ వ్యవహారమంతా కార్మికులు, ఉద్యోగులు గమనిస్తూనే ఉన్నారు. సమయం వచ్చినప్పుడు కార్మికుల కోపాగ్నికి, తీర్పుకు ఏ ఐ టీ యూ సి నాయకులైన మీరు, మీ యూనియన్ బలికాకా తప్పదని హెచ్చరిస్తున్నాం, ఐ ఎన్ టీ యూ సి ని కానీ ఐ ఎన్ టీ యూ సి నాయకులను కానీ విమర్శించడం మానుకోవాలని మరో మారు హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో శ్రీ సి. త్యాగరాజన్ గారితో పాటు ఐ ఎన్ టీ యూ సి ప్రధాన కార్యదర్శి కేడం ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. రాజేశ్వర్ రావు,ఏరియా ఉపాధ్యక్షులు ఎండీ . రజాక్,కార్పొరేట్ ఉపాధ్యక్షుడు ఎస్. పీతాంబర్ రావు,ఏరియా చీఫ్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎస్. కె. గౌస్,ఐ ఎన్ టీ యూ సి నాయకులు జి. సీతారం, సకినాల సమ్మయ్య, ఎస్. మధుసూదన్ రావు (చిన్ని), ఎం. శ్రీనివాస్, కె. వెంకటస్వామి, ఎం. డి. జానీ ఇక్బాల్,మహబూబ్ పాషా బోలె మియా, జె.రాయమల్లు, ఎస్. రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నంగునూరు, సెప్టెంబరు 18(తెలంగాణ పత్రిక):
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండ లంలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పంగ మహేందర్ తల్లి పంగ లచ్చవ్వ ఇటీవల మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న మహేందర్ తో కలిసి 2002-03 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు అండగా నిలిచారు. ఆపదలో ఉన్న తోటి మిత్రుడికి రూ.10 వేల నగదు, 50 కిలోల బియ్యం సంచిని గురువారం అంద జేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చామంతుల నర్సింలు, గంగరబోయిన రాజుబాబు,అచ్చిన రవి, అచ్చిన హరికిషన్, బొంగు బాలరాజు, బచ్చన్నపేట శ్రీనివాస్, చిట్యాల రవికాంత్, కదారి యాదిరెడ్డి, కోరంపల్లి రజినీకర్ రెడ్డి, పాకాల భాస్కర్, పిల్లి రాజు, బండారి నిశాంత్ రెడ్డి, గుండా శ్రీనివాస్, బండారి దిలీప్ రెడ్డి, పాలేపు శ్రీనివాస్ గౌడ్, భీంరెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మానవ సేవయే మాధవసేవ

- నాగరాజుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాగుల వీరారెడ్డి




నంగునూరు, సెప్టెంబరు 18(తెలంగాణ పత్రిక):
నిరుపేదలకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడమేనని సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాగుల వీరారెడ్డి పేర్కొన్నారు. నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అనుముల వీరేశం మిత్రుడైన ఆధ్య కంటి ఆసుపత్రి వైద్య నిపుణుడు డాక్టర్ బాలకిషన్ ఆధ్వర్యంలో గురువారం నాగరాజు పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థులకు, గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణుడు డాక్టర్ బాలకిషన్ పాల్గొని విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణుడు బాలకిషన్ మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని చెప్పారు. తమ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని ఆద్య కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనుముల వీరేశం, గ్రామస్తులు పాల్గొని ఆధ్య కంటి ఆసుపత్రి వైద్యులను సన్మానించారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

-ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ – ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ – “మిషన్ విద్య విజ్ఞాన్ సేవ” లో భాగంగా ఫౌండేషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ అక్షిత, ఐఐటి మద్రాస్ విద్యార్థిని పాల్గొని, విద్యార్థులకు మోటివేషన్, కెరీర్ గైడెన్స్ ఇచ్చి, అలాగే ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్షిప్, ఇంగ్లీష్ డిక్షనరీ, పాలిటెక్నిక్, జూనియర్ కాలేజీ ఎంట్రన్స్ పరీక్షల స్టడీ మెటీరియల్స్, అబ్దుల్ కలాం పాఠశాల లైబ్రరీ కోసం పుస్తకాలు పాఠశాల లైబ్రరికి ఉచితంగా పంపిణీ చేసారు.అక్షిత మాట్లాడుతూ – పాఠశాల ఎనిమిది, పదవ తరగతి విద్యార్థులకు, ఐఐటి, నీట్, ఎన్ఎమ్ఎమ్ఎస్ సెంట్రల్ స్కాలర్షిప్, ఇస్రో యువికా, ఇన్స్పైర్ మనాక్, ఓలంపియాడ్ వంటి పోటీ పరీక్షల ప్రాముఖ్యత గూర్చి, విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేందుకు సరైన ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు మా ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ – వ్యవస్థాపకుడు శాస్త్రవేత్త మోహన్ బృందం 2010 సంవత్సరం నుండి గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు అవకాశాలను అందిస్తూ, వారి కలలను నెరవేర్చడంలో నిబద్ధతతో ముందుకు సాగుతోంది అని అక్షిత తెలియజేసారు విద్యార్థులు ఎఫ్ఎచ్సి ఫౌండేషన్ గైడెన్స్ కోసం వాట్సాప్ నంబర్ 78927 82387 ను సంప్రదించవచ్చు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ దేవి – ఫౌండేషన్ సేవలను కొనియాడారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆత్మహత్య నివారణోత్సవం పై అవగాహన సదస్సు

-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన ఈరోజు ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మరియు ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్(ఐక్యూ ఏసీ) కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ , టి పి ఏ- రాజన్న సిరిసిల్ల ప్రెసిడెంట్ సైకాలజిస్ట్ ఆధ్వర్యంలో, తెలంగాణ సైకాలజీస్ట్స్ అసోసియేషన్( టి పి ఏ) "హెల్పింగ్ హార్ట్స్" స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ పి పి స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ప్రపంచ ఆత్మహత్య నివారణోత్సవ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఉద్దేశించి సమాజంలో ఆత్మహత్య నివారణకు గల మూలాలు వాటి నిర్మూలన సాధ్యసాధ్యాలు, ఆలోచన ధోరణి, విద్యార్థి దశలో తీసుకునే నిర్ణయాలు బంగారు భవిష్యత్తుకు ఎలా ఉండాలి, పిల్లల్లో మార్పులు, చదువుపై ఏకాగ్రత, తల్లిదండ్రులతో, సోదరులతో, ఉపాధ్యాయులతో, ఎగ్జామ్ రిజల్ట్స్ పై అసంతృప్తి ధోరణి, తదితర, పలు రకాల ఉదాహరణలతో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మన కుటుంబంలో జరుగుతున్న మార్పులు చుట్టుప్రక్కల వ్యక్తుల ప్రవర్తన, తోటి విద్యార్థులతో ప్రవర్తించే సత్ప్రవర్తన విధానం మున్నగు వాటిపై తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.పి.ఏ ఆఫ్ రాజన్న సిరిసిల్ల వైస్ ప్రెసిడెంట్, సైకాలజిస్ట్ ఏ.ఈశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్,పి. ధర్మపురి, డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ కె. వి.బిక్షమయ్య,శ్రీనివాస్ మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్,మహేష్, జగన్నాథం, శైలజ, దీపికా,భార్గవి, రమ్య, రవీందర్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



గుండాల, తెలంగాణపత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

మహిళలు పౌష్టికాహారం తీసుకొనిఆరోగ్యంగా ఉండి పరి శుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు సురక్షిత ప్రసవాలు,రక్తహీనత నిర్మూలన,మహిళా ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని,గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షలు చేయించుకొని అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఒక్కరూ రక్తహీనత అమీనియా నివారణ చర్య తీసుకోవాలని తల్లిపాల ప్రాముఖ్యత,పోషణ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, డాక్టర్ కౌశిక్ కుమార్,డాక్టర్ ప్రీతి సరూప్,సిహెచ్ఓ వెంకటేశం, వినయ్ కుమారి, హెల్త్ అసిస్టెంట్ రవి, ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన చౌడబోయిన మల్లయ్య, వడ్ల రవి, కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు గురువారం పరామర్శించి ఒక్కరికి 5000 రూపాయలు చొప్పున ఇద్దరికీ కలిపి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసయ్య ,ఆంజనేయులు ,మల్లేష్ ,అశోక్, మహేందర్, ఐలయ్య ,అంజయ్య, నరసయ్య ,సోమయ్య ,పండరి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ను ఢీకొన్న కారు.... ఇరువురికి గాయాలు

పినపాక ఆర్ సి, సెప్టెంబర్ 18(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఐలాపురం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం ఉదయం ఐలాపురం క్రాస్ వద్ద బైక్ ను వరంగల్ నుండి మణుగూరు వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ పై వస్తున్న ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బైక్ పైన వ్యక్తి మణుగూరు మండలం సమితి సింగారం గ్రామానికి చెందిన పాల్వంచ మహేష్ గా గుర్తించారు. వాళ్ల పాపకు కూడా గాయాలు అయినట్లుగా సమాచారం. ఇరువురిని 108 సహాయంతో మణుగూరు ఏరియా ఆసుపత్రి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# అలుగు పారుతున్న రాజగోపాలపేట పెద్ద చెరువు

-మూడేళ్ల తరువాత నీరు చేరడంతో రైతుల్లో ఆనందం

నంగునూరు, సెప్టెంబరు 18(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాలపేటలోని పెద్ద చెరువు అలుగు పారుతోంది. సిద్ధిపేట నియోజక వర్గంలోని అత్యంత పెద్ద చెరువుల్లో ఒకటైన రాజగోపాలపేట పెద్ద చెరువు మూడేళ్ల తర్వాత పూర్తి స్థాయిలో నీటితో కళకళలాడుతోంది. మూడేళ్ల తర్వాత చెరువు అలుగు పారుతుండటంతో ఈ ప్రాంత రైతుల్లో ఆనందం నెలకొంది. ఈ చెరువులో ఒకసారి నీరు చేరితే మండలంలోని వివిధ గ్రామాల్లో రెండేళ్ల వరకు సాగునీటికి కొరత ఉండదనే నానుడి ఉంది. ఈ



ప్రాంతంలో కరవు పరిస్థితులను 1998లో అధ్యయనం చేసిన అప్పటి రవాణా శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో సిద్ధిపేట కోమటి చెరువు మత్తడి నుంచి మందపల్లి వాగు ద్వారా వెళుతున్న నీటిని మిట్టపల్లి చెరువులోకి తరలించేందుకు నర్సాపూర్, రంగధాంపల్లి, మిట్టపల్లి, ముంద్రాయి గ్రామాల్లోని చెరువులను కలుపుతూ రాజగోపాలపేట పెద్ద చెరువులోకి కట్టు కాలువను తవ్వించారు. ఈ కట్టు కాలువను రూ.మూడు కోట్లతో తవ్వించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేవలం నాలుగు సార్లు మాత్రమే చెరువు నిండింది. ఇటీవల ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు వరద వచ్చి చేయడంలో రాజగోపాలపేట చెరువులోకి నీరు చేరడంతో చెరువు నిండుకుండలా మారింది. వరద వచ్చి చేరుతుండటంతో గురువారం ఉదయం నుంచి అలుగు పారుతోంది. దీంతో ఈ ప్రాంత రైతులు చెరువు వద్దకు వచ్చి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

# యూరియా పై ప్రతిపక్షాల ఆరోపణలు అవాస్తవమని

-వెల్దుర్తి మండలం లో గతంలో కంటే ఈసారి 5000 బస్తాల యూరియా అదనంగా సరఫరా అయిందని

-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,18(తెలంగాణ పత్రిక):

యూరియా విషయంలో కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షాలు బదనాం చేసే పనిలో పడ్డాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. గతంలో కంటే వెల్దుర్తి మండలానికి 5000 బస్తాల యూరియా



అదనంగా సరఫరా అయిందని తెలిపారు. కొందరు రైతులు ముందస్తుగా యూరియా బస్తాలను నిలువ చేసుకుంటున్నారని అవసరం మేరకే యూరియా తీసుకోవాలని రైతులకు సూచించారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో సైతం యూరియా కొరత విషయం అందరికీ తెలుసునని, అది పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తామని ఎవరు ఆందోళన చెందొద్దని సూచించారు యాసంగి సీజన్ కి కూడా ఇలాంటి కొరత రాదని కొందరు కావాలని కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్ , జంగిటి రాములు, సీతయ్య గారి కృష్ణ, శ్రీనివాస్, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో ఫిర్యాదుల కమిటీ తప్పనిసరి

-లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18:

ప్రభుత్వ, ప్రైవేటు, సంస్థలు కంపెనీలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జెడ్పీ సమావేశ మందిరంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది మంది కంటే ఎక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉన్న అన్ని సంస్థలు, కంపెనీలు కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు పూర్తి చేయాలన్నారు. కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నెంబర్లు, లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్లు




ప్రదర్శించాలని ఆదేశించారు. పది మంది కంటే తక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉంటే వారిని జిల్లా లేదా మండల నోడల్ యూనిట్లో చేర్చాలన్నారు. ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటి పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధితురాలు తప్పనిసరిగా తమ సంస్థ లేదా కార్యాలయంలోని ఐసీసీలో ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంటాయని అన్నారు. అదే తరుణంలో మహిళలకు మేలు చేసే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని సూచించారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ జిల్లా స్థాయి కమిటీకి అనుబంధంగా ఉంటుందని తెలిపారు. ఐసీసీలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా కమిటీకి తీసుకురావచ్చని సూచించారు. వేధింపులకు గురైన మహిళ 90 రోజుల్లోగా తన ఫిర్యాదును సమర్పించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ విధులు, బాధ్యతలను వివరించారు. మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంలోని పూర్తి అంశాలపై కార్యక్రమానికి హాజరైన అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబిత, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, అడిషనల్ డీఎంహెచ్వో సుధా, అడిషనల్ డిఆర్డీవో రవికుమార్, ట్రస్మా చైర్మన్ శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను చంపిన భర్త

-కుటుంబ కలహాలే కారణం అంటున్న స్థానికులు

-నవ్య శ్రీ చావుకు పలు అనుమానాలు దారితీస్తున్నాయి

-నవ్యశ్రీని చంపి అత్త మామలకు ఫోన్ చేసిన పింగిలి శ్రీనివాస్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్మగూడెం మండలం గంగోలు గ్రామంలోజరిగిన ఘటన వివరాలు లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ గ్రామం లో కత్తి నవ్యశ్రీని గంగోలు గ్రామంలో పింగిలి శ్రీనివాస్ అనే వ్యక్తికి ఇచ్చి 13 సంవత్సరాల క్రితం తల్లిదండ్రుల వివాహం



చేశారు పెళ్లిలో పెట్టాల్సిన పూర్తి లాంచనాలను తల్లిదండ్రులు క్రమక్రమంగా ఇచ్చుకున్నారు. ఇదే అదునుగా భావించి ఫింగిలి శ్రీనివాస్ ప్రవర్తనలో లోపం ఏర్పడి భార్యపై తరచు అనుమానంతో వేధించేవాడు శ్రీనివాస్ అక్క మరియు తల్లితో కలిసి ఆమెను చిత్రహింసలు పెడుతూ అదనపు కట్నం తెమ్మని ఇబ్బందులకు గురి చేస్తూ ఉండేవాడు ఈ విషయాన్ని నవ్య తల్లిదండ్రులకు వివరించగా తల్లిదండ్రులు నవ్యశ్రీ కి నచ్చచెప్పి కాపురానికి పంపేవారు ఇది తరచుగా జరుగుతు ఉండేది. సెప్టెంబర్ నెల 16వ తారీకు మసీదు లైన్ లో కిరాయికి ఉంటున్న ఇంట్లో భార్యను పిడుగులు గుద్ది తలపై జాతి పై ముఖంపై గాయాలు చేసి నవ్యశ్రీని చంపేశాడు అని స్థానికులు చెబుతున్న మాట ఈ విషయంపై బూర్గంపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు నవ్య శ్రీ మృతిపై పూర్తి విచారణ జరిపించి పింగిలి శ్రీనివాస్ పై తగిన చర్య తీసుకుంటామని తెలియజేశారు.

# మోడీ కానుకగా సైకిళ్ల పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18



సివిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా నేడు మండలంలోని ముచ్చర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 18 మంది విద్యార్థినీ విద్యార్థులకు హెచ్ఎం వి వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి సైకిళ్లు పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ అనంతరం వారు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ కి విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణతను సాధించి రిటర్న్ గిఫ్ట్ గా ఇయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బిజెపి నాయకులు గంట అశోక్ రాజేందర్ రెడ్డి గాడిచెర్ల రాకేష్ దుర్గేష్ శ్రీనివాస్ అనిల్ రెడ్డి నర్సాగౌడ్ నర్సింలు నవీన్ వంగ నిఖిల్ రెడ్డి లక్ష్మణ్ నవీన్ వంశీ కృష్ణ తిరుపతి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు తరగని ఆస్తి విద్యార్థులే







**– సిద్ధిపేట డీఈవో ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి**

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 18 (తెలంగాణ పత్రిక):

ఉపాధ్యాయులకు తమ ఉద్యోగ జీవితంలో తరగని ఆస్తి వారి వద్ద చదువుకున్న విద్యార్థులేనని సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ షరీఫ్ ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశం గురువారం జరిగింది. ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు యాంసాని వెంకట సురేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనితీరుకు వారి ఉద్యోగ విరమణ సమావేశానికి హాజరయ్యే పూర్వ విద్యార్థులే నిదర్శనంగా నిలుస్తారన్నారు. అబ్దుల్లా షరీఫ్ తన ఉద్యోగ జీవితంలో విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషి చేశారని చెప్పారు. రామంచ పాఠశాలను నాలుగు సార్లు సందర్శించానని చెప్పారు. ఒక తరగతిలో శతశాతం పిల్లలు విద్యా ప్రమాణాలు సాధించడం అభినందనీయమన్నారు. రామంచ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశానికి 90 శాతం తల్లిదండ్రులు సమావేశానికి రావడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలని కోరారు. జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు 36 సంవత్సరాల పాటు బంగారు బాట వేసిన షరీఫ్ ను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు మాత్రమే సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు. పేద పిల్లలు చదివే విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ మాట్లాడుతూ మంచి విద్యార్థులను తయారు చేయడంలో షరీఫ్ బృందం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల కృషికి తల్లిదండ్రులు చేయూత ఇవ్వాలని కోరారు. టీ ఎన్ జీ వో అసోసియేషన్ జిల్లా కోశాధికారి అశ్వక్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి షరీఫ్ చేసిన కృషి గొప్పది అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన అబ్దుల్లా షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కూరెళ్ళ శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ బ్రహ్మం, చిన్నకోడూరు మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి, తిరుపతి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు లక్మయ్య, సత్తవ్వ, షౌకత్ ఆలీ, సముద్రాల శ్రీనివాస్, గుండా వేణుగోపాల్, గౌసోద్దీన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పద్మారెడ్డి, ఉపాధ్యాయులు వరప్రసాద్, యాదయ్య, సునీత, నాగమణి, అబేదా బేగం, వాణి, స్వరూప, రామిని భాస్కర్, గంగాభవాని, కత్తి మల్లయ్య, నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

# పేట తాసిల్దార్ కే బెదిరింపులు

**-సివిల్ కేసు విచారణలో వార్నింగ్ ఇప్పించిన ఉద్యోగి!**

**-తనను కాపాడేందుకు మరో వ్యక్తిని బలి చేసిన వైనం?**

**-పేట 60 లక్షల అవినీతి తిమింగలం వలయంలో యువకుడు**

**-అర్ధరాత్రి రెవెన్యూ అధికారిపై ఉసుగొలిపిన అవినీతి ఉద్యోగి!**

**-ఉన్నత స్థాయి అధికారులు పూర్తి విచారణ కొనసాగించాలంటూ బాధితులు**

అశ్వారావుపేట సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక







తెలంగాణ రాష్ట్రంలో భూములకు అధికంగా ధరలు పలికి రెక్కలు రావడంతో కొందరు బడా బాబులు ప్రభుత్వం భూములపై కన్నేసి కబ్జా చేసి భూ యాజమాన్యం హక్కులను పొందెందుకు అధికారులతో చేతులు కలపటం సర్వసాధారణమైంది. దానికి రెవెన్యూ అధికారులు భారీ స్థాయిలో ముడుపులు ఆశించి భారీగా ప్రభుత్వ భూములను ఫలితం పట్టా భూములుగా మార్చేస్తున్నారు. ఇటువంటి సందర్భంలో పట్టుబడిన అధికారులు బదిలీ జరిగినప్పటికీ వారిపై కేసులో నేటికీ పెండింగ్లోనే ఉంచటం వారికి కలిసి వచ్చిన వరంగా మారింది. అటువంటి కేసుల నుండి తప్పించుకునే ప్రయత్నంలో అమాయకులను సైతం చేయుటకు అధికారి ఎంతటికైనా తెగించే పరిస్థితికి దారి తీస్తుంది. ఇటువంటి భారీ తిమింగలాల అవినీతిపై పత్రికలు కథనాలను ప్రచురించినప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఎంక్వయిరీ కొనసాగుతున్న సందర్భంలో సదర ఉద్యోగి అమాయకుల తో స్థానిక తాసిల్దార్ కు బెదిరింపులకు తనను తానే కాపాడేందుకు అవసరమైన తన సహచరులను కటకటాలకు పంపించే పరిస్థితి దాపరిస్తుంది. ఏకంగా ఓ మండలం మెజిస్ట్రేట్ ను అర్ధరాత్రి సమయంలో చరవాణిల ద్వారా బెదిరింపులకు పాల్పడిన సంఘటన అశ్వారావుపేట మండలంలో సంచలన సృష్టిస్తుంది. వివరాలకు 2023 సంవత్సరంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలోని అప్పటి సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గుర్రం ప్రభాకర్ రావు భూమి వివాదంలో అరవై లక్షల రూపాయలను బాధితుల వద్ద నుండి డిమాండ్ చేయటంతో నాడు మండలంలో సంచలనం సృష్టించడంతో సదర ఉద్యోగి ని జిల్లా పౌరసరఫరా శాఖ విభాగంలో సీనియర్ అసిస్టెంట్ గా బదిలీ చెయుట జరిగింది. ఈ విషయంపై ఉన్నతస్థాయి అధికారులు ఎంక్వయిరీ అధికారిగా అప్పట్లో ఉన్న ఆర్డిఓ నీ నియమితులైన విషయం తెలిసిన విషయమే! సదరి కేసు నేటికీ విచారణ లోనే ఉంది. అవినీతి తిమింగలం పై తెలంగాణ పత్రికలో అనేక కథనాలకు స్పందించిన ప్రస్తుత జిల్లా కలెక్టర్ , కొత్తగూడెం ఆర్డీవో ని నియమించటం తొ సెప్టెంబర్ 4వ తారీఖు పత్రిక ప్రతినిధి కి మరియు అవినీతి తిమింగలం అయిన గుర్రం ప్రభాకర్ రావు కీ మరో వ్యక్తి అయినా చిక్కం గోపాలకృష్ణ తో పాటు మండల మేజిస్ట్రేట్ కూడా తమ కార్యాలయం నందు అట్టి కేసు కు సంబంధించిన అశ్వారావుపేట రెవెన్యూ పరిధిలోని 1130/15 సర్వేనెంబర్ లోని 4.12 కుంటల భూమి కేసుకు సంబంధించిన పత్రాలతో హాజరు పరచాలని నోటీసులు ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది. దీంతో సంబంధిత తాసిల్దార్ అట్టి కేసుకు కీలక ఆధారాలను కొత్తగూడెం ఆర్డిఓ కి సమర్పించడంతో ఆగ్రహస్తుడైన అవినీతి తిమింగలం గుర్రం ప్రభాకర్ రావు ప్రైవేట్ వ్యక్తి అయిన చిక్కం గోపాలకృష్ణ అనే వ్యక్తితో 11-09-2025. అర్ధరాత్రి ఎనిమిది గంటల 30 నిమిషాల నుండి 12 గంటల సమయం నందు చరవాణి ద్వారా మండల తాసిల్దారును అసభ్య పదజాలతో మాట్లాడి బెదిరించటంతో. స్థానిక తాసిల్దార్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో సదరు ప్రైవేటు వ్యక్తిపై కేసు నెంబర్.229/25. నమోదు చేసినట్లు తెలుస్తుంది. దినిపె పోలిస్ శాఖ సిబ్బంది సమగ్రమైన విచారణ చేసినాచ్ దినీవెనుక ఏవరి పాత్ర ఉందని బయట పడుతుంది. అవినీతి కి పాల్పడిన సీనియర్ అసిస్టెంట్ ఇంతటి అగత్యానికి పాల్పడటం యావత్తు జిల్లా తాసిల్దారులను సైతం భయభ్రాంతులను గురిచేస్తుంది. దీనిపై ఉన్నత స్థాయి అధికారులు స్పందిస్తారా! సదరు ఉద్యోగిని కాపాడుకుంటారా! అవినీతి తిమింళిలానిపై చర్యలు చేపడుతారా! అన్న సందేహాలు సైతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా రెవెన్యూ శాఖలో పనిచేసిన అవినీతి తిమింళిలాన్ని కొందరు అధికారులు నేటి వరకు కాపాడుకుంటూ వచ్చినప్పటికీ కేసు విషయంపై తన అనుచరులతో బెదిరింపులకు పాల్పడిన సీనియర్ అసిస్టెంట్ పై జిల్లాస్థాయి అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతుందో వేచి చూడాలి మరి!.

# స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 18. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, మారుమూల గ్రామము అయిన అప్పరాజుపల్లి ఆయుష్మన్ ఆరోగ్య మందిర్ లో, అయోధ్యాపురం వైద్య అధికారి డాక్టర్ బి. యమునా ఆధ్వర్యంలో, స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ నవత గైనకలజిస్ట్ తో, స్త్రీలకు వచ్చే వ్యాధులకు, వాళ్లు ఎదుర్కొనే వ్యక్తిగత రోగాలకు, తదితర రోగాలు ఈ వర్షాకాలంలో కాలానుగుణంగా వస్తున్న వ్యాధులకు, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉంచారు. ఈ వైద్య శిబిరం లో 12 రకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ నవత, డాక్టర్ యమున మాట్లాడుతూ.. ప్రతి ఒక్క స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రత తో ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇంట్లో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు కూడా ఆరోగ్యంగా ఉంటుందని పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరం లో జిల్లా ఎం సి హెచ్. పోగ్రామ్ అధికారి డాక్టర్ సారంగం, ఎం సి హెచ్. డాక్టర్ ఎండి. షీరాజ్, పిడిఎంఓ. డాక్టర్ ప్రతిభ, హెచ్ ఈ ఓ. లోక్య, గణేష్, సర్దార్ బాబు, వైద్యసిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విలాసాగర్ లో పోలీసులు కార్డెన్ సర్చ్

**-సరైన ధ్రువపత్రాలు లేని 30 ట్రాక్టర్ల సీజ్ చేసిన పోలీసులు...**



హుజురాబాద్ సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం ఉదయం సుమారు 50 మంది పోలీసులతో హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఉదయం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు గ్రామంలోని వాడవాడల తిరుగుతూ ధ్రువీకరణ పత్రాలు లేని 15 ట్రాక్టర్లను గుర్తించి కేసు నమోదు చేశారు. అంతేకాకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పదిహేను ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ, ప్రతి వాహనానికి తప్పనిసరిగా అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉండాలని డ్రైవర్లకు లైసెన్స్ ఉండాలని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఎస్ఐ రామకృష్ణ గౌడ్ రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఇల్లంతకుంట ఎస్సై రాజకుమార్ వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి హుజరాబాద్ ఎస్సై రాధాకృష్ణతోపాటు సుమారు 50 మంది పోలీసులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో దివ్యాంగుల విహార యాత్ర




నర్సంపేట సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

ఆర్టీసీ నర్సంపేట డిపో టూర్ ప్యాకేజీ లో భాగంగా గురువారం రోజు నర్సంపేట డివిజన్ దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహా స్వామి దర్శనం, వాజేడు బొగత జలపాతం, మేడారం సమ్మక్క, సారాలమ్మ దర్శనం, లక్నవరం చూసి రాత్రి నర్సంపేట కి చేరుకుంటుంది. ఇంత మంచి సదావకాశం కల్పించి, భోజన సౌకర్యం కూడా కల్పించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం
## వరి విత్తనాలపై శాస్త్రవేత్తల సూచనలు



కొడిమ్యాల,సెప్టెంబర్ 18: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి. డబ్బు తిమ్మెపల్లి గ్రామాల్లో రైతుల పొలాలను జిల్లా అధికారులు సందర్శించారు.'నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో భాగంగా, అగ్రికల్చర్ యూనివర్సిటీ అందించిన వరి విత్తనాలు (జె జి ఎల్.24423) పై క్షేత్రస్థాయిలో పరిశీలనలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు, జగిత్యాల ప్రాంతీయ పరిశోధన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు డా. రామకృష్ణ, డా. సుమలత నాచుపల్లి. డబ్బు తిమ్మెపల్లి గ్రామాల్లో రైతుల పొలాలను సందర్శించారు.వరి విత్తనోత్పత్తి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన మెళకువలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రాజెక్టులో భాగంగా రైతులకు సాంకేతిక సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, వ్యవసాయ విస్తరణాధికారి (ఏ ఈ ఓ.) కె. ప్రశాంత్, రైతులు జగన్మోహన్ రెడ్డి, సంజీవరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలను పణంగా పెట్టి పదిమందిని రక్షించిన దేవి సింగ్ ధైర్య సాహసాన్ని గుర్తించి ఘనంగా సన్మానించిన

-మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు



వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,18(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా రాజపేట్ బ్రిడ్జ్ వద్ద గంగమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో, కొందరు ప్రజలు నీటి ప్రవాహాన్ని వీక్షించడానికి అక్కడికి చేరుకున్నారు తీవ్ర నీటి ప్రవాహం కారణంగా బ్రిడ్జ్ రెండు వైపులా ఉన్న రహదారులు దెబ్బతినడంతో, బ్రిడ్జ్‌పై దాదాపు 10 మంది చిక్కుకుపోయారు. ఈ విషయం గమనించిన రాజపేట్ తండాకు చెందిన దేవిసింగ్ అనే యువకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కిషన్ ప్రోత్సాహంతో ధైర్యంగా ముందుకు వచ్చి, తాడును ఒకవైపు చెట్టుకు కట్టి బ్రిడ్జ్‌పై చిక్కుకున్న వారి వద్దకు చేరి, దాదాపు 5 గంటల పాటు శ్రమించి వారందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చాడు.తన ప్రాణాలను పణంగా పెట్టి 10 మందిని రక్షించిన దేవిసింగ్ ధైర్యసాహసాన్ని గుర్తించి, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, జిల్లా పోలీస్ కార్యాలయంలో దేవిసింగ్‌ను, ఆయన తండ్రి శ్రీ దనూజ ని, రాజపేట్ తండా మాజీ సర్పంచ్ కిషన్ ని ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ %-% "మానవ సేవే మాధవ సేవ" అని ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేయాలని ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఒకరికొకరు సహాయపడాలని తెలిపారు పోలీస్ ఎన్డీఆర్ ఫ్ ఎస్డీఆర్ఎఫ్ మరియు ఫైర్ డిపార్టుమెంట్ లు ఇటీవల సంభవించిన వర్షాలకు వరదలలో చిక్కుకుపోయిన ప్రజల్ని కాపాడారని ఎస్పీ తెలిపారు. దేవీసింగ్ పేరును జాతీయ స్థాయిలో ధైర్య సాహసలకు అందించే పురస్కరలకు సైతం నామినేషన్ వేసే విదంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, మెదక్ డియస్పి శ్ర. డి. ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సీఐ రాజా శేఖర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నవ చేతన పిల్లల్లో ప్రేరణ కల్పించాలిబీ సిడిపిఓ స్వరాజ్యం,



ఆలేరు తెలంగాణ పత్రికా ప్రతినిధి :

03 నుంచి మూడు సంవత్సరాల నవ చేతన పిల్లల్లో ప్రేరణ కలిగించుటకు క్యాలెండర్ పూర్వ ప్రాథమిక విద్య పర్యవేక్షణ కొరకు అసెస్మెంట్ ఎలా నిర్వహించాలి అనే అంశంపై అంగన్వాడీ టీచర్లకు సిడిపివో స్వరాజ్యం అవగాహన కల్పించారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వైఎస్ఎన్ ఫంక్షనాల్లో ప్రాజెక్ట్ ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు ,రాజపేట , తుర్కపల్లి ,యాదగిరిగుట్ట ,మోటకొండూరు మండల పరిధిలోని అంగన్వాడి టీచర్లు 200 మందికి సెప్టెంబర్ 16 నుండి 18 వరకు పోషణాభి పడియాబి అని కార్యక్రమం మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి సిడిపిఓ హాజరై మాట్లాడుతూ పడాయి బి మీద రెండో రోజున పోషణ అభి మీద మూడవ రోజున కార్యక్రమాలు నిర్వహించమన్నారు. మొదటిరోజు నవ చేతన ఆదర్శాల ప్రేరణ గురించి వివిధ అభివృద్ధి దశల గురించి అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్య ఎలా నేర్పించాలి అంశంపై విద్య అందించేటప్పుడు వారం వారీగా కార్యక్రమాలు ఎలా నిర్వహించాలి అనే అంశంపై న అవగాహన కల్పించారు. రెండవ రోజు పోషన్ బి మీద బక్క పలచతనంలో ఉన్న ఎస్ఏఎం ఎంఏఎం లోప పోషణ కలిగిన పిల్లలను ఎలా నిర్వహణ చేయాలి పోషణతో పాటు పరిశుభ్రత మంచినీరు ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది అనే అంశంపై మాట్లాడారు. పోషకార వైవిధ్యం గురించి పిల్లలను ఎలా పెరుగుదల పర్యవేక్షణ చేయాలి పిల్లలను నార్మల్ స్థితిలోకి తీసుకొని రావుటకు సమాజం యొక్క ప్రాముఖ్యత వారి యొక్క చెరువుతో ఎలా సాధించవచ్చు అనే అంశంపై మాట్లాడారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో బెస్ట్ ప్రాక్టీస్ గా అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమారాణి ,జంగమ్మ, రమణకుమారి ,జ్యోతి , ఆండాలు, నజిమున్నిస, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, రత్నం రాజు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్క్రాచ్ కార్డ్స్ కోసం ఆశపడి ఖాతా కాల్ చేసుకోవద్దు

-బంపర్ ఆఫర్లు బహుమతుల పేరిట సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు నమ్మకండి.

-తక్కువ ధరకే వస్తువులు ఇస్తామంటే నమ్మి మోసపోవద్దు.

-స్పిన్ వీల్ స్క్రాచ్ కార్డులంటు వచ్చే మెసేజ్లను పట్టించుకోవద్దు.

-ఎట్టి పరిస్థితుల్లో అలాంటి లింక్స్ క్లిక్ చేయొద్దు.

-ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి

నర్సంపేట సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక




బంపర్ ఆఫర్ల పేరిట వల వేస్తారు, బహుమతులు గెలిచారని మెసేజ్ చేస్తారు, నమ్మి అందులోని లింక్స్ క్లిక్ చేయొద్దు, స్పిన్ వీల్ స్క్రాచ్ కార్డులంటు వచ్చే మెసేజ్లు ఓపెన్ చేయద్దు, అపరిచిత వెబ్సైట్లో గేమ్స్ లాడొద్దు , ఉచితంగా వచ్చే గిఫ్ట్ కోసం ఆశపడొద్దని ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి మండల ప్రజలకు సూచనలు చేశారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్పిన్ వీల్ లేదా స్క్రాచ్ కార్డులకు సంబంధించిన మెసేజ్‌లు ఎక్కువగా మోసపూరితమైనవి, ఎందుకంటే ఇవి బహుమతుల పేరుతో ప్రజలను మోసం చేయడానికి పంపబడతాయి. తెలంగాణ స్టేట్ పోలీస్ కూడా ఈ రకమైన బహుమతి ప్రకటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇలాంటి సందేశాలు వస్తే, వాటిని నమ్మి మోసపోకుండా ఉండటం చాలా ముఖ్యం. ఒకవేళ మోసపోయినట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930 , దుగ్గొండి పోలీస్ స్టేషన్ 9959609252.. 8712685232 సంప్రదించండి, ప్రస్తుత కాలంలో బ్యాంకింగ్ కార్యకలాపాలన్నీ ఆన్?లైన్?లోనే జరిగిపోతున్నాయి. బ్యాంక్?లకు వెళ్లడానికి ఎవరూ ఇష్టపడడం లేదు. సింపుల్?గా మొబైల్ బ్యాంకింగ్?, నెట్ బ్యాంకింగ్? చేయడానికే మొగ్గుచూపుతున్నారు. వాస్తవం చెప్పాలంటే, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వల్ల ఆర్థిక కార్యకలాపాలు చాలా సులభతరం అయ్యాయి. కానీ అదే సమయంలో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు నిరంతరం కొత్త కొత్త విధానాలతో వ్యక్తులను, సంస్థలను మోసం చేస్తున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ స్కామ్స్? గురించి, డిజిటల్ పేమెంట్స్? మోసాల గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలి. విషింగ్ స్కాం బ్యాంకు ఖాతాదారులను మోసగించడానికి సైబర్? నేరగాళ్లు నేరుగా వాయిస్ కాల్స్? చేస్తారు. తాము బ్యాంకు అధికారులమని వ్యక్తులను నమ్మిస్తారు. తరువాత వారి బ్యాంకు ఖాతా వివరాలు, ఖాతాదారుడి పేరు, పాస్‌వర్డ్స్, డెబిట్ కార్డు పిన్ నంబర్?, ఓటీపీ, సీవీవీ, అతని పుట్టిన తేదీ తదితర వివరాలు అన్నీ సేకరిస్తారు. తరువాత వారి బ్యాంకులోని డబ్బు మొత్తాన్ని లూటీ చేస్తారు. దీనినే విషింగ్ స్కామ్ అని అంటారు. కనుక తెలియని వ్యక్తులు ఫోన్? లేదా మెసేజ్? చేసినప్పుడు, మీ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదు. ఎందుకంటే, చట్టబద్ధమైన ఆర్థిక సంస్థలు, బ్యాంకులు ఫోన్?/ SMSలు చేసి మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్? అకౌంట్ వివరాలు అడగవు అని తెలిపారు. ఫిషింగ్ సైబర్ ఫ్రాడ్స్? మీ బ్యాంకింగ్ సమాచారాన్ని తెలుసుకోవడానికి మోసపూరిత ఈ-మెయిల్స్ పంపిస్తారు. ఆ మెయిల్? మీ బ్యాంక్? వెబ్?సైట్? నుంచి వచ్చినట్లే ఉంటుంది. కనుక ఇలాంటి మెయిల్స్?లో వచ్చే లింక్?లపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదు. ఒకవేళ మీరు క్లిక్? చేస్తే, మీ లాగిన్ వివరాలు, ఓటీపీ, ఇతర సమాచారాన్ని కూడా అడుగుతారు. మీరు కనుక పొరపాటున ఈ వివరాలు చెప్పేస్తే, ఇక అంతే. మీ బ్యాంక్? ఖాతాలోని డబ్బు మొత్తాన్ని కొల్లగొడతారు. దీనిని ఫిషింగ్ అని అంటారు. ఇక్కడ మీరు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే, ఏ బ్యాంకు కూడా మీకు మెయిల్? చేసి, మీ బ్యాంక్? అకౌంట్ వివరాలు అడగదు. స్పియర్? ఫిషింగ్? కొన్ని సార్లు బ్యాంకు ఖాతాదారులను బురిటీ కొట్టించడానికి, సహోద్యోగి, యజమాని, సన్నిహితులు, బంధువుల పేరుతో ఈ-మెయిల్స్ పంపిస్తారు. దీనిని స్పియర్? ఫిషింగ్? అని అంటారు. లేదా టార్గెటెడ్? ఈ-మెయిల్ స్కామ్ అని పిలుస్తారు. మనకు బాగా తెలిసిన వాళ్ల నుంచే మెయిల్ వచ్చిందనుకుని మనం, దానిపై క్లిక్ చేస్తాం. దానితో సైబర్? కేటుగాళ్లు మీ కంప్యూటర్?, మొబైల్స్?లోని డేటా మొత్తాన్ని సులభంగా యాక్సెస్ చేయగలుగుతారు. అందుకే ఇలాంటి అనుమానిక ఈ-మెయిల్స్?పై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదు. సిమ్ స్వాప్ (మొబైల్ నంబర్ స్కామ్?) సిమ్ స్వాప్ అనేది మరో భయంకరమైన మోసం. ఇందులో బాధితుడి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్?ను ఉపయోగించి, అతడి మొబైల్ సర్వీస్ ప్రొవైడర్? ద్వారా కొత్త సిమ్? కార్డ్?ను పొందుతారు. దీనినే సిమ్ స్వాప్ అని అంటారు. దీనితో ఆ నంబర్?కు వచ్చిన ఓటీపీ వివరాలు అన్నీ నేరుగా సైబర్ మోసగాళ్లకు చేరతాయి. ఈ విధంగా ఖాతాదారుని బ్యాంకులో ఉన్న డబ్బులను ఈజీగా కొట్టేస్తారు. అందుకే మీ ఫోన్?ను ఎవరికీ ఇవ్వకూడదు. ఒకవేళ మీ ఫోన్? లేదా సిమ్? కార్డ్? పోయినా లేదా పనిచేయకపోయినా వెంటనే మొబైల్ సర్వీస్? ప్రొవైడర్?కు రిపోర్ట్ చేయాలి. స్మిషింగ్ (SMS స్కామ్?) స్మిషింగ్ స్కామర్లు బ్యాంక్ ఖాతాదారులను మోసం చేయడానికి టోల్? ఫ్రీ ఫోన్ నంబర్లు, టెక్స్? మెసేజ్? లింక్?లను పంపిస్తారు. కొత్త స్కీమ్?లో చేరడానికి ఈ లింక్?పై క్లిక్? చేయండి అని, లేదా మీ బ్యాంకింగ్ వివరాలను అప్?డేట్ చేసుకోండి అని దానిలో ఉంటుంది. పొరపాటున వాళ్లు చెప్పినట్లు చేస్తే, మీ బ్యాంక్ ఖాతాలోని డబ్బు మొత్తాన్ని ఖాళీ చేస్తారు. అందుకే ఇలాంటి కాల్స్?, మెసేజ్?లను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మకూడదని అన్నారు.

# ఘనంగా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ సభ్యులు ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం జరిపి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం హమీద్ మాట్లాడుతు ఈ ప్రాంత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం నిత్యం పనిచేస్తు, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానము భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా కృషి చేస్తున్నారు మంచి ఆలోచనతో నిత్యం భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎంతో ఉన్నతంగా తీర్చి దిద్దాలని పరితపించే మహా నేత మన శ్రీనన్న అంటు కొనియాడారు, ఈ ప్రాంత ఈ రాష్ట్ర ప్రజల అబిష్టానుశారంగా నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి కష్ట సుఖాలను పాలుపంచుకుని ప్రజలను ఆదుకునేందుకు తనదైన శైలిలో ఎన్నో సేవలు అందించిన మంచి మనసున్న మాహా రాజు ఆది శ్రీనివాస్ వారికి శ్రీ రాజరాజేశ్వర స్వామి కృపతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో ఎప్పుడు సంతోషంతో ఆయురారోగ్యాలతో మునుముందు రాజకీయపరంగా ఇంకా ఎన్నో పదవులు అధిరోహించాలని గంభీరావుపేట మండల ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల తరపున మనస్పూర్తిగా కోరుకుంటున్నాము అంటూ ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దలు పార్టీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల్వంచ మున్సిపాలిటీ అన్నీ వార్డుల్లో అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించాలి

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీలోని అన్నీ వార్డుల్లో అధికారులు మౌళిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డు గట్టాయిగూడెంలో గురువారం,కొత్వాల, పర్యటించారు. అసంపూర్తిగా ఉన్న డ్రైన్ లు, రోడ్లు పారిశుధ్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలైన పారిశుధ్యం, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైన్ లు ఏర్పాటు వంటి సదుపాయాలను అధికారులు కల్పించాలన్నారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రవి కుమార్ ను మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని,కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, గట్టాయిగూడెం ప్రాంత వాసులు పట్టా వీర కుమార్, కంపాటి దుర్గా ప్రసాద్, రేగులగడ్డ రాము, గుర్రం వెంకటరత్నం, గడ్డం వంశీ, మేదర వేణు, గడ్డం శ్రీనివాస్, వాడపల్లి ఇసాక్, గడ్డం ముత్యం, పోతురాజు బాబూ, కొత్తపల్లి రాజారావు, పట్టా భారతి, ఎల్లంగి సీత, గడ్డం విజయ్, బండి అచ్చమ్మ, వరలక్ష్మి, గడ్డం శ్రీలత, నక్క వసంత, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి భక్తసమాజం మాజీ చైర్మన్ లింగయ్య దశదిన కర్మల్లో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 18 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ మండల కాంట్రాక్టర్, పెద్దమ్మ గుడి భక్తసమాజం మాజీ చైర్మన్ బొలిశెట్టి లింగయ్య ఇటీవల మరణించారు. గురువారం పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం గ్రామంలో ఆయన దశదిన కర్మల సందర్భంగా,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్, కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, యర్రంశెట్టి మధుసూదన్ రావు, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, అలెక్స్, బరపటి ప్రసాద్, కిన్నెరా ల్యాబ్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# తాహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేసిన

-కలెక్టర్ డాక్టర్ సత్య శారద

-ఇందిరమ్మ మోడల్ హౌస్ ను నిబంధనల మేరకు నాణ్యతతో త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.

వరంగల్ జిల్లా సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ మోడల్ హౌస్ ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు, సెట్ బ్యాక్ ఎంత పెట్టారు, ఉపయోగించే మెటీరియల్, క్యూరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే నిధులతో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఏ విధంగా ఉంటుందో మోడల్ హౌస్ ఉండేలా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని ఎనిమిది మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మాడల్ హౌస్ పురోగ దశలో ఉన్నాయని, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

**తహసీల్, ఎంపిడిఓ కార్యాలయాల తనిఖీచేసిన కలెక్టర్**





దుగ్గొండి మండలంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ ప్రకారం తప్పకుండా జరగాలన్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రకారం విధులకు ఆలస్యంగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్, ఆపరేటర్లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దారును ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీల పరిష్కరణ పురోగతిపై సమీక్షించి, రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి గణపతి, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో అరుంధతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యాన్ని చంపి ప్రైవేటు ఆసుపట్లను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం. ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :

పేదవాళ్లకి అసలైన దేవాలయాలుగా ఉండవలసిన ప్రభుత్వ ఆసుపత్రులు నేడు సమస్యల నిర్ణయాలుగా మారిపోయాయని వీటిని పట్టించుకునే వాళ్లే కరువయ్యారని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్, జిల్లా అధ్యక్షులు సిద్ధేశ్వర్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో పి వై ఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్లో పరిస్థితి దారుణంగా ఉందని ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం కోల్పోయి ప్రజలు ప్రైవేటుకు పోయి వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని స్థానిక ఆలేరు ప్రభుత్వాసుపత్రి సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని బెడ్లు సరిపోక



రోగులు ఇబ్బంది పడుతున్నారని ఎన్నికల ముందు ఆలేరును కింద పడగల ఆసుపత్రిగా మారుస్తానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఆ మాట మర్చిపోయారని రోగులకు సరిపడా నర్సులు లేరని 24 గంటలు ఒక డాక్టర్ మాత్రమే అందుబాటులో ఉంటున్నారని టెస్టులు చేయించుకుంటే రిపోర్టు కోసం రెండు రోజులు వేచి ఉండవలసిన పరిస్థితి ఉన్నదని ఎక్రే సౌకర్యం ఉన్న దాని ఆపరేటర్స్ లేరని వీటిని పరిశీలించాల్సిన సూపర్డెంట్ రెగ్యులర్గా నిధులకు రావడంలేదని మంచినీటి ప్లాంటు దగ్గర శుభ్రత లేదని హాస్పిటల్ లో పరిశుభ్రత లేకపోవడం వల్ల దోమల బెడద ఎక్కువైందని వైద్యం కోసం వచ్చిన రోగులు ఈ నీరు తాగి కొత్త రోగాలు తెచ్చుకుంటున్నారన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యాలాంటి వ్యాధులకు నివారణ చర్యలు చేపట్టాలని హాస్పిటల్ ని పరిశుభ్రంగా ఉంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు సిద్ధులు, వెంకటేష్ ,బాలకృష్ణ ,నాగరాజు, శివ, బి, కృష్ణ ,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బాబురావుకు జ్ఞాపకం అందజేస్తున్న ప్రముఖులు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ అవార్డు గ్రహీత డాక్టర్ ఎంపీ బాబురావుకు ప్రముఖులు జ్ఞాపకను గురువారం బహూకరించారు.ఇటీవల కొద్ది కాలం క్రితం ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో డే స్ప్రేయింగ్ ఇంటర్నేషనల్ అమెరికా,ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో జర్నలిస్టు బాబురావుకు డాక్టరేట్ పట్టా అరుదైన గౌరవాన్ని అందుకున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా వారికి అంబేద్కర్ జాతీయ సేవా రత్న అవార్డు కూడా రావటంతో రాష్ట్ర,జిల్లా ప్రముఖులు ముడుసు జాకోబు ప్రతాప్,కామల్ల కనకరత్నం,కొర్లపాటి చిరంజీవి,సీనియర్ జర్నలిస్టు ఉల్లోజు రమేష్



లుబాబురావుని మర్యాదపూర్వకంగా కలుసుకొని దుస్సాలువాతో సన్మానించి అనంతరం జ్ఞాపకం బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా బాబురావు పత్రిక రంగంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందారని,అదేవిధంగా సమాజంలో కూడా తమకున్న శక్తి మేర పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తించినటువంటి ఇంటర్నేషనల్ యూనివర్సిటీలు వారికి డాక్టరేట్ బహూకరించటం అంబేద్కర్ జాతి అవార్డు రావడం తమకెంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.వారు చేసినటువంటి సేవలు వారి జీవితానికి సంబంధించినటువంటి నాటి నుంచి నేటి వరకు వార్త కథనాన్ని ప్రచురించి వారికి జ్ఞాపక రూపంలో అందజేయడం జరిగిందని వారు తెలియజేశారు.వారికి ప్రత్యేక కథనాన్ని రాసి అందించినటువంటి జర్నలిస్టు ఉల్లోజు రమేష్ ను వారు అభినందించారు.రానున్న కాలంలో వారు మరిన్ని ప్రశంసలు అందుకోవాలని ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.వారితోపాటు ప్రముఖులు కొట్టే నాగేంద్రబాబు నవీన్ బాబు స్వరూప రాణి తదితర ప్రముఖులు ఉన్నారు.

# కనీస వేతనం కోరుతున్న కేజీబీవీ వర్కర్స్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18:

కనీస వేతనం కోరుతున్న కేజీబీవీ వర్కర్లకు 26,000 ఇవ్వాలని డిమాండ్స్ చేస్తూ 22న చలో ఎస్పీడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ అసోసియేషన్ (టి యు సి ఐ)ఆధ్వర్యంలో ఏన్కూర్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ దగ్గర ఈరోజు వర్కర్లను ఉద్దేశించి లి టీయుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావుమాట్లాడుతూ సెప్టెంబర్ 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు కనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 కేజీబీవీలను వేలాదిమంది వర్కర్లు, నాన్ టీచింగ్ వెట్టి పని చేస్తూ విద్యార్థిని విద్యాభివృద్ధికి దోహదపడుతున్న వర్కర్ల జీవితాల్లో వెలుగులు లేవు. ధ్రుపరమైన బతుకులు బ్రతుకుతూ కనీస వేతనాలకు నోచుకోకుండా అక్కులు లేకుండా పనిచేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు 2016 సమాన పనికి సమానమేతో ఇవ్వాలని తీర్పించిన ఒకపక్క ప్రభుత్వ హాస్టల్లో పర్మినెంట్ వర్కర్లకు వేలాది జీతాలు ఉంటూ అదే పని రోజుకు 12 గంటలు 14 గంటలు పని చేస్తున్న వీరికి మాత్రం 9750 జీతం ఇవ్వడం తగునా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, చిన్న ఉద్యోగులు పాలకవర్గ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఒక బలమైన పోరాటాలు, ఉద్యమాలు ద్వారా



మాత్రమే తమ జీవితాలను మెరుగు చేసుకుంటారు ఆ వెలుగులోనే సెప్టెంబర్ 22న చలో ఎస్పిడి కార్యక్రమాన్నికి జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లు నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది నాగమణి చిట్టెమ్మ తిరుపతమ్మ జ్యోతి తదితరులుపాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సు దరఖాస్తులు పరిశీలించిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ



తెలంగాణ పత్రిక/సెప్టెంబర్ 18/ అడవిదేవులపల్లి :

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించి,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డులు అవకతవకలు లేకుండా చూసుకోవాలని అన్నారు. అంతేగాక రెవెన్యూ సదస్సులో పెట్టిన దరఖాస్తులను 20 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు మండలానికి నలుగురు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను మరియు సర్వేయర్లను కేటాయించినారు పట్టాదారు పాసుపుస్తకాల కోసం రెవిన్యూ సదస్సులు పెట్టనివారు ఆన్లైన్ చేసి డబ్బులు వృధా చేసుకోవద్దని,తహసిల్దార్ కార్యాలయంలో అప్లై చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాగ్య నాయక్ నాయబ్ తహసిల్దార్ శ్రీనివాస్ సర్వేయర్లు లక్ష్మణ్, బాలు మరియు సీనియర్ అసిస్టెంట్ సాయి, పాపయ్య, స్వామి, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు కనకదుర్గమ్మ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ మున్నూరు కాపు సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలుగా ఎన్నికైన ఎలగల ఆంజనేయులు, ఎలగల వెంకటేష్ లకు ఆలేరు కనకదుర్గమ్మ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో కనకదుర్గ కమిటీ సభ్యులు మంగ నర్సింహులు,నీలం వెంకటస్వామి,బేతి రాములు,తునికి దశరథ మరియు ఆలేరు పట్టణ మున్నూరు కాపు సంఘ పెద్దలు పంతం కృష్ణ,ఎలగల మహేందర్, మున్నూరు కాపు సంఘ పట్టణ సహా కోశాధికారి ఏలుగల కృష్ణ మూర్తి, ఉపాధ్యక్షులు ఎలగల శివుడు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై దాడులు ఆరుగురు పై కేసు నమోదు



నల్లబెల్లి సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక

ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ అంజన్న రావు ఆదేశాల మేరకు నాటు సారా నియంత్రణకై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఈరోజు నల్లబెల్లి మండలం నందిగామ, రేలకుంట గ్రామాలలో నాటుసార స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో ఆరుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి 45 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని 1900 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ దాడులలో వరంగల్ రూరల్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ మురళీధర్, వరంగల్ జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, వరంగల్ రూరల్ టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ చందర్, ఎన్ఫోర్స్మెంట్ సిఐ నాగయ్య, ఎస్సైలు రమ, శిరీష, స్థానిక పోలీస్ ఎస్ఐ గోవర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరు శ్రీగురుపీఠంలో సాయినాథ విశేషపూజలు

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 17



జిల్లాలో మరో ఆధ్యాత్మిక కేంద్రంగా రూపాంతరం చెందిన గూడూరు శ్రీగురుపీఠంలో భక్తులు మొట్టమొదటి దత్తావదారులు శ్రీపాదవల్లభులు స్వామివారికి గురువారం అభిషేకం, అర్చనలు నిర్వహించడం జరిగినది. శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో దివ్యమూర్తులైన శ్రీదత్తాత్రేయ స్వామి, షిరిడి సాయినాథునికి భక్తులు విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీపాదవల్లభ స్వామి జననం పరమ పవిత్రమైనదని, శ్రీపాదవల్లభుల దర్శనం భాగ్యంతో పాటు రోజంతా స్వామివారి నామస్మరణ చేస్తే సర్వ అరిష్టాలు తొలగిపోతాయని ఆయన తెలిపారు. శ్రీసాయినాథ స్తవన మంజరి పూర్తి చేసిన రోజు అయినందున భక్తులు స్వామివారి దర్శనం చేసుకోవడం పూర్వ జన్మ సుకృతమని ఆయన అన్నారు.అనంతరం శ్రీగురుపీఠం ట్రస్టు తరుపున భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో శ్రీగురుపీఠం ట్రస్టు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అతడే అక్రమ నిర్మాణలకు అండ? అక్రమ నిర్మాణదారుల బలం..?

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 18 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో మీకు నచ్చినట్టు కట్టుకోండి నాకుమాత్రం ఇచ్చుకోండి అనుమతులతో సంబంధం లేదు ఇక్కడ రాజు నేనే మంత్రి నేనే, నేను చెప్పిందే వేదం అన్నట్టు వ్యవహారిస్తున్నాడు టౌన్ ప్లానింగ్ విభాగంలో అతడు. అక్రమ నిర్మాణదారుల నుండి భారీ ఎత్తున ముడుపులు పుచ్చుకుని అక్రమ నిర్మాణలకు కొమ్ము కాస్తున్నాడని అక్రమ నిర్మాణాలకు అతడు సహకరిస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ మున్సిపల్ కమీషనర్ అతడిపై చర్యలు తీసుకోకపోవడంతో టిపిఓ కమిషనర్కు అతని వద్ద నుండి వాటాలు ముడుతున్నాయా అంటూ పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల మున్సిపాలిటీలో చేరిన సుల్తాన్పూర్ పరిధిలో జరిగే నిర్మాణాలను ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ టిపిఓ పరిశీలించి అక్రమ నిర్మాణదారులపైన వాటికి సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందిలో విధులు నిర్వహిస్తూ ఆరోపణలు ఎదుర్కొంటున్న అతడిపైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని అక్రమ నిర్మాణాలు అరికట్టాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

## రెండోసారి అలుగు పారుతున్న శివ్వంపేట చెరువు



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 18

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలోని చెరువులు, కుంటలు మళ్లీ అలుగులు పారుతున్నాయి. బంగాళాఖాతాంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ప్రతి రోజు వర్షాలు కురుస్తూ జనజీవనాన్ని అతలాకుతలం చేస్తు, ఎప్పుడు వానోస్తుందో.. ఎప్పుడు ఎండ కొడుతుందో కూడ తెలియని విభిన్న వాతావరణం కనిపిస్తోంది. ఎండలు దంచి కొట్టుడు.. వానలు ఉరికి కొట్టుడు అన్నట్లుగా విచిత్ర పరిస్థితిలు ప్రస్తుతం ఏర్పడుతుంది. అకాల వర్షాలకు దాదాపుగా అన్ని గ్రామాలలోని చెరువులు, కుంటలు జల సిరితో కళకళడుతున్నాయి. పంటపొలాలకు బోరు ద్వారా నీరందించే పని తప్పిన గాని వర్షాల కారణంగా పంటలేమైపోతాయోయని రైతులు భయాందోళనలో ఉన్నారు. భారీ వర్షాలకు గ్రామలలో ఉన్న పాత పాత ఇండ్లన్నీ కూలిపోయి, ప్రస్తుతం పెంకుటిండ్లన్ని కోతుల వికృత చేష్టలకు కురుస్తున్నాయి. అకాల వర్షాలు ఇప్పటికైనా నిలిచిపోతే బాగుండు అనే ధోరణిలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నరేంద్ర మోడీ ప్రధాని కావడం దేశ ప్రజల అదృష్టం

-బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్.



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 18

సమాజమే తన కుటుంబంగా భావించే నరేంద్ర మోడీ మన దేశానికి ప్రధానమంత్రి కావడం నిజంగా మన దేశ ప్రజల అదృష్టమని బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు కవిత రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగినది. మోడీ జన్మదినం సందర్భంగా శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మల్లేష్ గౌడ్, పెద్దపులి రవి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అభివృద్ధి దేశాలకు పోటీగా, దాయది దేశాలకు దీటుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, దేశ ప్రజలే కాకుండా ఇతర దేశాల ప్రజలందరితో శబాష్ మోడీ అనిపించుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. దేశ ప్రజల అభిమానం, అయోధ్య రాముడి ఆశీస్సులతో ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్ల ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పనస రెడ్డి, గోపియా నాయక్, జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల,మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, యువమోర్చా అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, నర్సాపూర్ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, కిషోర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలి

-బధిరుల భాష అందరూ నేర్చుకోవాలి

-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18:





ప్రపంచమంతా యూనివర్సల్ గా ఒకే సైన్ లాంగ్వేజ్ ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి వారోత్సవాలు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహించనున్నారు. విద్యానగర్లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజి దినోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భాషలు లేని కాలంలో సైగల ద్వారానే కమ్యూనికేషన్ ఉండేదని తెలిపారు. అందువల్ల సైన్ లాంగ్వేజిని చిన్నచూపు చూడొద్దని అన్నారు. ప్రపంచమంతా ఒకే సైన్ లాంగ్వేజి ఉండడం ద్వారా అంతర్జాతీయంగా దివ్యాంగులకు ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. దివ్యాంగుల భావాలను అర్థం చేసుకొని వారితో మెరుగైన కమ్యూనికేషన్ ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలో అక్షయ్ ఆకృతి ఫౌండేషన్ ద్వారా అధికారులకు, ఉత్సాహం ఉన్నవారికి సైన్ లాంగ్వేజి నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ భాష నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ సర్వీసులో ఒకసారైనా అంధుల, బధిరుల పాఠశాలల్లో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు ఇదివరకే టైలరింగ్, రైటింగ్ వంటి స్కిల్స్ లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, డ్రాయింగ్, మొబైల్ రిపేరింగ్ వంటి రంగాల్లో కూడా వీరికి శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. చట్టం ప్రకారం దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటివి అందజేయాలని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కచ్చితంగా అమలుపరచాలని అన్నారు. దివ్యాంగుల చట్టాలను వారికి వివరించేందుకు ఉపాధ్యాయులు, అధికారులు ఈ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కరీంనగర్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇండియన్ సైన్ లాంగ్వేజ్ నేర్చుకోవడంతోపాటు అధికారులకు నేర్పించడం మంచి విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి బాధ్యులు డాక్టర్ హిమాన్షు, ప్రియాంక, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జి సి డి ఓ కృపారాణి, తహసిల్దార్ నరేందర్, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో సుబ్లేడ్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం

-తెలంగాణ సాయుధ పోరాటయోధుడు తొలి తరం జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహానికి పూలమాలలు వేసి నా బిజెపి నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి.

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 తారీకు నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు బిజెపి పార్టీ తలపెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం లో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు త్యాగధనుడు నిర్భయ జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా పది రోజులపాటు జరపతల పెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా షోయబుల్లాఖాన్ సొంత గ్రామం లో తొలితరం పాత్రికేయుడు అయినందున ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాలను ఇక్కడ నుంచే మొదలుపెట్టడం జరిగింది అని స్వయబుల్లాఖాన్ మొట్టమొదటిసారిగా ఇమ్రోజనే పత్రికా వ్యవస్థను స్థాపించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని రజాకారుల దురగాతాన్ని తన కలం ద్వారా గళం ఇప్పి ప్రపంచానికి తెలియజేసిన తొలి తరం పాత్రికేయుడు అలాంటి పాత్రికేయులు గ్రామంలో నుండి ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం మాకు ఎంతో గర్వకారణం ఉందని కొండపల్లి లక్ష్మారెడ్డి అన్నారు నైజాం నవాబు పాలన మాకొద్దు అంటూ మొట్టమొదట గలమెత్తిన ఏకైక పత్రిక ధీరుడు స్వయబుల్లాఖాన్ రజాకారులకు వ్యతిరేకంగా తన ఇమ్రోస్ అనే పత్రిక ద్వారా వ్యతిరేక కథనాలు రాసినందుకు అత్యంత కిరాహితకంగా హైదరాబాద్ మహానగరంలో హింస పెట్టి చంపడం జరిగింది ఇలాంటి ఎంతోమంది నాయకులు తమ ప్రాణాలకు తెగించి తెలంగాణ వాదాన్ని వినిపించింది నారు కాబట్టే ఈరోజు తెలంగాణ ఇంత పటిష్టంగా హైదరాబాద్ మహానగరంతో దివ్య ప్రమాణంగా వెలుగొందుతున్నది అలాంటి త్యాగదనుల మూలంగా హైదరాబాద్ మహానగరానికి విమోచన కలిగింది దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు విమోచన దినోత్సవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17న ఆనాటి నుండి ఈనాటి వరకు జరుపుకోవడం జరుగుతుంది కొంతమంది మిడిమిడి జ్ఞానంతో సెప్టెంబర్ 17 అంటే ఏదో పార్టీలకు ఖచ్చితంగా జరుపుతున్నారు అనే ఆలోచనలో ఉన్నారు తప్ప నిజమైన భావన తెలుసుకోలేక తప్పుడు తప్పుడుగా మాట్లాడుతున్నారని శ్రీధర్ రెడ్డి గారు అన్నారు ఎందరో త్యాగదనుల ఫలితంతో ఏర్పడిన తెలంగాణ హైదరాబాద్ అది విలీనమైనది కాదని హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగింది కనుకనే దానిని తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెలపల్లి నరేంద్రరావు జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ జిల్లా యువమోర్చా అధ్యక్షులు అనంత ఉపేందర్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పార్వతి సుధాకర్ కూసుమంచి మండల అధ్యక్షులు పుణ్యవతి జిల్లా నాయకులు ఎల్లారపు హత్య నాయక్ అంకతి పాపారావు చంద్రశేఖర్ మల్లారెడ్డి మండే కృష్ణారావు మండల నాయకులు నల్లగట్టు శ్రీనివాస్ సందీప్ మహేష్ ఆంజనేయులు బిక్షం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# పోషక అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి ,సెప్టెంబర్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



చిన్నారుల పేరెంట్స్ కు , బాలింతలకు, గర్భిణీలకు, కౌమార బాలికలకు పౌష్టికాహారం విలువ తెలిసేలా పోషక్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న పోషక్ అబియాన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో స్టోర్ రూమ్ ను, వంటగదిని, చిన్నారులు తింటున్న ఆహారాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. ఆహారంలో ఉప్పు, నూనె, చక్కెరలు తగ్గించి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి కలిగే లబ్ధిని చిన్నారుల పేరెంట్స్ కు, బాలింతలకు, గర్భిణీలకు, కౌమార బాలికలకు తెలియజేయాలని, ప్రతిరోజు పాలు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలను వివరించాలని, తల్లిపాలు బిడ్డలకు ఎంత శ్రేష్టమో తెలియజేయాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ను పరిశీలించి అంగన్వాడికి అవసరమైన కూరగాయలను, ఆకుకూరలను పండించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ప్రమీలకు సూచించారు. ఇంకా పెయింటింగ్ వేయని అంగన్వాడి కేంద్రాలలో త్వరగా పెయింటింగ్ వేసేలా పర్యవేక్షించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, సిడిపిఓ, అడిషనల్ సిడిపిఓ, ఎంపీడీవో, తాసిల్దార్ వివిధ శాఖల మండల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ అర్చకులు దావులయ్యకు సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 18.





కోటగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవాలయ అర్చక పరిషత్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో ధర్మ జాగృతి సమితి ఆధ్వర్యంలో 25 మందికి 8 రోజులు కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో శబరిమాత ఆశ్రమంలో అర్చక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కోటగిరి మండల కేంద్రానికి చెందిన కన్నం దావులయ్య ఆలయ అర్చకులుగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. అనంతరం ఆయన శిక్షణ పూర్తి చేసుకొని సర్టిఫికెట్ పొంది వారి స్వగ్రామానికి రావడంతో ఎంఆర్పిఎస్ కోటగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... గ్రామ దేవతల ఆలయ అర్చకునిగా కన్నం దావులయ్య ఎంపికైనందుకుగాను ఆయనకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందించారు. గ్రామ దేవతల అర్చకులుగా ఎనిమిది రోజులు శిక్షణ తీసుకోవడం చాలా అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు శ్రీకాంత్ శ్రీనివాస్ దినేష్ నితీష్ సాయిలు లాలయ్య సుధాకర్ సాయిరాం శ్రీకాంత్ చిన్న అరవింద్ అశోక్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.